ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com

RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily  తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శుక్రవారం | 17-01- 2025 సంపుటి: 15 , సంచిక: 288 నిజామాబాద్ పేజీలు : 12 , వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

### తెలంగాణ అభివృద్ధికి

# సహకరించండి



- వివిధ ప్రాజెక్టులకు అటవీశాఖ అనుమతులివ్వండి
- కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌కు సీఎం వినతి
- హైదరాబాద్ బస్సుల్ని ఈ-మోడల్లోకి మారుస్తాం
- దీనికి సహకరించండి.. కుమారస్వామికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 16 : రాష్ట్రంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనుల్లో మోదీ ప్రభుత్వం నుంచి సహకారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఢిల్లీలో పలువురు కేంద్రమంత్రులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తెలంగాణలో పలు అభివృద్ధి పనులకు అటవీ, పర్యావరణ శాఖ నుంచి అనుమతులను మంజూరు చేయాలని కేంద్రంలో ఆ శాఖ మంత్రి అయిన భూపేందర్ యాదవ్‌కు రేవంత్ విజ్ఞప్తి చేశారు. అటవీ శాఖ అనుమతులు రాకపోవడంతో రాష్ట్రంలో 161 ప్రాజెక్టులు నిలిచిపోయాయని వివరించారు. 38 ప్రాజెక్టులకు వన్యప్రాణి సంరక్షణ చట్టం అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఈ ప్రాజెక్టుల్లో ఎక్కువగా మారుమూల ప్రాంతాలు, వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నాయని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గురువారం ఇందిరా పర్యావరణ్ భవన్‌లో భూపేందర్‌తో సీఎం భేటీ అయ్యారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ఉన్నారు. భేటీ సందర్భంగా సీఎం పలు అంశాలన కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనుమతులు రాకపోవడంతో జాతీయ రహదారులు, ఏజెన్సీ ప్రాంతాల్లో టవర్ల నిర్మాణం, పీఎంజీఎస్‌వై, పొరుగు రాష్ట్రాలను అనుసంధానించే రహదారుల నిర్మాణ పనులు నిలిచిపోయాయని సీఎం తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన పనులకు అనుమతులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎం వినతులకు భూపేందర్ యాదవ్ సానుకూలంగా స్పందించారు. హైదరాబాద్‌లో తిరిగే వంద శాతం బస్సులను ఎలక్ట్రిక్ మోడల్‌లోకి మార్చేందుకు సహకరించాలని కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి హెచ్‌డీ కుమారస్వామిని కలిసి రేవంత్ విజ్ఞప్తి చేశారు. కుమారస్వామి కార్యాలయానికి వెళ్లి ఆయనతో సీఎం భేటీ అయ్యారు. పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద జీసీసీ పద్ధతిలో బస్సులు కేటాయించాలని

తరువాయి 2వ పేజీలో...



### పాలమూరు జిల్లాకు జయపాల్ రెడ్డి

# పేరు పెట్టాలి

## తెలంగాణ సాకారంలో ముఖ్య భూమిక పోషించిన జయపాల్ రెడ్డి

- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- ఘనంగా జయపాల్ రెడ్డి జయంతి వేడుకలు
- జయంతి వేడుకల్లో పాల్గొన్న పలువురు ప్రముఖులు

హైదరాబాద్, జనవరి 16 (ప్రజాకలం ప్రతినిధి): రాష్ట్ర, దేశ రాజకీయాల్లో మచ్చలేని వ్యక్తిగా ముందు వరుసలో కేంద్ర మాజీ మంత్రి ఎస్. జయపాల్ రెడ్డి నిలుస్తారని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లో పివి మార్గ్ స్ఫూర్తి స్థల్ లో అధికారికంగా నిర్వహించిన

తరువాయి 2వ పేజీలో...

### బీజాపూర్ అడవుల్లో

# భారీ ఎన్‌కౌంటర్



- -12 మంది మావోయిస్టులు మృతి
- - భారీ మందు గుండు సామాగ్రి స్వాధీనం

చర్ల జనవరి 16 (ప్రజాకలం ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్రం పరిధిలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్ లోని బీజాపూర్ అడవుల్లో గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మృతి చెందారు. బీజాపూర్, తెలంగాణ సరిహద్దుల్లోని మూడు జిల్లాల మావోయిస్టులపై సైనికులు భారీ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. పెద్ద ఎత్తున మావోయిస్టులు ఉన్నారనే సమాచారం మేరకు డీఆర్‌జీ బీజాపూర్, డీఆర్‌జీ సుక్మా, డీఆర్‌జీ దంతేవాడ, కోబ్రా 204, 205, 206, 208, 210, కారిపు 229 బెటాలియన్‌ల సంయుక్త బృందం పనిచేస్తోంది. ఉదయం 9 గంటల నుంచి భద్రతా బలగాలు, నక్సలైట్ల మధ్య అడపాదడపా ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. ఎన్‌కౌంటర్ స్థలం నుండి ఒక SLR, ఇతర ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోంది. బీజాపూర్, తెలంగాణ సరిహద్దుల్లోని ఈ ఆపరేషన్‌లో గ్రేహౌండ్స్ సైనికులు కూడా పాల్గొంటున్నారు. బీజాపూర్‌లోని మరుద్‌బాకా, పూజారి కంకేర్ ప్రాంతంలో ఉదయం 09:00 గంటల నుండి భద్రతా బలగాలకు, మావోయిస్టుల మధ్య అడపాదడపా ఎదురు కాల్పులు జరుగుతున్నాయని సమాచారం. ఇదిలా ఉండగా నాలుగు రోజుల క్రితం ముగ్గురు మావోయిస్టులను భద్రత బలగాలు హత మార్చిన విషయం విధితమే. ఇటీవల నేషనల్ పార్క్ ప్రాంతంలోని అడవుల్లో మావోయిస్టుల ఉనికిని గుర్తించడం గమనార్హం. సమాచారం అందుకున్న భద్రతా దళాల బృందాన్ని సెర్చ్ ఆపరేషన్ కోసం పంపించారు. సెర్చ్ ఆపరేషన్ సందర్భంగా ఆదివారం ఉదయం భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టు హతమైన విషయం తెలిసిందే...

### అగ్ని ప్రమాదాలు పునరావృతం కాకుండా

# కట్టుదిట్టమైన చర్యలు

## - రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు

- 100 కోట్లతో ఖమ్మం మార్కెట్ ఆధునీకరణ ప్రణాళికలు
- మద్దులపల్లి మార్కెట్ నిర్మాణంతో ఖమ్మం మార్కెట్ పై ఒత్తిడి తగ్గుదల
- ప్రపంచంలోనే మేటి మార్కెట్ హైదరాబాదులో నిర్మాణానికి ప్రణాళిక



పాలేరు జనవరి16(ప్రజా కలం న్యూస్) మార్కెట్ లో అగ్ని ప్రమాదాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ఖమ్మం పత్తి మార్కెట్ యార్డులో బుధవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,హో వ్యవసాయ మార్కెట్ యార్డులో రాత్రి జరిగిన సంఘటన దురదృష్టకరమని,

తరువాయి 2వ పేజీలో...

### మంత్రిగా నిబంధనలు

# ఎలా ఉల్లంఘించారు?



- ఫార్ములా-ఈ కేసులో కేటీఆర్‌పై ఈడీ ప్రశ్నలు
- అడిగిన వాటికే జవాబివ్వాలని స్పష్టీకరణ
- అర్వింద్‌కుమార్, బీఎల్ఎన్ రెడ్డి వాంగ్మూలం
- ఆధారంగా ప్రశ్నలు.. స్టేట్‌మెంట్ రికార్డు
- అంతా అధికారులే చూసుకున్నారన్న కేటీఆర్
- 7.30 గంటల విచారణ.. ఈడీకి 2 డాక్యుమెంట్లు

హైదరాబాద్, జనవరి 16 (ప్రజాకలం ప్రతినిధి): 'విదేశీ సంస్థ అయిన ఫార్ములా-ఈ ఆపరేషన్స్ (ఎఫ్ఈవో)కు రూ. 45.71 కోట్లకు సమానమైన మొత్తాన్ని విదేశీ కరెన్సీలో ఎందుకు చెల్లించారు? రిజర్వ్‌బ్యాంకు అనుమతి తీసుకున్నారా? విదేశీ కరెన్సీ నిధుల చెల్లింపులో పాటించాల్సిన నిబంధనలను మీరు ఎందుకు అనుసరించలేదు?' అంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు.. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు. 'నాడు పురపాలకశాఖ మంత్రి హోదాలో మీరు చెబితేనే హెచ్ఎండీఏ నుంచి ఎఫ్ఈఓకు డబ్బు విడుదల చేశామని అధికారులంటున్నారు. మరీ మీరు ఆ విధమైన ఆదేశాలు ఎందుకు ఇచ్చారు? అని ప్రశ్నించారు. ఫార్ములా-ఈ రేసు కేసుకు సంబంధించి కేటీఆర్‌ను ఈడీ అధికారులు గురువారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం ఆరున్నర వరకు.. దాదాపు ఏడున్నర గంటలు విచారించారు. మధ్యలో కొద్ది సేపు విరామం ఇచ్చారు. ఈడీలోని జాయింట్ డైరెక్టర్ పర్యవేక్షణలో విచారణ కొనసాగింది. ఎక్కువగా హిందీ, ఇంగ్లీష్ భాషల్లో కేటీఆర్‌ను ప్రశ్నించారని, దాదాపు 40 ప్రశ్నలను సంధించినట్లు తెలుస్తోంది.

**కొత్త ఆదేశాలు ఎందుకు ఇచ్చారు?**

'2022 అక్టోబరు 25న జరిగిన త్రైపాక్షిక ఒప్పందం ప్రకారం ప్రమోటర్ కంపెనీ

తరువాయి 2వ పేజీలో...

# నీటి కేటాయింపులపై విచారణ

- రాష్ట్రాల వారీగా తొలుత సెక్షన్-3 కింద వాదన - ఆ తర్వాతే విభజన చట్టం- సెక్షన్-89 కింద విచారణ
- కృష్ణా ట్రైబ్యునల్ మధ్యంతర ఉత్తర్వులు - ఇంటర్‌లోక్యూటరీ అప్లికేషన్‌పై విచారణ
- ఫిబ్రవరి 19 నుంచి వాదనలు - తెలంగాణ వాదనలవైపే మొగ్గు అనుకూల పరిణామం: ఉత్తమ్

హైదరాబాద్, జనవరి 16 (ప్రజాకలం ప్రతినిధి): అంతరాష్ట్ర నదీ జలాల వివాద చట్టం-1956లోని సెక్షన్-3 ప్రకారం జారీ చేసిన విచారణ విధి విధానాల ప్రకారం రాష్ట్రాల వారీగా నీటి కేటాయింపులపైనే తొలుత వాదనలు వింటామని కృష్ణా ట్రైబ్యునల్-2(జస్టిస్ బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్) స్పష్టం చేసింది. ఆ తర్వాతే రాష్ట్ర పునర్విభజన చట్టంలోని సెక్షన్- 89 కింద విచారణ నిర్వహిస్తామని పేర్కొంది. తెలంగాణ దాఖలు చేసిన ఇంటర్‌లోక్యూటరీ అప్లికేషన్(ఐఏ)పై గురువారం ఢిల్లీలో విచారణ చేపట్టిన ట్రైబ్యునల్.. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సెక్షన్-3 కిందే తొలుత విచారణ జరపాలని కొన్నేళ్లుగా తెలంగాణ పట్టుబడుతుండగా, తాజా నిర్ణయంతో రాష్ట్ర వాదన నెరవేరినట్టు అయింది. ఈ అంశంపై ఫిబ్రవరి 19వ తేదీ నుంచి 21వ తేదీ దాకా వాదనలు ట్రైబ్యునల్ ముందు జరగనున్నాయి. గురువారం కృష్ణా ట్రైబ్యునల్ విచారణకు



మంత్రి ఉత్తమ్ హాజరయ్యారు. గత 11 ఏళ్లలో తెలంగాణ తరపున నీటిపారుదల శాఖ మంత్రి హాజరు కావడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

తరువాయి 2వ పేజీలో...

## తెలంగాణ అభివృద్ధికి సహకరించండి

మొదటి పేజీ తరువాయి...

ఇప్పటికే తమ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సులకు ఎలక్ట్రిక్ కిట్ అమర్చి రిట్రో ఫిట్మెంట్ పద్ధతిలో ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చేందుకు అవకాశం ఉన్న విషయాన్ని సీఎం ప్రస్తావించారు. హైదరాబాద్‌కు కేంద్రం కేటాయించే 2,800 బస్సులను జీసీసీతో పాటు రిట్రో ఫిట్మెంట్ మోడల్ కింద కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ కార్యాలయానికి వెళ్లిన సీఎం, ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణకు సంబంధించి పలు అంశాలపై చర్చించారు. సీఎం వెంట మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నం, పొంగులేటి, ఎంపీలు బలరాంనాయక్, రఘువీర్‌రెడ్డి, రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్‌సీ గౌరవ్ ఉప్పల్ ఉన్నారు.

**లిక్కర్ స్కాంలో భాగస్వాములను ఓడించాం**

మద్యం కుంభకోణంలో భాగస్వామిగా ఉన్న వాళ్లను తెలంగాణలో ఓడించామని, ఇక ప్రధాన భాగస్వామి అర్వింద్ కేజ్రీవాల్‌ను ఓడించడానికి ఇప్పుడు ఢిల్లీకి వచ్చానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మోదీ మూడుసార్లు ప్రధాని అయినా, కేజ్రీవాల్ ఢిల్లీకి మూడు సార్లు సీఎం అయినా చేసిందేమీ లేదని విమర్శించారు. పేర్లు వేరయినా వారి చేతలు ఒక్కటేనని అన్నారు. ఢిల్లీలోని కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఢిల్లీ శాసనసభ ఎన్నికలకు సంబంధించిన కాంగ్రెస్ రెండు గ్యారెంటీలను సీఎం రేవంత్ ప్రకటించారు. రూ.500కు గ్యాస్ సిలిండర్, వంట సామగ్రి కిట్ (2 కిలోల పంచదార, లీటర్ వంట నూనె, 6 కిలోల పప్పులు, 250 గ్రాముల టీ పొడి), 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ హామీలను ప్రకటించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడారు. తెలంగాణలో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక అమలు చేస్తున్నామని, అందుకే ఇక్కడ వాగ్దానాలు చేస్తున్నామని సీఎం అన్నారు. తెలంగాణలో 25.50 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్లు రుణమాఫీ చేశామని తెలిపారు. స్వతంత్ర భారత చరిత్రలో యూపీ, గుజరాత్ వంటి రాష్ట్రాలలో బీజేపీ అధికారంలో ఉన్నప్పటికీ ఇంత పెద్ద మొత్తంలో రుణమాఫీ చేయలేదని విమర్శించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తానని చెప్పిన మోదీ.. 10 ఏళ్లలో 7 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని.. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రాష్ట్రంలో 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 120 కోట్ల మంది మహిళలు తెలంగాణలో ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకున్నారని, అందుకు రూ.4 వేల కోట్లు ఆర్టీసీకి తమ ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. 50 లక్షల మంది రూ.500 సిలిండర్ పథకం, ఉచిత విద్యుత్ కింద లబ్ధి పొందుతున్నారని చెప్పారు. తాము ఎన్నికల కోసం రాజకీయం చేయబోమని, ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని అన్నారు. షీలా దీక్షిత్ మూడు సార్లు ఢిల్లీ సీఎంగా పని చేసి మెట్రోతో పాటు అనేక అభివృద్ధి పనులు చేపట్టారని అన్నారు. ప్రధాని మోదీ, సీఎం కేజ్రీవాల్, షీలా దీక్షిత్ చేపట్టిన అభివృద్ధి పనులను పోల్చి చూడాలని ఢిల్లీ ప్రజలను కోరారు. తమ పార్టీ ఇచ్చిన హామీలతో ఢిల్లీలో పేద ప్రజల స్థితిగతులు మెరుగవుతాయని, ఢిల్లీలో అధికారంలోకి వచ్చాక హామీలను అమలు చేసే బాధ్యత తనదని అన్నారు. అవినీతిని నిర్మూలిస్తే హామీలను నెరవేర్చవచ్చని, తెలంగాణలో తాము కేసీఆర్ అవినీతిని నిర్మూలించి హామీలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. తమ పార్టీకి లోక్‌సభలో 100 మంది ఎంపీలు ఉన్నారని, ఢిల్లీ సమస్యలపై పార్లమెంటులో ఒత్తిడి తేగలమని, కేజ్రీవాల్ ఏం చేస్తారని రేవంత్ ప్రశ్నించారు.

**సింగపూర్, దావోస్‌కు రేవంత్**

హైదరాబాద్, జనవరి 16: తెలంగాణకు భారీగా పెట్టుబడులను సమీకరించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగపూర్, దావోస్ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. ఆరు రోజుల విదేశీ పర్యటనలో భాగంగా గురువారం రాత్రి ఆయన ఢిల్లీ నుంచి సింగపూర్ వెళ్లారు. అక్కడ మూడు రోజుల పర్యటన అనంతరం దావోస్ వెళ్తారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ఈ పర్యటనలో సీఎం రేవంత్ వెంట ఉంటారు. శుక్ర, శని, ఆదివారాల్లో సీఎం, మంత్రి, అధికారులు సింగపూర్‌లో పర్యటిస్తారు. రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి వివిధ కంపెనీల ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతారు. ఈ సందర్భంగా ప్రపంచంలో పేరొందిన సింగపూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను సందర్శిస్తారు. నైపుణ్యాభివృద్ధికి ఆ యూనివర్సిటీ ఎంచుకున్న కోర్సులు, అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేస్తారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకారం అందించేందుకు సింగపూర్ ఐటీఈతో ఒప్పందం చేసుకుంటారు. సింగపూర్‌లో రివర్ ఫ్రంట్‌ను సందర్శిస్తారు. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును ప్రపంచ స్థాయిలో చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నందున అక్కడి రివర్ ఫ్రంట్ ఏరియాను అభివృద్ధి చేసిన తీరును పరిశీలిస్తారు. సింగపూర్ పర్యటన అనంతరం ముఖ్యమంత్రి, బృంద సభ్యులు ఈ నెల 20న ఉదయం దావోస్ చేరుకుంటారు. 20 నుంచి 22 వరకు వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సు-2025లో పాల్గొంటారు. పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసేందుకు దావోస్ పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది. గత ఏడాది దావోస్ పర్యటన సందర్భంగా రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులను ప్రభుత్వం సమీకరించింది. ఈసారి అంతకు మించి పెట్టుబడులను తేవడమే లక్ష్యంగా తమ పర్యటన కొనసాగుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల అధికారులతో సమీక్షలో వెల్లడించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులతో అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు హైదరాబాద్ అడ్డాగా మారింది. ఐటీ, ఏఐ, ఫార్మా, తయారీ రంగాలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలతోపాటు ఇటీవల ప్రకటించిన పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి విధానం (క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ)పై ప్రముఖ కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. గత ఏడాది దావోస్ పర్యటనతోపాటు అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి.

## పాలమూరు జిల్లాకు జయపాల్ రెడ్డి పేరు పెట్టాలి





మొదటి పేజీ తరువాయి...

మాజీ కేంద్ర మంత్రి ఎస్. జయపాల్ రెడ్డి 83 వ జయంతి వేడుకల్లో అయన పాల్గొని జయపాల్ రెడ్డి సమాధి పై పుష్ప గుచ్చాలు ఉంచి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసన సభ్యులుగా, లోక్ సభ, రాజ్య సభ సభ్యులు గా అలాగే కేంద్ర మంత్రి గా చేపట్టిన ప్రతి పదవికి వన్నె తెచ్చారని అన్నారు. తెలంగాణ సాధనలో భాగంగా పార్లమెంట్ లో ముఖ్య భూమిక పోషించారని తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, మనోభావాలు కేంద్రానికి వివరించడంలో సఫలీకృతుడయ్యారని అలాగే అత్యుత్తమ పార్లమెంటరీయన్ గా జయపాల్ రెడ్డి గారు చూపిన బాటలో నాయకులు నడవాలని అన్నారు. అదేవిదంగా ఆ మహానేత పాలమూరు జిల్లా వాసి కావడంతో పాలమూరు జిల్లాకు జయపాల్ రెడ్డి పేరు పెట్టాలని కోరారు. భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు జయపాల్ రెడ్డి గారికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ సమాకాలిన భారత రాజకీయాల్లో మొదటగా నిలిచే గొప్ప రాజనీతిజ్ఞుడు, ఉత్తమ పార్లమెంటరీయన్ మంచి విలవలు, నిజాయితీ గల గొప్ప రాజకీయ నాయకుడు మాజీ కేంద్ర మంత్రి ఎస్. జయపాల్ రెడ్డి అన్నారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సహకారంలో జయపాల్ రెడ్డి ముఖ్య పాత్రను ప్రజలు ఎన్నడికి మరిచిపోరని చేపట్టిన పదవులకు వన్నె తెచ్చారాని గొప్ప పార్లమెంటరీయన్ అని అన్నారు. స్ఫూర్తి స్థల్ లో ఎస్. జయపాల్ రెడ్డి 83 వ జయంతి వేడుకల సందర్భంగా సమాధిపై పుష్ప గుచ్చాలు ఉంచి నివాళులు అర్పించారు. స్ఫూర్తి స్థల్ లో జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన వారిలో రాష్ట్ర ముఖ్యమంత్రి సతీమణి గీతా రెడ్డి, కుటుంబ సభ్యులు, ప్రభుత్వ సలహా దారులు కేశవ రావు, వేం నరేందర్ రెడ్డి,రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, ఎంఎల్ సి లు జీవన్ రెడ్డి, కోదండ రాం, ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటెల రాజేందర్, శాసన సభ్యులు గడ్డం వివేక్, సుదర్శన్ రెడ్డి, నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి, యశస్విని, జైవీర్ రెడ్డి, కూనంనేని సాంబశివరావు, మందుల సామెలు,మాజీ మంత్రి మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, మాజీ ఎంపీలు ఉండవల్లి అరుణ్ కుమార్, కెవిపి రామచంద్రయ్య, డిజిపి డాక్టర్ జితేందర్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మెట్రో ఎండి ఎన్ వి ఎస్ రెడ్డి, నాయకులు జయపాల్ రెడ్డి తదితరులు జయంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, వివిధ శాఖల అధికారులు జైపాల్ రెడ్డి గారి సమాధిపై పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు.

## నీటి కేటాయింపులపై విచారణ

మొదటి పేజీ తరువాయి...

**సెక్షన్-3, సెక్షన్-89 చెబుతున్నదేంటి?**

తెలంగాణ ఏర్పాటు తర్వాత ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్-89కింద ప్రాజెక్టుల వారీగా కృష్ణా జలాల కేటాయింపులపై విచారణ జరపాలని జస్టిస్ బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్ కోరుతూ కేంద్రం విధివిధానాలు జారీ చేసింది. గతంలో రాష్ట్రాల్లోని 'ప్రాజెక్టుల వారీ'గా నిర్దిష్ట కేటాయింపులు జరిగి ఉండకపోతే, ఇప్పుడు జరపాలని సూచించింది. నీటి లభ్యత లేని సమయాల్లో ప్రాజెక్టుల వారీగా నీటి విడుదల విషయంలో అమలు చేయాల్సిన ఆపరేషన్స్ ప్రొటోకాల్స్‌ను సిద్ధం చేయాలని పేర్కొంది. అయితే, ఈ పరిధిలోకి ఏయే ప్రాజెక్టులొస్తాయన్న అంశంపై స్పష్టత ఇవ్వలేదు. దీనిపై తెలంగాణ పలు మార్లు అభ్యంతరం వ్యక్తం చేసింది. అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాల చట్టం-1956లోని సెక్షన్-3 కింద రాష్ట్రాలవారీగా కృష్ణా జలాలు కేటాయించిన తర్వాతే, ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు చేయాలని పట్టుబట్టింది. ఎట్టకేలకు దీనిపై స్పందించిన కేంద్రం కృష్ణా ట్రైబ్యునల్-2కు అదనపు రెఫరెన్స్(మరిన్ని విధివిధానాలను)జారీ చేస్తూ 2023 అక్టోబరు 6న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. సెక్షన్ 89(ఏ), 89(బీ)లోని 'ప్రాజెక్టుల వారీగా' అనే పదానికి విస్తృత అర్థాన్ని ఇచ్చింది. ఈ మేరకు తాజాగా కృష్ణా ట్రైబ్యునల్-2 దీనిపై నిర్ణయం తీసుకుంది. తొలి, తదుపరి విధివిధానాల్లో చాలా అంశాలు ఒకేరకంగా ఉన్నాయని, రెండింటినీ కలిపి విచారిస్తే సుప్రీంలో ఏపీ వాదన నెగ్గితే సమస్య తలెత్తుతుందని ట్రైబ్యునల్ అభిప్రాయపడింది. అందువల్ల నదీజలాల పంపిణీకి సంబంధించిన ప్రశ్నను పరిశీలించే తదుపరి విధి విధానాలను విచారించడమే సవ్యంగా ఉంటుందని చైర్మన్ బ్రిజేశ్ కుమార్, సభ్యులు జస్టిస్ తలపాత్ర, జస్టిస్ రామ్ మోహన్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

**తెలంగాణ వాదనలవైపే బ్రిజేశ్ ట్రైబ్యునల్ మొగ్గు అత్యంత సానుకూల పరిణామం: ఉత్తమ్**

తెలంగాణ ఫిర్యాదుల ఆధారంగా కేంద్రం నివేదించిన తదుపరి విధి విధానాల విచారణను ముందుగా విచారించాలని బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ నిర్ణయించిందని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. తెలంగాణకు సంబంధించి ఇది అత్యంత సానుకూల పరిణామంగా ఆయన అభివర్ణించారు. ఫిబ్రవరి 19 నుంచి 21 వరకు బ్రజేశ్ కుమార్ ట్రైబ్యునల్ తుది విచారణలో భాగంగా వాదనలను వినడం ప్రారంభిస్తుందని, తొలుత తెలంగాణయే తన వాదనలను వినిపిస్తుందని ఆయన చెప్పారు. ఈ ట్రైబ్యునల్‌కు సెక్షన్-3 ఆధారంగా తదుపరి విధి విధానాలను నివేదించడంతో విచారణ చేపట్టిందని, సెక్షన్-3 నివేదిక చెల్లుబాటు కాదని సుప్రీంలో ఏపీ రిట్ పిటిషన్ వేసినప్పటికీ సుప్రీం ఎలాంటి స్టే ఇవ్వలేదని, తదనుగుణంగా ట్రైబ్యునల్ తన విచారణ కొనసాగించాలని సూచించిందని తెలంగాణ నీటిపారుదల మంత్రిత్వ శాఖ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్ ముందు తుది విచారణ ప్రారంభం కానున్న సమయంలో తెలంగాణ వాదనలను వినడం సానుకూల పరిణామంగా తెలంగాణ ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.

## మంత్రిగా నిబంధనలు ఎలా ఉల్లంఘించారు?

మొదటి పేజీ తరువాయి...

అయిన ఏస్ నెక్ట్సజెన్.. అన్ని సీజన్లకు ఫీజు చెల్లించాల్సి ఉండగా, మీరెందుకు 2023లో కొత్త ఆదేశాలు ఇచ్చారు? హెచ్‌ఎండీఏ జనరల్ నిధుల నుంచి రెండు ఇన్వాయిసలకు సంబంధించిన మొత్తాన్ని క్లియర్ చేస్తూ ప్రొసీడింగ్ ఇచ్చిన నాటి చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి.. మీ ఆదేశాలనే అమలు చేశానని చెప్పారు కదా?' అని ఈడీ అధికారులు ప్రశ్నించగా.. అదంతా అధికారులే చూసుకున్నారని కేటీఆర్ చెప్పినట్లు సమాచారం. నాటి లావాదేవీలకు సంబంధించిన సొమ్ము ఎక్కడికీ పోలేదని, ఎఫ్ఈఓ వద్ద భద్రంగా ఉందని.. ప్రభుత్వం ఆ సొమ్ము తీసుకోకుండా, కక్షసాధింపు కోసమే కేసు పెట్టిందని కేటీఆర్ పేర్కొన్నట్లు తెలిసింది. ఇది తప్పుడు కేసు, ఇందులో పైసా అవినీతి జరగలేదని కేటీఆర్ పలుమార్లు అన్నప్పుడు.. అడిగిన ప్రశ్నకు మాత్రమే జవాబు ఇవ్వండని ఓ దశలో ఈడీ అధికారులు అన్నట్టు సమాచారం. పుర పాలక శాఖ మాజీ ముఖ్య కార్యదర్శి అర్వింద్‌కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా కేటీఆర్‌ను ఈడీ అ?ధికారులు ప్రశ్నించి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. నిధుల బదిలీకి సంబంధించి మంత్రి హోదాలో కేటీఆర్ ఇచ్చిన ఉత్తర్వులను చూపించి మరీ ప్రశ్నించినట్లు తెలిసింది.

**ఈడీకి డాక్యుమెంట్లు ఇచ్చిన కేటీఆర్**

ఈడీ విచారణకు హజరైన కేటీఆర్ అక్కడి అధికారులకు రెండు డాక్యుమెంట్లను ఇచ్చి రసీదు తీసుకున్నట్లు సమాచారం. ఫార్ములా-ఈ కారు రేసుకు సంబంధించి నీల్సన్ సంస్థ రూపొందించిన నివేదికతోపాటు తెలంగాణ ఈవీ పాలసీ-2020కి సంబంధించిన డాక్యుమెంట్లను ఈడీ అధికారులకు కేటీఆర్ అందజేసినట్లు తెలిసింది. కాగా, వ్యక్తిగత బ్యాంకు ఖాతా, ఆస్తుల వివరాలను ఈడీ అధికారులు అడగ్గా, త్వరలోనే వాటిని ఇస్తానని కేటీఆర్ చెప్పారని సమాచారం.

**లై డిటెక్టర్ పరీక్షకు రెడీ: కేటీఆర్**

రాజ్యాంగాన్ని గౌరవించే వ్యక్తిగా విచారణకు సహకరిస్తానని, ఎన్నిసార్లు పిలిచినా వస్తానని.. లై డిటెక్టర్ పరీక్షకు కూడా సిద్ధమని కేటీఆర్ స్పష్టం చేశారు. విచారణ అనంతరం ఈడీ కార్యాలయం ఎదుట ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ కేసులో పైసా అవినీతి జరగలేదని ముందు నుంచి తాను చెబుతున్నానని, అయినా విచారణ పేరిట రూ.కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు పెడుతున్నారని విమర్శించారు. న్యాయమూర్తుల సమక్షంలో కానీ, రేవంత్ ప్యాలెస్‌లో కానీ, మీడియా ముందు అయినా బహిరంగచర్చకు తాను సిద్ధమని, లై డిటెక్టర్ పరీక్షకూ సిద్ధపడతానని తెలిపారు. అలాగే రేవంత్‌రెడ్డి లై డిటెక్టర్ పరీక్షకు రాగలరా ? అని ప్రశ్నించారు. అప్పుడు దొంగ ఎవరో ప్రజలకు తెలుస్తుందన్నారు. రూ.50లక్షలతో దొరికిన రేవంత్ రెడ్డిపై అప్పట్లో ఏసీబీ, ఈడీ కేసులు నమోదయ్యాయని, అవి ఇంకా విచారణలో ఉన్నాయని, తన మీద కేసులున్నాయి కాబట్టే.. నాపైనా ఏసీబీ, ఈడీ కేసులు రేవంత్ రెడ్డి పెట్టించాడని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏసీబీ, ఈడీ.. ఒకే విధమైన ప్రశ్నలను తిప్పితిప్పి అడిగాయని, పైసా అవినీతి లేనపుడు కేసు ఎక్కడని ప్రశ్నించారు. ఏసీబీ వాళ్లు 80 ప్రశ్నలు అడిగారు, ఈడీ వాళ్లు 40 ప్రశ్నలు అడిగారు. వాటికి సమాధానం ఇచ్చానని తెలిపారు. అంతిమంగా న్యాయం, ధర్మం, నిజాయితీ గెలుస్తాయని కేటీఆర్ చెప్పారు. సీఎం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి తమ నేతల మీద అక్రమ కేసు పెట్టి దృష్టి మళ్లించే రాజకీయాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ నేత ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో గురువారం మీడియాతో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి పగలంతా కాంగ్రెసలో ఉండి రాత్రయితే బీజేపీ పెద్దలతో కలిసిపోతున్నారని ఎద్దేవా చేశారు.

**ఇదీ అసలు కేసు..**

కేటీఆర్ తదితరులపై ఏసీబీ గత నెలలో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన నేపథ్యంలో, ఆ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ అధికారులు ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఈసీఐఆర్) నమోదు చేశారు. కేటీఆర్ తదితరులపై మనీలాండరింగ్ నిరోధక చట్టం, విదేశీ మారకద్రవ్యం నిర్వహణ చట్టం (ఫెమా) కింద ఈడీ అధికారులు దర్యాప్తు జరుపుతున్నారు. హెచ్ఎండీఏ జనరల్ ఖాతా నుంచి విదేశీ కంపెనీ ఎఫ్ఈఓకు రెండు విడతలుగా రూ.45.71 కోట్ల మొత్తాన్ని విదేశీ కరెన్సీ (బ్రిటన్ పౌండ్లు) రూపంలో చెల్లించారు. విదేశీ కరెన్సీలో చెల్లింపులు చేయడం వల్ల ఆదాయపుపన్నుకు అదనంగా రూ.8.1 కోట్లు హెచ్ఎండీఏ చెల్లించాల్సి వచ్చింది. ఇతరత్రా వ్యయాలను కూడా పరిగణిస్తే.. మొత్తంగా, కేటీఆర్ తదితరులు తీసుకున్న నిర్ణయం వల్ల హెచ్ఎండీఏ నుంచి రూ.56 కోట్ల నిధులు దుర్వినియోగమయ్యాయని కేసు నమోదైంది.

**ఈడీ ఆఫీసుకు బీఆర్ఎస్ శ్రేణులు**

ఈడీ విచారణకు కేటీఆర్ హాజరైన నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు ఈడీ కార్యాలయం వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. వారిలో ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, కాలేరు వెంకటేష్, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, దాసోజు శ్రవణ్, క్రిశాంక్ తదితరులున్నారు. శ్రవణ్, క్రిశాంక్ మీడియాతో మాట్లాడున్న సమయంలో.. పోలీసులు క్రిశాంక్‌ను అరెస్టు చేసారు. బీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు చెదరగొట్టారు. సాయంత్రం నుంచిబీఆర్ఎస్ శ్రేణుల్లో కొంత ఆందోళన కనిపించింది. కేటీఆర్‌ను అరెస్టు చేసే అవకాశముందనే పుకార్లు వ్యాపించడంతో ఏం జరుగుతుందోనన్న టెన్షన్‌లో కనిపించారు. సాయంత్రం ఆరున్నర సమయంలో కేటీఆర్ బయటకు రావడంతో వారంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా, గతంలో ఎన్నడూ లేని విధంగా ఈడీ కార్యాలయం గేటు లోపలికి మీడియాను కూడా అనుమతించకుండా పోలీసులు గేట్లు మూసివేశారు.

### అగ్ని ప్రమాదాలు పునరావృతం కాకుండా

## కట్టుదిట్టమైన చర్యలు

మొదటి పేజీ తరువాయి...

దీనికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, ప్రస్తుతం పోలీసుల విచారణలో ఉందని అన్నారు.హౌ ప్రమాదంలో పత్తి బేల్లు తగలబడుతున్నాయని తెలిసిన వెంటనే నష్ట నివారణ చర్యలకు ఆదేశించామని, 10 నిమిషాలలో ఫైర్ ఇంజన్ రావడం వల్లహౌ ప్రమాద విస్తృతి తగ్గిందనిహౌమంత్రి తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాల నివారణకు, ప్రమాదం ఎందుకు జరిగిందో కారణాలు తెలుసుకోవాల్సి ఉందని, మార్కెట్ లో ఉన్న భద్రత ఏర్పాట్లు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని సరైన నివేదికను ప్రభుత్వానికి అందించాల్సిందిగా అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మార్కెట్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు 100 కోట్ల రూపాయలతో ఆధునీకరణ పనులు ప్రారంభిస్తామని, త్వరలోనే ఆ పనులకుహౌ శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. మార్కెట్ కు చుట్టూ ఉండే రోడ్లు విశాలంగా, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఉండాలని, మన మార్కెట్ పూర్తి స్థాయిలో పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. హైదరాబాద్ లో వెయ్యి కోట్లు గాని, రెండు వేల కోట్లు గాని ఖర్చు పెట్టి మెగా మార్కెట్ అభివృద్ధికి ప్రభుత్వం ఆలోచిస్తుందని, విమానాశ్రయం దగ్గరలో ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్ మధ్యలో 400 ఎకరాలలో ఈ మార్కెట్ అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. వరంగల్, నిజామాబాద్, ఖమ్మం వంటి పెద్ద పెద్ద మార్కెట్ లు అభివృద్ధి చేసేందుకు నివేదికలు సిద్ధం చేస్తున్నామని, రైతులకు వ్యాపారులకు సౌకర్యంగా ఉండే విధంగా, ఎవరు నష్టపోకుండా ఉండే విధంగా కొత్త మార్కెట్ నిర్మాణం ఉంటుందని అన్నారు.నూతన మార్కెట్ అందుబాటులోకి వచ్చేలోగా మిర్చి పంటను పత్తి మార్కెట్లో కూడా అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. గతంలో సిద్దారెడ్డి కళాశాల ఉండే ప్రదేశంలో పత్తి మార్కెట్, పక్కన కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిని ప్రస్తుతం ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఇక్కడ మిర్చి ఘాటు అధికంగా అయినందున మద్దులపల్లిలో కొత్త మార్కెట్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం ప్రజలకు, రైతులకు, వ్యాపారులకు అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని, అగ్ని ప్రమాదానికి గల కారణాలను కనిపెట్టి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మార్కెట్ నిర్మాణం కలెక్టర్ నిరంతరం పర్యవేక్షించాలని, వర్షాకాలంలోపు మార్కెట్ కుహౌస్వరూపం రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు, ట్రేడర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాకలం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన భద్రాచలం ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్





ప్రజాకలం ప్రతినిధి ఎటపాక జనవరి 16: :

ప్రజాకలం నూతన క్యాలెండర్ ను భద్రాచలం ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ గురువారం నాడు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఎస్పీ మాట్లాడుతూ ప్రజాకలం దిన పత్రిక మీడియా ప్రజలకు, అధికారులకు, రాజకీయ నాయకులకు వారధి గా ఉండాలని , మీడియా రంగంతోనే ఎంతో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు.అలానే ప్రజాకలం దినపత్రిక ప్రజలకు అధికారులకు ప్రజాప్రతినిధులకు వారధిగా ఉంటూ , అందరి మన్ననలు పొందుతూ దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో అక్షర విజేత దినపత్రిక రిపోర్టర్ వసంత్ కుమార్ ,క్రైమ్ మిర్రర్ దినపత్రిక రిపోర్టర్ జీవన్ కుమార్ , టాప్ నైన్ దినపత్రిక రిపోర్టర్ కే. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



**గళం మీది కలం మాది**

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, పోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

శుక్రవారం, జనవరి 17, 2025




స్వాతంత్ర్య సమరయోధుల

## స్థూపంకు స్థలం కేటాయించాలి

### - జిల్లా కలెక్టర్ ను కోరిన బాలసాని వెంకటేశం



పెద్దపల్లి,జనవరి16:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి లోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో వున్న స్వాతంత్ర్య సమరయోధుల స్మారక స్థూపంకు స్థలం కేటాయించాలని స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బాలసాని వెంకటేశం జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష ను కోరారు.భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 25 సంవత్సరాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను పురస్కరించుకొని పెద్దపల్లి ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ప్రభుత్వ అనుమతితో మాజీ శాసనసభ్యులు గీట్ల ముకుందరెడ్డి స్వాతంత్ర్య సమరయోధుల స్మారకర్థం స్థూపం ఏర్పాటు చేయించడం జరిగిందని తెలిపారు.అయితే ప్రస్తుతం పెద్దపల్లి లో బస్ డిపో ఏర్పాటు చేస్తున్న క్రమంలో పెద్దపల్లి ఎంపీడీఓ కార్యాలయం ప్రాంగణం లోని భవనాలు ఖాళీ చేయిస్తున్న క్రమంలో అదే ఆవరణలో వున్న స్వాతంత్ర్య సమర యోధుల స్మారక స్థూపంను పెద్దపల్లి లో ఏదేని సురక్షి ప్రాంతంలో ఏర్పాటు చేయించి దేశ భక్తుల చరిత్రను కాపాడాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేసినట్లు బాలసాని వెంకటేశం పేర్కొన్నారు.

## పారిశుధ్య పనులను పర్యవేక్షించిన కమిషనర్




మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 16, (ప్రజాకలం)పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మెట్పల్లి కమిషనర్ మోహన్ అన్నారు. మున్సిపల్ కమిషనర్ టి మోహన్ పలు వార్డులలో పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసి మరుసటి రోజు ట్రాక్టర్ ద్వారా లిఫ్ట్ చేయించాలని, ప్రజలు తడి చెత్త పొడి చెత్తను మున్సిపల్ ఆటోలకు అంది ఇవ్వాలన్నారు. మురికి కాల్వలో గాని రోడ్డుపై గాని పోసి అపరిశుభ్రం చేయవద్దని తెలిపారు. పట్టణంలోని అన్ని వార్డులలో పారిశుధ్య పనులు మెరుగుపరుస్తున్నామని తెలిపినారు ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ చర్లపల్లి గ్రామ నూతన కమిటీ నియామకం



ఎండపల్లి, జనవరి 16 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో నిర్వహించే వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే సంకల్పం తో ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ సాధనే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ బలోపేతమే లక్ష్యంగా గ్రామాల వారిగా నూతన కమిటీలను నియమిస్తున్నాం అందులో భాగంగానే గురువారం ఎండపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో చర్లపల్లి గ్రామ కమిటీ వేయడం జరిగింది చర్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు చుంచు అనిల్ ఉపాధ్యక్షులుగా ఉప్పులేటి నాగేష్ ప్రధాన కార్యదర్శి దావుల బెన్నీ అధికార ప్రతినిధి రామగిరి ఆది బాబు ప్రచార కార్యదర్శి కలమడుగు కమలాకర్ కోశాధికారి తడగొండ కార్తీక్ కార్యవర్గ సభ్యులుగా శంకర్ బాబు మారుతీ గంగాధర్ లక్షణ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి తెలిపారు.

## ఉద్యోగులకు బదిలీలు సహజం

మెట్ పల్లిబీ ప్రతినిధి జనవరి 16 (ప్రజా కలం) ఉద్యోగులకు బదిలీలు సహజమని మెట్పల్లి డిపో మేనేజర్ టి. దేవరాజ్ అన్నారు. మెట్ పల్లి డిపో నుండి ప్రమోషన్ పై జగిత్యాల్ డిపోకు వెళుతున్న ఎంసి చంద్రయ్య ను గురువారం డిపో మేనేజర్ డిపో మేనేజర్ టి. దేవరాజ్ ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ మన వృత్తి ధర్మంలో ప్రమోషన్ లు ట్రాన్స్ఫర్ లు సర్వ సాధారణమని అందరు అంకితభావంతో పని చేయాలని తెలిపారు. ఎక్కడికి వెళ్లినా కలసి పని చేసిన ఉద్యోగుల పేరు, వారి క్రమశిక్షణ గుర్తుండిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఎఫ్ అయ్యార్ కె రెడ్డి, ఏ డి సి లు, గ్యారేజ్ సిబ్బంది, డ్రైవర్ కండక్టర్లు పాల్గొన్నారు.




## సామాన్య ప్రజల సొంత అవసరాలకు

# ఉచితంగా ఇసుక సరఫరా

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- పెద్దపల్లి జిల్లా రిజిస్టర్ ట్రాక్టర్లలో మాత్రమే సరఫరా చేయాలి
- జిల్లాలోని 6 ఇసుక రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకోవచ్చు
- ఉదయం 8 నుంచి సాయంత్రం 5 వరకు మాత్రమే ఇసుక తీసుకోవాలి
- నిర్దేశిత ధర కంటే అధికంగా ఇసుక విక్రయిస్తే ట్రాక్టర్ సీజ్



పెద్దపల్లి,జనవరి 16: (ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు జిల్లాలోని 6 రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకొని వెళ్లవచ్చని గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు.ఇటీవలే జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా స్థాయి సాండ్ కమిటి సమావేశం నిర్వహించి నూతన ఇసుక పాలసీ ఆమోదించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 16 నుంచి జిల్లాలో సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు జిల్లాలోని 6 రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకోవచ్చని అన్నారు.పెద్దపల్లి జిల్లా పరిధిలో వినియోగించుకునేందుకు జిల్లా ప్రజలు సుల్తానాబాద్ లోని నీరుకుల్ల, గట్టెపల్లి, ముత్తారం లోని ముత్తారం,అడవి శ్రీ రాంపూర్,మంథని లోని విలోచవరం, అంతర్గాం లోని గోలివాడ ఇసుక రీచ్ లలో ఎక్కడి నుంచైనా ట్రాక్టర్లలో ఇసుక తీసుకోవచ్చని అన్నారు.ఇసుక రీచ్ ల నుంచి ఉచితంగా తీసుకునే ఇసుక సొంత అవసరాలకు మాత్రమే వాడాలని,ఈ ఇసుకను మన జిల్లా పరిధిలో మాత్రమే వాడాలని,ఎక్కడా ఇసుక డంప్ లు సృష్టించడానికి వీలు లేదని, ఇసుక డంప్ చేసి ఇతర ప్రాంతాలకు తరలించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఇసుక తరలించాలని,సాయంత్రం 5 తరువాత ఇసుక తరలిస్తే సంబంధిత వాహనాలను సీజ్ చేసి మొదటి సారి 25 వేల జరిమానా,రెండవ సారి డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని అన్నారు.ఇసుక తరలింపు కోసం వినియోగించే ట్రాక్టర్ ఓవర్ లోడ్ కావడానికి వీలు లేదని,డ్రైవర్ కు తప్పనిసరిగా లైసెన్సు ఉండాలని,డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడానికి వీలు లేదని, వాహనానికి తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు అన్ని వైపులా అంటించాలని కలెక్టర్ అన్నారు.జిల్లాలోని 6 ఇసుక రీచ్ లకు సంబంధిత తహసిల్దార్లు ప్రత్యేకంగా సిబ్బంది కేటాయించి,ప్రతి రోజు తరలించే ఇసుక వాహన వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని అన్నారు.ప్రతి వారం ఇసుక తరలింపు వివరాలను కలెక్టర్ కు సంబంధిత తహసిల్దార్లు నివేదిక అందించాలని అన్నారు.జిల్లాలోని ఇసుక రీచ్ ల నుంచి తీసుకునే ఇసుక ప్రజలకు జిల్లా యంత్రాంగం నిర్ణయించిన ధర మించకుండా విక్రయించాలని అన్నారు.ట్రాక్టర్ ఇసుక పెద్దపల్లి పట్టణ ప్రాంతంలో 1400,సుల్తానాబాద్ లో 1000,జూలపల్లిలో 1700,ఓదెల లో 1150, శ్రీరాంపూర్ లో 1100,పాలకుర్తి లో 2500,అంతర్గాం లో 1000, రామగుండంలో 2600,మంథని లో 1500,ధర్మారంలో 2300,కమాన్ పూర్ 2200,రామగిరి లో 2200 మాత్రమే విక్రయించాలని అన్నారు.జిల్లాలో ఎక్కడైనా ట్రాక్టర్ ఇసుక నిర్ణీత ధర కంటే అధికాంగా విక్రయిస్తే 08728 223318, 08728 223310 ఫోన్ నెంబర్ల ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు ఫిర్యాదు నమోదు చేస్తే సంబంధిత ట్రాక్టర్ల సీజ్ చేయడం జరుగుతుందని,మొదటి సారి 25 వేలు,రెండవ సారి 50 వేల జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు.జిల్లాలో ఎంపిక చేసిన 6 ఇసుక రీచ్ ల నుంచి పెద్దపల్లి జిల్లా రిజిస్టర్ ట్రాక్టర్లు మాత్రమే ఇసుక తీసుకొని వెళ్లాలని,లారీలు,టిప్పర్లు వంటి పెద్ద వాహనాలు,ఇతర జిల్లాల ట్రాక్టర్లు వినియోగించేందుకు వీలు లేదని అన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలి

### కాంట్రాక్టర్ నాణ్యత పాటించకపోతే చర్యలు తప్పవు - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు




సుల్తానాబాద్,జనవరి 16:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

మున్సిపాలిటీ పరిధిలోని పూసల 13వ వార్డ్ లో ప్యాకేజీ -8 ద్వారా టీయూఎఫ్ఐడీసీ ద్వారా రూ.38 లక్షల అంచనాతో నిర్మించబోయే నాలుగు సీసీ రోడ్లు,స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణానికి గురువారం విజయరమణ రావు శంకుస్తాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని రంగాల్లో సుల్తానాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్టు చెప్పారు.ఇప్పటికే మున్సిపల్ పరిధిలో రూ.15 కోట్లతో రోడ్లు,డ్రైనేజీల తదితర అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు.అవినీతికి తావు లేకుండా నాణ్యతతో అభివృద్ధి పనులు చేస్తున్నట్టు చెప్పారు.మరో ఆరు మాసాల్లో ఈ పనులు పూర్తవుతాయని చెప్పారు.గత బీఆర్ఎస్ పాలనలో అప్పటి పాలకులు సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి పట్ల సవతి తల్లి ప్రేమ చూపారని విమర్శించారు.అలాగే ప్రజలు అభివృద్ధి పనులకు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.పట్టణ అభివృద్ధికి ఈ పనులు ఆరంభం మాత్రమేనని,భవిష్యత్తులో పట్టణ రూపురేఖలను మార్చే అనేక అభివృద్ధి పనులను చేపడతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు,సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిరి మహేందర్,డి.దామోదర్ రావు,వేగోళం అబ్బయ్య గౌడ్,సిద్ధ తిరుపతి,ఆరెపల్లి రాజేందర్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



మల్లాపూర్ జనవరి 16 ( ప్రజా కలం ప్రతినిధి) మల్లాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల మరణించిన వ్యక్తుల కుటుంబాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గురువారం పరామర్శించారు. మండల కేంద్రం మల్లాపూర్ లోని మాట్ల గంగాధర్ తండ్రి ఏనుగు నరసయ్య, ఏనుగు కొండయ్యల తండ్రి ను అలాగే ముత్యంపేట గ్రామానికి చెందిన వాకిటి భూమారెడ్డి తండ్రి వాకిటి నర్సయ్య చింతల పల్లి ముత్తన్న సాతారం గ్రామానికి చెందిన పాటుకూరి మోహన్ రెడ్డి తల్లి పాటుకూరి చిన్నమ్మలు ఇటీవల మరణించగా మృతుల స్వగృహాలలో ఆయ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పూంద్ర శ్రీనివాసరెడ్డి, సి డి సి మాజీ చైర్మన్ కంది బుచ్చిరెడ్డి, వాకిటి భూమారెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతడుపుల నరసయ్య, మరిపెల్లి మల్లయ్య, చెక్కపల్లి కిషన్ గౌడ్, కొప్పెర చిన్న హనుమంతు, పట్వారి బాపురెడ్డి తదితరులు ఉన్నారు.

## జన్మనిచ్చిన గడ్డ రుణం తీర్చుకుంటున్న

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### - పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రుద్రంగి, జనవరి 16, (ప్రజాకలం ప్రతినిధి)

ఆనాడు మీ ఆశీర్వాదంతో ఎంఎల్ఏ గా గెలిచి నేను పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటున్నానని ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం రూ. కోటి 97 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. రుద్రంగి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిలపడానికి కలెక్టర్ సహకారాలు అందిస్తున్నారని, 10 సంవత్సరాలుగా పేద ప్రజలు కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూస్తున్న నూతన కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను జనవరి 26 నుండి మంజూరు చేయబోతున్నామని తెలిపారు. ముంపు గ్రామాల ప్రజలకు రూ. 238 కోట్లతో 4696 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని, ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా రైతులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. 2009లో ఎమ్మెల్యేగా గెలిస్తే మన ప్రాంతం మరోలా ఉండేదని, 2009 మునుపే రుద్రంగి నాగారం చెరువు, జోగాపూర్, చెరువు, చందుర్తి చెరువులను పూర్తి చేసామన్నారు. రాముడికి 14 ఏండ్ల వనవాసం లాగ మనకు కూడ 14ఏండ్ల కష్టాలు పడ్డామని, రుద్రంగిలోని మెయిన్ రోడ్డు లో సైడ్ డ్రైన్ ను 1 కోటి 27 లక్షలతో నిర్మాణం జరిగిందన్నారు. కేజీబీవి లో ప్రహరీ గోడ నిర్మాణం చేపడుతున్నామని, బోర్ వెల్ కూడ మంజూరు చేసామన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొట్టమొదట కేజీబీవి విద్యార్థులకు ఐఐటి, జేఈఈ, నీట్ కోచింగ్ కోసం జిల్లా కలెక్టర్ చొరవతో ఆన్లైన్ ఎడ్యుకేషన్ ప్రారంభం చేసుకున్నామని, మన గ్రామస్థుల చిరకాల కోరిక ప్రభుత్వ ఆసుపత్రికి భూమి పూజ చేసుకుని పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. 6 నెలల్లో ఆసుపత్రి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. గతంలో ఎమ్మెల్యే గా గెలిచిన వారు మన ప్రాంతాన్ని పట్టించుకోలేదని విమర్శించారు. వారి పాలనలో పడవు పడ్డ వాటిని తిరిగి ప్రారంభం చేస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో మీ బిడ్డగా ఉంటూ మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తెలిపారు.



**మానాలలో..** మండలంలోని ఉమ్మడి మానాల గ్రామ పరిధిలో రూ. 2 కోట్ల 03 లక్షలతో నూతన సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ ల నిర్మాణానికి గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, రాష్ట్ర కో ఆపరేటివ్ ఛైర్మెన్ మానాల మోహన్ రెడ్డి తో కలసి భూమి పూజ నిర్వహించారు.

## ఉరి వేసుకొని కేరళ వాసి ఆత్మహత్య...

మల్లాపూర్ జనవరి 16( ప్రజా కలం ప్రతినిధి) ఉరి వేసుకుని కేరళ రాష్ట్రానికి చెందిన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మల్లాపూర్ మండల కేంద్రం లో చోటు చేసుకుంది.ఎస్సై కొసన రాజు తెలిపిన వివరాల ప్రకారం కేరళ రాష్ట్రానికి చెందిన శారద మందిరం రాజేష్ (49) మల్లాపూర్ మండల కేంద్రం లో నివాసం అంటూ కొత్త ధాం రాజ్ పల్లి గ్రామం లోని కేరళ హై స్కూల్ లో ఇంగ్లిష్ టీచర్ గా పని చేస్తున్నాడు.రాజేష్ కు 12 సంవత్సరాల క్రితం వివాహం కాగా పిల్లలు పుట్టనందున భార్యాభర్తల మధ్య గొడవ జరిగి వేరు వేరు గా ఉంటున్నారు. దీంతో మనస్థాపం చెందేవాడు తనకు పిల్లలు పుట్టలేదు అని భార్య గొడవ పెట్టీ విడిచిపెట్టి వెళ్లి పోయింది అని జీవితం పై విరక్తి చెంది మంగళవారం సాయంత్రం ఇంట్లో నుంచి వెళ్లి పోయి ఎస్టి గురుకుల పాఠశాల వెనుక ఉరి వేసుకొని చనిపోయినాడు.ఆచూకీ కోసం వెతకగా గురువారం ఉదయం 10 గంటల ప్రాంతంలో దుబ్బ గట్టు ప్రాంతం లో చెట్టు కు ఉరి వేసుకొని చనిపోయి ఉన్నాడు.ఎస్సై కొసన రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.



# ప్రజాకలం

శుక్రవారం, జనవరి 17, 2025


## ముక్కలైపోయిన ఇండియా కూటమి

ఇండియా కూటమి మూడునాళ్ళ ముచ్చటే అని తేలిపోయింది. విభిన్న సిద్ధాంతాలు, అభిప్రాయాలు గల దాదాపు 24 పార్టీలు ఏకంకావడమే అరుదు. జెడి(యు) అధినేత నితీశ్ కుమార్ సూచనతో కేంద్రంలో బిజెపిని 2024 పార్లమెంటు ఎన్నికలలో ఓడించడమే లక్ష్యంగా కూటమి ఏర్పడింది. అనూహ్యంగా కాంగ్రెస్ కూటమిలో పెద్దన్నపాత్ర వహించాల్సి వచ్చింది. కూటమి కన్వీనర్‌గా నితీశ్ కుమార్‌ను ఎన్నుకోవాలన్న భావన అదిలోనే దెబ్బతింది. ఫైర్ బ్రాండ్‌గా పేరుపొందిన మమతా బెనర్జీ మొదటినుంచి ఇండియా కూటమిపట్ల పెద్దగా ఆసక్తి చూపలేదు. కాంగ్రెస్ పెత్తనం ఆమెకు అసలే ఇష్టం లేదు. ఇక కమ్యూనిస్టుల అంటే ఎప్పుడూ చుక్కెదురే.కూటమిలో లెఫ్ట్ పార్టీలతో సహ భాగస్వామిగా ఉండేందుకు విముఖత చూపారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 'ఇండియా' కూటమికి చెందిన కీలక పార్టీలు కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ(ఆ?ప)కి మద్దతు ప్రకటించాయి. దీంతో కూటమికి నేతృత్వం వహిస్తున్న కాంగ్రెస్ ఏకాకిగా మారింది. తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు ఆప్‌కు మద్దతు ప్రకటించడమే కాకుండా ఎన్నికల ప్రచారంలో కేజ్రీవాల్‌కు అండగా నిలవాలని నిర్ణయించాయి. ఢిల్లీలో ఆప్ పార్టీ బలంగా ఉందని శివసేన(యుబీటీ) ప్రకటించింది. ఈ పరిణామంతో అసలు ఇండియా కూటమి అస్తిత్వంలో ఉందా? లేదా? అన్న విషయం చర్చగా మారింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఈ కూటమి భేటీ ఒక్కటి కూడా జరగకపోవడం ఇక్కడ గమనార్హం. అయితే, ఢిల్లీలో కాంగ్రెస్?సకు ఆప్ ప్రత్యర్థి పార్టీయేనని, ఆ పార్టీతో తమకు ప్రాంతీయ స్థాయిలో అవగాహన లేదని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్, కేరళలో వామపక్షాల విషయంలో కూడా ఇదే వైఖరి ప్రదర్శిస్తున్నట్లు తెలిపాయి. పార్లమెంటులో ఇండియా కూటమి సభ్యులంతా ఏకతాటిపై నడుస్తున్నారని ఈ వర్గాలు చెప్పాయి. ఇండియా కూటమి సభ్యులు సంఘటితంగా వ్యవహరించినందువల్లే వక్ఫ్ బిల్లు, జమిలి ఎన్నికల బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపించాల్సి వచ్చిందని తెలిపాయి.ఇక బెంగాల్‌లో అసెంబ్లీ గానీ, పార్లమెంటు ఎన్నికలు గానీ ఏ ఎన్నికల్లో అయినా ఒంటరిపోరే తమ సిద్ధాంతంగా ఎంచుకున్నారు. కాంగ్రెస్‌కు 2 పార్లమెంటు స్థానాలు కూడా ఇచ్చేందుకు అంగీకరించలేదు. బెంగాల్‌లో 34 ఏళ్లు అధికారంలో ఉన్నా.. నానాటికీ దిగజారిపోయాయి వామపక్షాలు. బెంగాల్‌లో 48ఏళ్లుగా అధికారానికి దూరమై ఏ ఏటికాయేడు పతనమై.. ప్రస్తుతం నామమాత్రంగా మిగిలిన కాంగ్రెస్, కమ్యూనిస్ట్ లతో కలిసినా కనీసం ఏ ఎన్నికలలోనూ విజయాన్ని అందుకోలేకపోయారు. పార్లమెంటు ఎన్నికల నాటికి కూటమిలో కీలక పార్టీలు బిజెపికి దీటుగా ఒకే ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలన్న లక్ష్యం మసక బారిపోయింది. ఆమ్‌ఆద్మీ పార్టీ కేజ్రీవాల్ పరిస్థితి మరోలా ఉంది. ఇష్టం లేకుండానే కూటమిలో చేరినట్లు కన్పించారు. లోక్‌సభ ఎన్నికల నాటికి ఢిల్లీలో పొత్తు.. పంజాబ్‌లో లేదు అన్నట్లు వ్యవహరించారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ తీరు మరోలా ఉంది. కాంగ్రెస్‌తో ఉన్నట్లే ఉన్నా.. ఎప్పటికప్పుడు ఆ పార్టీకి చెక్ పెట్టే ధోరణిలోనే వ్యవహరించారు.మధ్యప్రదేశ్‌లో కనీసం స్థానాల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ సహకరించకపోవడంతో పూర్తిగా దూరమయ్యారు. హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర ఓటమితో ఆ పార్టీపై ప్రతిపక్షాలలో ముఖ్యంగా కూటమి పార్టీలలో పూర్తిగా నమ్మకంపోయింది. కాంగ్రెస్‌కు దాదాపు అన్ని పార్టీలు దూరమయ్యాయి. జమ్ముకశ్మీర్‌లో కాంగ్రెస్ నేషనల్ కాన్ఫరెన్స్ కలిసినా, మహబూబా ముఫ్తీ ఒంటరి పోరుకు సిద్ధమయ్యారు. వయో భారం, అనారోగ్యం కారణంగా నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్ పవార్ అంత చురుగ్గా రాజకీయాల్లో పాల్గొనడం లేదు. ఎన్‌సిపిను అజిత్ పవార్‌వర్గం చీల్చిన తర్వాత మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత శరద్ పవార్ ఎంటికే పరిమితమయ్యారు. తాజాగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలతో ఇండియా కూటమి పూర్తిగా రద్దయి పోయినట్లయింది. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ రెండు టర్మ్‌లుగా అధికారంలో ఉంటోందిపదేళ్లుగా కాంగ్రెస్ ఒక అసెంబ్లీ స్థానం కూడా గెలవలేదు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బిజెపి, ఆమ్‌ఆద్మీ పార్టీకి డైరెక్ట్ ఫైట్‌గా కన్పిస్తున్నాయి. దీంతో కాంగ్రెస్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి సిద్ధమైంది. ఢిల్లీలో బిజెపి అధికారంలోకి రాకుండా చూడాలంటే.. ఆమ్‌ఆద్మీ పార్టీకి గంపగుత్తగా మద్దతు ఇవ్వాలని ఇండియా కూటమిలో కీలక పార్టీలు నిర్ణయించాయి. దీంతో సమాజ్‌వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్, ఆర్‌జెడి, శివసేన ఉద్ధవ్ పార్టీ ఆమ్‌ఆద్మీ పార్టీకే మద్దతుగా నిలిచాయి. దీంతో కాంగ్రెస్ ఏకాకి అయింది. ఆ పార్టీకి ఆఖరుకు నేషనల్ కాన్ఫరెన్స్ కూడా దూరమైంది. ఢిల్లీలో బీఎస్పీ, ఎంఐఎం సహా మరికొన్ని చిన్నపార్టీలు కూడా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుండడంతో కీలకమైన ఓటు బ్యాంకు చీలే అవకాశం ఉందని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. ముస్లిం ప్రభావిత నియోజకవర్గాలపై ఎంఐఎం దృష్టి పెట్టింది. ఇక, 70 నియోజకవర్గాల్లోనూ తమ అభ్యర్థులను బరిలో నిలిపేందుకు బీఎస్పీ ప్రయత్నిస్తోంది. అంతేకాదు.. ఓటర్లను ఆకర్షించేందుకు ఆయా పార్టీల ముఖ్య నాయకులు రంగంలోకి దిగుతున్నారు. అదేవిధంగా భారతీయ లిబరల్ పార్టీ(బీఎల్పీ) కూడా 70 స్థానాల్లోనూ తన అభ్యర్థులను బరిలోకి దింపింది. ఆయా పార్టీలు స్థానిక, సామాజిక వర్గ సమస్యలతోపాటు అవినీతి, లంచాలు వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్తున్నాయి.ఇండియా కూటమి అన్నది కేవలం పార్లమెంటు ఎన్నికల కోసం ఏర్పడిందని ఆయన ప్రకటించారు కూడా. దీంతో ఇండియా కూటమి ముక్కచెక్కలైనట్లు స్పష్టమైంది. కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం కలే భవిష్యత్‌లో. ప్రతిపక్షాల ఐక్యత అసాధ్యమే అని తేలిపోయింది.

## ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడికి ఘన సన్మానం..



మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 16 (ప్రజాకలం) : మెట్ పల్లి ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడిగా మహమ్మద్ రజియొద్దీన్ అక్తర్ జానీ ఎన్నికైన సందర్భంగా గురువారం నూర్ భాషా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పూలమాలలు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు అక్తర్ జానీ మాట్లాడుతూ... ముస్లిం మైనారిటీల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూర్ భాషా సంఘం అధ్యక్షుడు అబ్దుల్ రబ్, సభ్యులు, యువకులు పాల్గొన్నారు.



## రివర్స్ మార్టిగేజ్..సీనియర్ సిటీజన్లకు వరం



మెట్ పల్లి ప్రతినిధి, జనవరి16 ,(ప్రజాకలం):

సీనియర్ సిటిజెన్లకు పోషణ, ఆర్థికావసరాల కోసం రివర్స్ మార్టిగేజ్ ఒక వరం లాంటిదని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ పేర్కొన్నారు. గురువారం మెట్ పల్లి డివిజన్ కేంద్రంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ మెట్ పల్లి డివిజన్ శాఖ ఆధ్వర్యంలోసీనియర్ సిటీజన్స్ అస్సోసియేషన్ శాఖ సమావేశ మందిరంలో రివర్స్ మార్టిగేజ్ అనే వయోవృద్ధుల పోషణ కోసం బ్యాంకు నుండి అప్పు పొందే విషయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వయో వృద్ధుల పోషణ రక్షణ సంక్షేమ చట్టం 2007 నియమావళి 2011 మేరకు తల్లిదండ్రులను పట్టించుకోకుండా, వారిని సంరక్షించకుండా ఉంటున్న వారి పిల్లలపై ఆ వృద్ధ తల్లిదండ్రులు సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారి ట్రిబ్యునల్ అధికారి అయిన మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ కు ఫిర్యాదు చేస్తే ఆ తల్లిదండ్రుల పేరిట పట్టా ఉన్న ఆస్తిని, బ్యాంకు లో రివర్స్ మార్టిగేజ్ చేయించి ప్రయోజనాలు పొందేలా చేస్తారన్నారు.ఆ వయోధికులయిన తల్లి దండ్రులు బతికున్నంతవరకు తగు పోషణ ఖర్చులు ఆ బ్యాంకు ద్వారా పొందే వీలుందని,ఆ తల్లిదండ్రుల మరణాంతరమే వారి వారసులు ఆ మరణించిన సీనియర్ సిటిజెన్లు తీసుకున్న అప్పును వడ్డీతో సహా బ్యాంకుకు చెల్లిస్తేనే ఆ వారసుల పేరిట బ్యాంకు ఆ ఆస్తిని బదిలీ చేస్తుందని ,ఆ వారసులు అప్పు చెల్లించడానికి నిరాకరిస్తే అప్పుడు ఆ బ్యాంకు వారు ఆ ఆస్తిని వేలం వేసి విక్రయించగా వచ్చిన డబ్బును అప్పు,వడ్డీ తీసుకొని మిగిలిన డబ్బులు ఆ వారసులకు అంద జేస్తారని తెలిపారు..ఈ రివర్స్ మార్టిగేజ్ అప్పును ఆదాయంగా పరిగణించరని, కాబట్టి ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం సంబంధించిన సీనియర్ సిటిజెన్స్ కు లేదని హరి అశోక్ కుమార్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత రెడ్డి, ఎం.డి.యాకూబ్, జిల్లా కోశాధికారి వెల్లుల ప్రకాష్ రావు, మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి,డివిజన్ కార్యదర్శి సౌదాల కమలాకర్,కోశాధికారి వెల్లుల ప్రభాకర్ రావు,ఉపాధ్యక్షుడు మద్దెనపల్లి స్వామి కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి,ఇబ్రహీంపట్నం,మల్లాపూర్ మండలాల, గ్రామాల సీనియర్ సిటీజెన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యోగ్యం కానీ భూముల గుర్తింపు ప్రక్రియ



ఇబ్రహీంపట్నం జనవరి 16( ప్రజా కలం ప్రతినిధి) మండల కేంద్రంలో ప్రభుత్వం ఆదేశాలు అనుసారం సాగుకు యోగ్యం కాని భూముల గుర్తింపు ప్రక్రియ ప్రారంభించడం జరిగింది అని మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ తెలియచేశారు. ఇందులో భాగంగా సాగుకు యోగ్యం కాని లే అవుట్ లు గా మరల్చిన భూములు, ఇల్లుగా కాలనీ లుగా మారిన భూములు, మైనింగ్ లో ఉ పయోగిస్తున్న భూములు, పరిశ్రమలు నెలకొల్పిన భూములు, ప్రభుత్వము సేకరించిన భూములు, గుట్టలు కొండలు వంటి పట్టాలు కల్గిన భూములు గుర్తించడం జరుగుతుంది. ఈ ప్రక్రియని మండల ప్రత్యేక అధికారి డి ఆర్ డి ఓ రఘువరన్. పరిశీలించడం జరిగింది. కార్యక్రమం మండలం లోని అన్ని గ్రామాల్లో 19 వ తేదీ వరకు కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రాజ్ కుమార్,ఎంపిడిఓ చంద్రశేఖర్, ఆర్‌ఐ రేవంత్ రెడ్డి,ఏఈఓ వినోద్,జూనియర్ అసిస్టెంట్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ..వార్డు సభల ద్వారానే లబ్ధిదారుల ఎంపిక

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- ఏ పథకానికి ఎవరికి ఒక రూపాయి ఇవ్వవద్దు**



పెద్దపల్లి,జనవరి 16: (ప్రజాకలం ప్రతినిధి) గణతంత్ర దినోత్సవం నుంచి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే కొత్త కార్యక్రమాల అమలులో దళారులకు ఎటువంటి పాత్ర ఉండదని,దళారులను నమ్మి ప్రజలు మోసపోవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డుల జారీ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా వంటి పథకాలకు అర్హులను గ్రామ..వార్డు సభల ద్వారా ప్రజల సమక్షంలో పూర్తి పారదర్శకంగా ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు.అర్హుల ఎంపికకు దళారులకు ఎటువంటి పాత్ర ఉండదని,ప్రభుత్వ పథకం ఇప్పిస్తాం డబ్బులు ఇవ్వమంటూ ఎవరైనా వస్తే నమ్మి ప్రజలు మోసపోవద్దని,అటువంటి దళారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు నేరుగా ఇంటికి వచ్చి వివరాలు తీసుకొని అర్హులైన వారిని ఎంపిక చేసి గ్రామ..వార్డు సభలో ఆ జాబితాను చదివి వినిపించి,ప్రజలందరి ఆమోదంతో సదరు జాబితాను ఫైనల్ చేయడం జరుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు తప్పనిసరిగా అందుతాయని, ఎవరు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,దళారులను నమ్మి మోసపోవద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



డాక్టర్ గంగాసాగర్



డాక్టర్ రవి



డాక్టర్ నిర్మల్ రెడ్డి

మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 16 (ప్రజాకలం) ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మెట్ పల్లి నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. ఐఎంఏ మెట్ పల్లి నూతన అధ్యక్షుడిగా డాక్టర్ జె.గంగాసాగర్ ఎన్నికయ్యారు. అదే విధంగా జనరల్ సెక్రెటరీ డాక్టర్ పి.రవి, ట్రెజరర్ గా నిర్మల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గా డాక్టర్ అమరేశ్వర్, సంయుక్త కార్యదర్శిగా రమేష్ రెడ్డి, ఐఎంఏ మహిళ ప్రతినిధిగా డాక్టర్ రాజ్యలక్ష్మి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ గా జాకబ్ కిరణ్ కుమార్, సెంటర్ కౌన్సిల్ మెంబర్ గా డాక్టర్ త్రిలోక్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా డాక్టర్ రాజేశ్వర్, డాక్టర్ సాయికృష్ణ, డాక్టర్ సాగర్ పటేల్, డాక్టర్ సదానందంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన వారిని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు. నూతన అధ్యక్షుడు జె గంగాసాగర్ మాట్లాడుతూ తనను అధ్యక్షునిగా, కమిటీ సభ్యులుగా ఏకగ్రీవ ఎన్నిక చేసిన ఐఎంఏ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని, అలాగే మెట్ పల్లి పట్టణ, పరిసర గ్రామాల ప్రజలకు అన్ని విధాల వైద్య పరంగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కాగా వీరి ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## టీబీ వ్యాధిపై అవగాహన సదస్సు



కాల్వశ్రీరాంపూర్,జనవరి16:(ప్రజాకలం ప్రతినిధి)మండలంలోని మంగపేట,వెన్నంపల్లి గ్రామాల్లో గురువారం టీబీ వ్యాధి పై అవగాహన సదస్సు నిర్వహించారు.నిక్షయ్ శివిర్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామాల్లోని ముఖ్య కూడళ్లలో టీబీ వ్యాధి పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.టీబీ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది,వచ్చిన వ్యాధిని నయం చేసుకునేందుకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి మందులు ఎలా వాడాలి అనే విషయాన్ని గ్రామస్తులకు తెలియజేశారు.అనంతరం తెమడ పరీక్షల కోసం గ్రామస్తుల వద్ద నుంచి శాంపిల్స్ సేకరించారు.ఈ కార్యక్రమంలో టీబీ సూపర్వైజర్ శ్రీనివాస్,హెచ్ఈ ఓ ఆరేపల్లి లక్ష్మణ్,ఎమ్ ఎల్ హెచ్ పి అమృత భవాని,ఏఎన్ఎం వాగంటి శైలజ,ఆశాలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అన్ని గ్రామ పంచాయతీలలో పథకాల అర్హుల జాబితాను ప్రదర్శించాలి

**- అర్హుల ఎంపికకు సర్వే పనులు రేపటి వరకు పూర్తి చేయాలి**

**- శ్రీరాంపూర్,ముత్తారం మండ లాలలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి,జనవరి16:(ప్రజాకలం ప్రతినిధి)ప్రభుత్వం చేపట్టిన 4 పథకాల కార్యక్రమాలకు సంబంధించి అర్హుల జాబితాను జనవరి 18 నుంచి గ్రామపంచాయతీలలో, అన్ని మున్సిపాలిటీలలో ప్రదర్శించాలని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్,ముత్తారం మండలాలలో విస్తృతంగా పర్యటించారు.కాల్వ శ్రీరాంపూర్ మండలం మంగపేట గ్రామంలో,ముత్తారం మండలంలో జరుగుతున్న రేషన్ కార్డ్,రైతు భరోసా సర్వేను కలెక్టర్ పరిశీలించారు.గ్రామాలలో జరుగుతున్న అర్హుల ఎంపిక ప్రక్రియ వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ప్రభుత్వం నూతనంగా చేపడుతున్న కార్యక్రమాల అర్హుల ఎంపిక ప్రక్రియ శ్రీరాంపూర్ మండలంలోని అన్ని గ్రామాలలో రేపటి వరకు పూర్తి కావాలని కలెక్టర్ తెలిపారు.

ఎల్లుండి ప్రతి గ్రామ పంచా యతీ కార్యాలయంలో రైతు భరోసా,రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,వంటి పథకాల అర్హుల జాబితా వివరాలను ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.గ్రామాలలో వ్యవసాయ యోగ్యం కాని భూములను మాత్రమే రైతు భరోసా జాబితా నుంచి తొలగించాలని,కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. రాళ్లు రప్పలు ఉన్న భూములు,సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ చేసిన భూములు,పరిశ్రమల భూములు (రైస్ మిల్ పెట్రోల్ బంక్,ఆహార శుద్ధి పరిశ్రమ),నాలా కన్వర్షన్ జరిగిన భూములు,లేఅవుట్ ఉ



న్న భూములు,ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తు భూములు,రోడ్ల భూములు,భవనాలు నిర్మించుకున్న భూములు,మైనింగ్ జరుగుతున్న భూముల వివరాలు రైతు భరోసా నుంచి తొలగించాలని అన్నారు.రేషన్ కార్డులకు సంబంధించి ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ స్థితిగతులను పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం శ్రీరాంపూర్ లోని యు.పి.హెచ్.సి.ఆకస్మికంగా తనిఖీ చేసి డెలివరీలు పెంచాలని,ఎన్సిడి,ఆభ కార్డులు ఈనెల 31లోపు పూర్తి చేయాలని,వైద్యులు సమయపాలన పాటించాలని అన్నారు.అనంతరం రామగిరి మండలంలోని బేగంపేటలోని పి.హెచ్.సి.కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రజలకు అందుతున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు.వైద్యులు సమయపాలన పాటించాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మండల ఇంచార్జీ డి.సి.ఓ.శ్రీ మాల, శ్రీరాంపూర్ తహసీల్దార్ వకీల్,ముత్తారం తాహసిల్దార్ సుమన్,శ్రీరాంపూర్ ఎంపీడీవో చారీ,వ్యవసాయ అధికారులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిని ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొని రావాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- ఆసుపత్రి భవనాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి,జనవరి16 :(ప్రజాకలం ప్రతినిధి) పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన 42 పడకల ఆసుపత్రి భవనాన్ని ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మాణం అవుతున్న 42 పడకల ఆసుపత్రి భవనాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష మాట్లాడు తూ జిల్లాలో ప్రజల సౌకర్యార్థం ఆసుపత్రి ప్రాంగణంలో మరో 42 పడకల ఏర్పాటు చేసేలా భవన నిర్మాణం జరుగుతుందని,వీటి పనులను జనవరి చివరి వారం లోగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.ఆసుపత్రి నిర్మాణ పనులు నాణ్యతతో ఉండాలని,నీటి సౌకర్యం,విద్యుత్ సౌకర్యం మొదలగు వాటిపై ఇంజనీర్లతో సమన్వయం చేస్తూ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ పనులు వేగవంతంగా జరగడంతో పాటు నాణ్యత అంశంలోనూ ఎక్కడ రాజీ పడవద్దు అని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరిడెంట్ డా.శ్రీధర్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

శుక్రవారం, జనవరి 17, 2025

కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి

5


## రేపటి నుండి పోలీస్ క్రీడలు ప్రారంభం..

హనుమకొండ జనవరి 16 ప్రజా కలం ప్రతినిధి వరంగల్ పోలీస్ కమిషనరేట్ మూడవ వార్షిక గేమ్స్ %డ%స్పోర్ట్స్ మీట్ రేపటి నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఉదయం పది గంటలకు హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ప్రారంభమవుతాయని ఓ ప్రకటన తెలిపారు .రేపటి నుండి మూడు రోజుల పాటు జరిగే ఈ పోలీస్ క్రీడల్లో సెంట్రల్ జోన్,వెస్ట్ జోన్, ఈస్ట్ జోన్ తోపాటు,పోలీస్ అనుబంధ విభాగాలు,ఆర్మ్డ్ రిజర్వ్ విభాగాలకు పోలీస్ క్రీడాకారులు 12 క్రీడాంశాల్లో పోటీ పడుతారని.ఈ పోటీల్లో విజేతలు నిలిచిన పోలీస్ క్రీడాకారులకు క్రీడల ముగింపు రోజున బహుమతి ప్రధానం చేయడంతో పాటు వచ్చే నెలలో కరీంనగర్ లో నిర్వహించబడే రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడ పోటీల్లో పాల్గొంటారు.ఈ క్రీడా పోటీలను అత్యధిక సంఖ్యలో ప్రజలు తిలకించి పోలీస్ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఈ క్రీడలను విజయవంతం చేయాల్సిందిగా పోలీస్ కమిషనర్ తెలిపారు.

### ఈనెల 18 లోపు కార్యాలయాల
## తరలింపు పూర్తి కావాలి

**- బస్సు డిపో ఏర్పాటుకు భూమి అప్పగింత పై క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి,జనవరి16:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జనవరి 18 లోపు పెద్దపల్లి ఎంపీడీఓ ప్రాంగణంలోని కార్యాలయాల తరలింపు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత బస్సు డిపో ఏర్పాటుకు భూమి అప్పగింతపై క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లిలో బస్సు డిపో మంజూరైన నేపథ్యంలో స్థలం అప్పగించేందుకు వీలుగా పెద్దపల్లి ఎంపీడీవో ప్రాంగణంలో ఉన్న కార్యాలయాల తరలింపు వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం,మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం,పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ కార్యాలయాలు, అబ్కారీ శాఖ కార్యాలయం, తరలింపుకు ప్రభుత్వ భవనాలలో అనువైన చోటున ఎంపిక చేసుకోవాలని,అవసరమైతే ప్రైవేటు భవనాలను సైతం ఎంచుకోవాలని, జనవరి 18 శనివారం లోపు కార్యాలయాల తరలింపు ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట కరీంనగర్ రీజనల్ మేనేజర్ రాజు,ఆర్టీసీ ఈ ఈ పోచయ్య లింగం,డిపో మేనేజర్ గోదావరిఖని నాగభూషణం,ఈ ఈ హౌసింగ్ రాజేశ్వర్,తహసిల్దార్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐ.బి.కాలనీ సందర్శించిన జీఎం లలిత్ కుమార్..



గోదావరిఖని, జనవరి 16: (ప్రజా కలం ప్రతినిధి) గోదావరిఖని ఐ.బి. కాలనీలోని టి2 క్వార్టర్ లను సింగరేణి ఆర్జీ–1 ఏరియా జీఎం లలిత్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఐ.బి.కాలనీ టి2 క్వార్టర్ లలో నెలకొన్న సమస్యల గురించి స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదులు.. విజ్ఞప్తుల మేరకు గతంలోనే సందర్శించడం జరిగిందన్నారు. కానీ, కొంత ఆలస్యం జరిగిందని ఇప్పటి నెలకొన్న సమస్యల గురించి త్వరలోనే పరిష్కారం కనుగొంటామని తెలిపారు. గతంలో వేసిన రోడ్ల మరమ్మత్తులు చేయటానికి పనులు చేపడతామని, మురుగునీటి డ్రైనేజ్ వ్యవస్థ, మంచినీటి సౌకర్యం కొరకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. ఈ సందర్భంగా జీఎం సివిల్ అధికారులకు గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, సివిల్ సూపర్వైజర్ రాంచందర్, సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, జూనియర్ ఇన్స్పెక్టర్ ఉమేష్, అక్బర్అలీ, తదితరులు ఉన్నారు.

## నేడు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడి రాక

వరంగల్ జనవరి16 ప్రజా కలం ప్రతినిధి షెడ్యూల్ కులాల పరిరక్షణకు నియమించబడిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ నేడు (శుక్రవారం) వరంగల్ నగరానికి రానున్నారని జిల్లా కలెక్టర్ డా.సత్య శారద నేడొక ప్రకటన లో తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీలకు కల్పించిన హక్కులు,రక్షణ అమలు,బాధితుల కుటుంబానికి చెల్లించే బకాయిలపై కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మ.2 గం.లకు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారని తదుపరి మీడియా ప్రతినిధులతో నిర్వహించే సమావేశం (ప్రెస్ మీట్ )లో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు.

## 19న ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం

జనవరి 16, (ప్రజాకలం ప్రతినిధి.(వరంగల్/ పర్వతగిరి) తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా వరంగల్ అధికార ప్రతినిధి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు చల్ల వెంకన్న అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో చల్ల వెంకన్న మాట్లాడుతూ ఈనెల 19న డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వంలో మహబూబాబాద్ లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేపడుతున్న ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన ఉద్యమకారులు పెద్ద ఎత్తున కదిలి వచ్చి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. గత ఎలక్షన్లలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలను వెంటనే నెరవేర్చాలని ప్రతి ఉద్యమకారున్ని గుర్తించి ప్రస్తుతం ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్లలో మరియు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకంలో ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మండల కోశాధికారి గిరుగు రాజు, మండల సహాయ కార్యదర్శి ఎండి గఫార్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మదురకర్ల నాగరాజు, మండల సంస్కృతిక విభాగం అధ్యక్షురాలు బరిగెల విజయ, కత్తుల శ్రీను, నాగరాజు, బొట్ల మధు, వి. రమేష్, హర్షం కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద విద్యార్థికి అండగా వీహెచ్ఆర్ ఫౌండేషన్..

గోదావరిఖని, జనవరి 16: (ప్రజా కలం ప్రతినిధి) రామగుండం నియోజకవర్గం 14వ డివిజన్ పరిధిలోని చైతన్యపురి కాలనీకి చెందిన తప్పెట్ల సౌజన్య అనే విద్యార్థి తల్లి తప్పెట్ల కమల అకస్మాత్తుగా అనారోగ్యంతో మరణించడం జరిగింది. గత కొంతకాలంగా సౌజన్య తండ్రి కిడ్నీ వ్యాధితో బాధపడుతూ వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో డయాలసిస్ చికిత్సను పొందుతున్నాడు. పీజీ విద్యను పూర్తి చేసిన సౌజన్య న్యాయవాద ప్రవేశ పరీక్ష రాసి ఉస్మానియా యూనివర్సిటీలో సీటు సంపాదించింది. కానీ ఆ విద్యార్థి కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో అనారోగ్యంతో మంచాన పడ్డ తండ్రి, పరిస్థితి చూసి, కోలాట కళాబృందంలో ప్రదర్శనలు ఇస్తూ వచ్చిన మొత్తంతో ఎంతో కష్టపడి చదివి లాసెట్ లో మంచి ర్యాంకు సంపాదించింది, సీటు పొందిన కూడా కళాశాలకు వెళ్లి జాయిన్ అవ్వలేక పోయింది. ఇటీవల తన తల్లి అర్ధాంతరంగా అనారోగ్య రీత్యా మరణించింది. సరిగా నడవ లేని స్థితిలో ఉన్న తమ్ముడు ఇలా కుటుంబంలోని ప్రతి ఒక్కరి పరిస్థితి దయనీయంగా మారింది. ప్రస్తుతం ఆ కుటుంబ పెద్ద అనారోగ్యంతో మంచాన పడడం పోషించే తల్లి అకస్మాత్తుగా అనారోగ్యంతో మరణించడంతో ఇద్దరు చిన్నారులు అనాథలుగా మిగిలారు. కోలాట కళాబృందం సభ్యులు



వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ హరీష్ రెడ్డికి ఆ కుటుంబ పరిస్థితిని వివరించగానే వెంటనే స్పందించి, సౌజన్య తల్లి పెద్దకర్మకు 50 కిలోల బియ్యంతో ఆర్థిక సాయం వెంటనే అందించాలని, అలాగే ఆ చిన్నారి కి భవిష్యత్తులో ఎలాంటి అవసరం వచ్చిన ముందుండాలని ఫౌండేషన్ సభ్యులకు తెలిపారు. వారి ఆదేశంతో ఫౌండేషన్ సభ్యులు వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి వారికిబియ్యాన్ని, రూ. 7 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కోలాట కళాబృందం కళాకారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## 13 మంది ఏఎస్ఐ లకు ఎస్సై లుగా పదోన్నతి..

**పదోన్నతితో మరింత బాధ్యత పెరుగుతుంది - పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్**



గోదావరిఖని, జనవరి 16: (ప్రజా కలం ప్రతినిధి)

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో ఏఎస్ఐ గా పనిచేస్తూ ఎస్ఐ గా పదోన్నతి పొందిన 13 మంది అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నాను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విధులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, ఏఆర్ ఏ సి పి ప్రతాప్, సుందర్ రావు , రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం పాల్గొన్నారు.

## యువత క్రీడలు పట్ల అసక్తి పెంచుకోవాలి

**క్రీడలతో మానసిక శారీరక దృఢత్వం - రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, జనవరి 16: (ప్రజా కలం ప్రతినిధి)

యువత క్రీడలు పట్ల అసక్తి పెంచుకోవాలని, క్రీడలతో మానసిక శారీరక దృఢత్వం పెరుగుతుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ పేర్కొన్నారు. శుక్రవారం జనగామ 9 వ డివిజన్ లో నిర్వహించిన కోరుకంటి ప్రీమియర్ లీగ్ ముగిసింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ క్రికెట్ పోటీల విజేతలకు ప్రథమ బహుమతి ఖని స్టార్ టీంకు 20 వేలు, రెండవ బహుమతి కింగ్స్ 8 టీంకు 10 వేలు 3 వ బహుమతి బద్రిపల్లి టీంకు 5 వేలు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు ఆడటం ముఖ్యంగా మానసిక ఉల్లాసం కలుగుతుందని యువత క్రీడలు ఆడటం తమ అలవాటు చేసుకోవాలన్నారు. క్రీడల్లో రాణిస్తే ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అవకాశాలున్నాయన్నారు. రామగుండం నియోజకవర్గం లోని క్రికెట్ క్రీడాకారులను తమ వంతుగా



ప్రోత్సాహం అందిస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, జనగామ కవిత సరోజిని జీవి రాజు బోర్డుమెంట్ నిర్వాహకులు జితేందర్ నాయకులు నారాయణదాసు మారుతి, బొడ్డుపల్లి శ్రీనివాస్,తోకల రమేష్, ఐరుగురాళ్ల శ్రావన్,కల్లేపేల్ రవి,చింతకింది సంపత్,పోట్యాల రమేష్,జనగామ మహేందర్,అనిల్,తిరుపతి,వెంకన్న రామరాజు,అవునూరి కిరన్ జీ, అతరోద్దిన్,సారయ్య నాయక్, ప్రదీప్,సమ్మెట స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న భూక్య సురేష్ నాయక్

**- గిరిజన కుటుంబంలో పుట్టిన ముగ్గురు విద్యా కుసుమాలకు రూ.30 వేల ఆర్థిక సాయం**

**- సామాజిక మాధ్యమాల్లో సేవలను తెలుసుకొని సహాయం కోరిన కుటుంబ సభ్యులు**

**- రాజకీయాలు, దాతృత్వాలతో ప్రజలకు అండగా సురేష్ నాయక్.**



పాలేరు జనవరి 16(ప్రజా కలం న్యూస్) ఖమ్మం రూరల్ మండలం కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్డుకు చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్ తన దాతృత్వ హృదయాన్ని మరోసారి చాటుకున్నారు. తను చేస్తున్న సేవలను సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న రఘునాథపాలెం మండలం, రాములు తండకు చెందిన ఓ నిరుపేద గిరిజన కుటుంబం తమ పిల్లల విద్యకు సహాయం చేయాలని స్వయంగా కలిసి ఈనెల 12న కోరారు. ఆరోజు ఇచ్చిన మాట ప్రకారం గురువారం రోజున వారి ఇంటి వద్దకు వెళ్లి రూ.30 వేలు సహాయం చేసి తన దాతృత్వ హృదయాన్ని చాటుకున్నారు. కర్ణాటక సెంట్రల్ యూనివర్సిటీలో ఎంటెక్ ఫైనల్ ఇయర్ చదువుకుంటున్న వారి పెద్ద కుమార్తె సుప్రియ, డిగ్రీ పూర్తి చేసి యూనివర్సిటీలో క్యాట్ కోచింగ్ తీసుకుంటున్న రెండో కుమార్తె ప్రియ, ఉత్తరప్రదేశ్ లోని మీర్జాపూర్ లో బీకాం హానర్స్ సెకండ్ ఇయర్ చదువుతున్న కుమారుడు ఈశ్వర్ కు రూ. 10వేల చొప్పున ఒక్కొక్కరికి ఇచ్చారు. తాము కోరిన సహాయం మేరకు ఆర్థిక సాయం చేసిన సురేష్ నాయక్ కు ఆ గిరిజన కుటుంబం, తండావాసులు ధన్యవాదాలు తెలిపారు. అలాగే సురేష్ నాయక్ చేస్తున్న సేవలను కాంగ్రెస్ నాయకులు సైతం అభినందించారు. ఓ పక్క రాజకీయాల్లో తన సేవలను అందిస్తూనే మానవతా దృక్పథంతో దాతృత్వాలు చేస్తుండడం పై పలువురు మానవతావాదులు శభాష్ సురేష్ అంటూ కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, రఘునాథపాలెం మండల అధ్యక్షులు బాలాజీ నాయక్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోడ మోతీలాల్ నాయక్ మాజీ సర్పంచ్, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బానోత్ కోటేష్ నాయక్,రఘునాథపాలెం మండల నాయకులు చంద్రం రిటైర్డ్ ఏఎస్ఐ, బోడ తావుర్య నాయక్ రిటైర్డ్ ఏఎస్ఐ, బానోతు తాపూరియా నాయక్, బోడ లక్ష్మణ్, మల్లెపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బండి వెంకన్న,రఘునాథపాలెం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నయ్య నాయక్,కల్లెం శేష్ రెడ్డి, వెంకట్,సత్తార్, రాములు తండా గ్రామ అధ్యక్షులు భానోత్ వెంకట్రాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని సస్పెండ్ చేసిన కలెక్టర్

**- వైద్యాధికారికి షోకాజ్ నోటీసు జారీ**

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,జనవరి16:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)రామగిరి మండలం బేగంపేట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే ముగ్గురు వైద్య సిబ్బందిని సస్పెండ్ చేస్తూ,మండల వైద్య అధికారికి షోకాజ్ నోటీసులు జారీ చేస్తూహాజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.గురువారం ఉదయం 11.45



గంటలకు బేగంపేట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ సిబ్బంది విధులకు గైర్హాజరవడం గమనించారు.బయోమెట్రిక్ అటెండెన్స్ రిజిస్టర్లు పరిశీలించగా ఆ సిబ్బంది అనుమతి లేకుండా చాలా రోజులుగా విధులకు గైర్హాజరు గమనించిన కలెక్టర్,పలుమార్లు ఆ సిబ్బందికి మెమోలు జారీ చేసినప్పటికీ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ సస్పెండ్ చేశారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నర్సింగ్ స్టాఫ్ ఈ.ఉమా దేవి,హెల్త్ సూపర్వైజర్ కే.పుష్పవతి,ఎ.పి.హెచ్.ఈ.ఓ ఏ.సీతా రామయ్య ను సస్పెండ్ చేసినట్లు,వైద్య అధికారి డాక్టర్హాఎ.ప్రదీప్ కుమార్ కు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్హాఆ ప్రకటనలో తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారులు సర్వే ప్రక్రియ..

**- జిల్లా కలెక్టర్ (స్థానిక) సంస్థలు, కమిషనర్ అరుణశ్రీ..**



గోదావరిఖని, జనవరి 16: (ప్రజా కలం ప్రతినిధి)

ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారుల సర్వే ప్రక్రియ సూపర్ చెక్ చేయడంతో పాటు కొత్త ఆహార భద్రతా కార్డుల జారీకై క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న వెరిఫికేషన్ తీరును పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) జె.అరుణశ్రీ పరిశీలించారు. నగర పాలక సంస్థ అధికారులతో కలిసి గురువారం 38వ డివిజన్ ఇందిరా నగర్ లో పర్యటించారు. క్షేత్ర స్థాయిలో సర్వే ప్రక్రియ పూర్తి చేసి ఈ నెల 21, 22, 23 తేదీలలో రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని యాభై డివిజన్ లలో నిర్వహించనున్న వార్డు సభల్లో లబ్ధిదారుల జాబితా ప్రదర్శించి ఆయా పథకాల అర్హుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు, రెవెన్యూ సూపరింటెండెంట్ అంజనేయులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్రావు తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయలైన వ్యక్తి మృతి



ఎండపల్లి, ధర్మారం జనవరి 16 : ( ప్రజా కలం ప్రతినిధి ) ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన నేరువట్ల సంజయ్ వయస్సు (23) సంవత్సరాలు బుధవారం రోజున సుమారు రాత్రి 10 గంటల సమయంలో అతని సొంత పనిమీద ద్విచక్ర వాహనం పై ధర్మారం మండల కేంద్రానికి వెళ్లి తిరిగి వస్తున్న సమయం లో కటికెనపల్లి గ్రామ శివారు లో ప్రమాదవశాత్తు అతని ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డుపైన పడడంతో తలకు తీవ్ర రక్త స్రావంతో కూడిన గాయాలు కాగా సంజయ్ అక్కడికక్కడే మృతి చెందినట్లు మృతుని తండ్రి రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ధర్మారం ఎస్సై శీలం లక్ష్మణ్ తెలిపారు.

## ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం జనవరి 16(ప్రజా కలం న్యూస్)ఖమ్మం నగరంలోని ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ నెలవారీ తనిఖీ చేశారు. ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. భద్రతా సిబ్బంది షిఫ్టు ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ సిహెచ్. స్వామి, ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల పాలిట సీఎం రిలీఫ్ ఫండ్.. ఓ వరం లాంటిది

- కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్

- ఖమ్మం ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఎల్ఓసీ పత్రం అందజేత

ఖమ్మం జనవరి 16(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం పేదలు, మధ్యతరగతి ప్రజానీకం అత్యవసర వైద్య సేవలు పొందేందుకు.. ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) ఒక వరం లాంటిదని కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ అన్నారు. ఖమ్మం నగరంలోని రాపర్తి నగర్ కు చెందిన ఎలగందుల విజయలక్ష్మి.. హైదరాబాద్ లోని నిజాం వైద్య, విజ్ఞాన సంస్థ (నిమ్స్)లో అత్యవసర వైద్య సేవలు పొందేందుకు.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో రూ. 1,05,000 ఎల్ఓసీ పత్ర%శీ% మంజూరైనట్లు తెలిపారు. ఈ మేరకు గురువారం.. ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో..ఎలగందుల విజయలక్ష్మి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ ఎల్ఓసీ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు మెరుగైన, అత్యవసర చికిత్స అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని అన్నారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి చొరవతో.. ఇప్పటికే అనేకమందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు చేశామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి.. ఇందిరమ్మ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో.. బాధిత కుటుంబ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయాలి

## సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు



మధిర జనవరి 16 (ప్రజా కలం న్యూస్) బోనకల్ ప్రజాపాలన కార్యక్రమంలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సహాయ కార్యదర్శి జక్కుల రామారావు అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ.ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబాన్ని సర్వేలో పేర్లు నమోదు కాలేదని, కేవలం వారి తల్లిదండ్రుల రేషన్ కార్డులలో పేర్లు తొలగించుకున్న వారివే ఉన్నాయని అన్నారు.వివాహం జరిగి పేర్లు తొలగించుకున్న వారికే రేషనన్ కార్డులు సర్వే చేయడం అమానుషమని అన్నారు. వివాహం చేసుకున్న నూతన దంపతులు నేటికి ఐదేళ్లు నుండి పదేళ్లు గడుస్తున్నా నేటికి రేషన్ కార్డులు అందలేదని అవేదన వ్యక్తం చేశారు. ప్రజాపాలనలో దరఖాస్తుదారులకు సర్వేలో పేర్లు నమోదులో ఉన్నవారికి సగానికి సగం మాత్రమే ఉన్నాయని అన్నారు. పదేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డులు మంజూరు చేయలేదని,ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి కోర్రీలు పెట్టకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. లేని యెడల భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మధిర హిందూ స్మశాన వాటిక సర్వేలో నిర్లక్ష్యం

మధిర జనవరి 16 (ప్రజా కలం న్యూస్)

మధిరలో వాస్తవానికి మధిర హిందూ స్మశాన వాటిక పూర్వం గ్రామ రాశి బీడు అనే పేరుతో రెవెన్యూ రికార్డుల్లో 424 సర్వేనెంబర్ గా కలిగి పది ఎకరాల 20 కుంటలు విస్తీర్ణం కలిగి ఉన్నది, పాతకాలంలో ఈ స్మశాన వాటికకు చేరుకోవటం కోసం ఇప్పుడున్న రామాలయం శివాలయం మధ్యలో నుండి 100 లింకుల డొంక స్మశాన వాటిక కలుపుతూ ఉన్నది మరియు రెండో వైపు నుండి సాయిబాబా గుడి వెనుక వైపు నుండి స్మశాన వాటికకు వంద లింకులడంక కలుపుతున్నది. ఈ విధంగా పట్టణానికి రెండు వైపుల నుండి స్మశాన వాటికను కలిపే అప్రోచ్ డొంకకి సర్వే నంబరు 430గా కలిగి ఉన్నది వాస్తవానికి ఇప్పుడు కబ్జాకి గురైన స్థలం కూడా అప్రోచ్ డొంకకి సంబంధించిన 430 సర్వే నంబరు నందు ఆక్రమణదారులు ఆక్రమించుకుంది కూడా నారాయణ స్కూల్ పక్కనున్న 430 సర్వే నెంబరు సంబంధించిన డొంకని ఆక్రమించుకొని ఇప్పుడున్న స్థలాన్ని కబ్జా చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు వాస్తవానికి 430 నంబర్లు గల భూమిని సర్వే చేయాల్సి ఉండగా సర్వే అధికారులు రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యము లేక అర్థం చేసుకోవటంలో పొరపాటు గాని 424 సర్వే నెంబర్ను సర్వే చేస్తూ ఉన్నారు పట్టణ ప్రముఖులు అవార్డు కౌన్సిలర్లు కోరేది ఏమిటంటే 424 సర్వేనెంబర్ భర్తతో పాటు 430 సర్వే నెంబర్ కు కూడా నోటీసులు జారీ చేసి 430 సర్వే నెంబర్ను కొలత వేయిస్తే తప్ప ఆక్రమకు గురైన స్థలము మున్సిపాలిటీ పరం కాదని చెప్పి గంటాపదంగా చెబుతున్నారు కావున అధికారులు ఈ విషయంపై శ్రద్ధ పెట్టగలరని ప్రజలందరూ పట్టణ ప్రజలందరూ మధిర అభివృద్ధి కోరుకునే సామాజిక వ్యక్తులు అందరూ ముక్తకంఠంతో కోరుతున్నారు



# హలో మాదిగ.. చలో హైదరాబాద్

## - మందకృష్ణ మాదిగ పిలుపు

- లక్ష డప్పులు వేయి గొంతుల పాటల సిడి ని ఆవిష్కరించిన మందకృష్ణ మాదిగ

- ఖమ్మం లోని ఎన్ 7 స్టూడియోస్ లో అట్ట హాసంగా సిడి ఆవిష్కరణ వేడుకలు



ఖమ్మం జనవరి 16( ప్రజా కలం న్యూస్)

వచ్చే నెల ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో తలపెట్టిన లక్ష డప్పులు వేయి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రూపొందించిన పాటల సిడి ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, ఎస్సీ వర్గీకరణ ఆశాజ్యోతి మన్మఃశ్రీ మందకృష్ణ మాదిగ ఆవిష్కరణ చేశారు. ఖమ్మం లోని మామిళ్లగూడెం ఆర్ అండ్ బి అతిథి గృహం సమీపంలో ఉన్న ఎన్ 7 స్టూడియోస్ లో ఈ పాటల సిడి ని ప్రజా యుద్ధ నౌక ఏపూరి సోమన్న తో కలిసి మంద కృష్ణ మాదిగ అట్ట హాసంగా గురువారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ... హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు... వేల గొంతు కుల కార్యక్రమం కానీ విని ఎరుగని రీతిలో జరగబోతుందని, ఎస్సీ వర్గీకరణ ను రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున రాష్ట్ర నలుమూలల నుంచి కళాకారులు, మేధావులు సబండవర్గాలు తరలిరాబోతున్నాయని తెలిపారు. ఎస్సీల న్యాయబద్ధమైన డిమాండ్ ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఫిబ్రవరి 7 న లక్షలదిగా హైదరాబాద్ తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఖమ్మంలోని ఎన్ 7 స్టూడియోస్ రికార్డింగ్ థియేటర్ చైర్మన్ నందిగామ రాజ్ కుమార్ జానీ ఆధ్వర్యంలో 20 పాటలతో సిడి ని రూపొందించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా యుద్ధ నౌక ఏపూరి సోమన్న,గిద్దే గళం గిద్దె రామ నర్సయ్య, ఎన్7 స్టూడియోస్ రికార్డింగ్ థియేటర్ చైర్మన్ నందిగామ రాజ్ కుమార్ జానీ,మ్యూజిక్ డైరెక్టర్ బొమ్మేర అరవింద్,వినయ్, బలరాం,దగ్గుపాటి రమా దేవి,సినిమాటిక్ శ్యామ్,సినిమా డైరెక్టర్ సాయి,సింగర్ అక్బర్,రచయిత కొమ్ము రవి,టెక్నికల్ టీమ్ వాసు,కిరణ్,ప్రసాద్,శ్రావణ్,సందీప్,ముష్కంట్ల ప్రవీణ్, జాక్సన్ పలువురు జర్నలిస్టులు, నగర ప్రముఖులు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి మండలంలో "రైతు భరోసా" సర్వే ప్రారంభం

## - సాగేతర భూములను తనిఖీ చేసిన కూసుమంచి తహసీల్దార్ కరుణశ్రీ..

పాలేరు జనవరి 16( ప్రజా కలం న్యూస్)

భూమి సాగు చేసే రైతులకు పెట్టుబడి సహాయం అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా పథకంలో భాగంగా ప్రభుత్వాదేశాల మేరకు చేపట్టిన భూ సర్వే కార్యక్రమాన్ని గురువారం కూసుమంచి తహసిల్దార్ కరుణశ్రీ ప్రారంభించారు. మండలానికి నోడల్ అధికారిగా ఉన్న తహసీల్దార్ కరుణశ్రీ కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో సాగేతర భూములను సిబ్బంది, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి తనిఖీ చేశారు. గ్రామంలో రహదారి పక్కనే ఉన్న రైస్ మిల్, వెంచర్లు, సిమెంట్ పైప్ ల పరిశ్రమలు, జిన్నింగ్ మిల్, కోళ్ళ పామ్స్ తదితర భూములను తహసీల్దార్ , రెవెన్యూ, అగ్రికల్చర్, పంచాయతీ రాజ్ శాఖా ఉద్యోగులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ఆ భూములను పరిశీలించారు. భూముల యజమానులతో మాట్లాడారు. ఆన్ లైన్ లో సర్వే వివరాలను పరిశీలించారు. రెవెన్యూ గ్రామంలో ఉన్న భూములను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సర్వే చేయాలని, సర్వే పారదర్శకంగా చేయాలని ఉద్యోగులకు తహసీల్దార్ సూచించారు. కచ్చితంగా రైతులు సాగు చేస్తున్న భూమికి, ఈ ఏడాది సాగు చేయని భూములకు కూడా రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. గుట్టలు, వెంచర్లు,



పరిశ్రమలు కల్గిన భూములకు రైతు భరోసా ఇవ్వోద్దనే ఆలోచనతో ప్రభుత్వం గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో సర్వే చేయాలని ఆదేశించినట్లు తహసిల్దార్ కరుణశ్రీ తెలిపారు. అందుకే రెవెన్యూ, అగ్రికల్చర్, పంచాయతీ రాజ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కలిసి సర్వే చేయాలని సూచించారు. కచ్చితమైన క్షేత్ర స్థాయి సందర్శనతో కూడిన సర్వే చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అర్హత లేకుండా భూములకు రైతు భరోసా ఇవ్వోద్దని తెల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రవీందర్, పంచాయతీ కార్యదర్శి రాజేష్, సర్వేయర్ నందిలాల్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెంద్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, కొండా శ్రీనివాస్ రావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, బెజవాడ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రంలో వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలందించాలి

## నవాబు పేట్ మండలాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జనవరి 16(ప్రజాకలం ప్రతినిధి )

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వైద్యాధికారులను ఆదేశించారు.గురువారం నవాబ్ పేట్ మండల పర్యటనలో భాగంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేపడుతున్న పనులు,వట్టి మీనపల్లిలో ఇందిరమ్మ ఇండ్లు, పులుమామిడి పొలాల్లో రైతు భరోసా సర్వేలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ప్రసవాలు జరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రుల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నిధులను కేటాయించడం జరుగుతుందని ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు కూడా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేపడుతున్న మరమ్మత్తులను వారం రోజులలోపు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పనులు చేపట్టే క్రమంలో నాణ్యత లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆసుపత్రిలో లైట్లు, ఫ్యాన్లు సరిపడే విధంగా అమర్చుకోవాలని కలెక్టర్ వైద్యాధికారులకు సూచించారు.ఆసుపత్రి కిటికీలు,వెంటిలేటర్లకు దోమతెరల ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.అదేవిధంగా భవనం పైన చెత్తాచెదారం తో పాటు నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.జిల్లాలో 25 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధిపరిచేందుకు నిధులను కేటాయించడం జరిగిందని ఇందులో భాగంగానే నవాబ్ పేట్ ఆసుపత్రిని ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని 25 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అన్ని వసతులతో అభివృద్ధి పరచి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోనీ ఆపరేషన్ థియేటర్,ఇన్ పేషంట్ వార్డులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం వట్టిమీనపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే,రైతు భరోసా సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా ను అందించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.కలెక్టర్ పర్యటనలో భాగంగా వట్టిమీనపల్లి అంగన్వాడి పూర్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి సామ్ మామ్ పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పిల్లలకు అందిస్తున్న భోజనం వివరాలను అడిగి తెలుసుకుని బియ్యం నాణ్యతను పరిశీలించారు. అంగన్వాడికి సరఫరా చేస్తున్న బాలామృతం, బియ్యం తదితర వాటిని ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేయాలని అంగన్వాడి టీచర్ కు కలెక్టర్ సూచించారు.గ్రామాల్లో నిర్వహిస్తున్న అంగన్వాడి పూర్వ ప్రాథమిక పాఠశాలలను ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు విధిగా పర్యటించి తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ ఆకస్మిక పర్యటనలో భాగంగా ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ వెంకటరవణ, తహసిల్దార్ జయరాం, ఎంపీడీవో అనురాధ,పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ రోహిత్,మండల సుపర్డెంట్ అజయ్ కుమార్, పుల్ మామిడి పంచాయతీ కార్యదర్శి నితిన్,మీనపల్లి పంచాయతీ కార్యదర్శి గీత,తదితరులు పాల్గొన్నారు.

## టీవీ ఛాంపియన్ సృష్టికర్త.. కేంద్రం మెచ్చిన వైద్యుడు

# డా. వరికూటి సుబ్బారావు పుట్టిన రోజు శుభాకాంక్షలు

మధిర జనవరి 16( ప్రజా కలం న్యూస్) ఖమ్మం జిల్లా మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది ఆఫీస్ కృషి ఉంటే మనుషులు రుషులౌతారు.మహా పురుషులౌతారు.తరతరాలకు తరగని వెలుగౌతారు. ఇలవేలుపులౌతారు. అని ప్రముఖ సినీకవి వేటూరి కలం నుండి జాలువారిన సువర్ణాక్షరాల్లోని ప్రతీ అక్షరం ఆయన నిరుపమాన సేవకు గుర్తుగా మనకు కనిపిస్తుంది. ఆయన నాడి పడితే చాలు రోగి కండ్లల్లో ఒక నమ్మకం కదలాడుతుంది. అంతెందుకు ఆయన గురించి ఆయన పుట్టిన రోజు సందర్భంగా నేడు ఒకే ఒక్క మాటలో ఆ డాక్టర్ గురించి చెప్పాలను కుంటున్నా. అవును ఆధునిక వైద్యంలో ఆయన చేసిన అద్భుతమైన ఆలోచనకు అనేక అవార్డులు, రివార్డులు ఆయనను వెతుక్కుంటూ వచ్చాయి. ఏకంగా కేంద్ర ప్రభుత్వమే అన్ని రాష్ట్రాల్లో ఆయన ఆలోచనను అమలు చేస్తోందంటే అంతకన్నా ఇంకేం కావాలి. అందుకే ఆయన కేంద్రం మెచ్చిన వైద్యుడు. ప్రభుత్వ వైద్యాధికారిగా మండల స్థాయి నుండి జిల్లా టీబీ నివారణ అధికారిగా, కోవిడ్ కష్టకాలంలో జిల్లా ప్రత్యేకాధికారిగా, ఇటీవల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డీఎంహెచ్ఓ గా బాధ్యతలు నిర్వర్తించినా.తాను ఏ బాధ్యతల్లో ఉన్నా ఆ పదవికి వన్నెలు అద్దే నేర్పరితనం, అంకితభావం. నిబద్ధ



# వివాదంలో అబ్బూరి సర్కిల్

## సర్కిల్ అబ్బూరి పేరు తొలగించాలని అధికారులు ఆదేశం

## సమయం ఇవ్వాలని కోరిన బంధువులు

## ఒక రోజు సమయం ఇచ్చిన అధికారులు



మధిర జనవరి 16( ప్రజాకలం న్యూస్) మధిర మండలంలోని ఆత్కూరు సర్కిల్ కు గ్రామ మాజీ సర్పంచ్ స్వర్గీయ అబ్బూరి రామకృష్ణ జ్ఞాపకార్థంగా అబ్బూరి సర్కిల్ అని నామకరణం చేశారు. ప్రభుత్వం నుండి అనుమతి తీసుకోకుండా ఆత్కూర్ సర్కిల్ కి అబ్బూరి సర్కిల్ అనే పేరు పెట్టారనీ కాంగ్రెస్ నాయకులు అధికారులకు ఫిర్యాదు చేశారు.దీంతో మధిర రెవెన్యూ అధికారి రాంబాబు ఆత్కూరు వెళ్లి అబ్బూరి సర్కిల్ పేరును తొలగించేందుకు సిద్ధమయ్యారు.దీంతో అబ్బూరి రామకృష్ణ సతీమణి మాజీ సర్పంచ్ సంధ్య రాణి అధికారులతో మాట్లాడి ఒకరోజు సమయం ఇస్తే తామే స్వచ్ఛందంగా తొలగిస్తామని చెప్పటంతో అధికారులు వెను తిరిగి వచ్చారు.ఆత్కూర్ గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ నుండి ఏకగ్రీవంగా అబ్బూరి రామకృష్ణ సతీమణి అబ్బూరి సంధ్యారాణి ఎన్నిక అయ్యారు.ఆ తర్వాత కొంతకాలానికి ఆమె బిఆర్ఎస్ పార్టీలో చేరారు.రెండేళ్ల క్రితం రామకృష్ణ మృతి చెందడంతో ఆయన పేరుతో గ్రామంలో ఉన్న ఆత్కూర్ సర్కిల్ కి అబ్బూరి సర్కిల్ అని నామకరణం చేశారు.ఆనాడు అబ్బూరి కుటుంబం అధికార పార్టీలో ఉండటంతో పాటు,సర్పంచిగా రామకృష్ణ సతీమణి ఉండటంతో అధికారులు ఎవరూ అభ్యంతరం చెప్పలేదు.ఆ తర్వాత ప్రభుత్వం మారటం,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆత్కూర్ సర్కిల్ కి అబ్బూరి పేరును తొలగించాలని మరోసారి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి ఫిర్యాదు చేశారు.ఈ విషయం తెలుసుకున్న అబ్బూరి కుటుంబ సభ్యులు కోర్టుకెళ్లి స్టే తెచ్చుకున్నారు. స్టే కాలపరిమితి అయిపోవడంతో బుధవారం పోలీస్ బందోబస్తుతో తహసిల్దార్ రాంబాబు సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన అబ్బూరి పేరును తొలగించేందుకు వెళ్లారు.తామే తీసివేస్తామని కుటుంబ సభ్యులు అధికారులను కోరగా, ఉన్నతాధికారుల సూచనల మేరకు ఒకరోజు సమయం ఇచ్చినట్లు తహశిల్దార్ రాంబాబు తెలిపారు.

## మరుపురాని మచ్చలేని మనిషి కీ"శే"

# యడారి సీతారాములు ( సీతయ్య)

## భద్రాచలం లో ఒకే విద్యాసంస్థ లో 50 సంవత్సరాల మహా ప్రస్థానం

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం జనవరి 16

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,భద్రాచలంలో గత 75 సంవత్సరాలుగా భద్రాచల పరిసర ప్రాంతవాసులకు అందరికీ పరిచయస్తులుగా పేరుగాంచిన యడారి సీతారాములు (సీతయ్య) భద్రాచలం తాత గుడి సెంటర్ నందు నివసిస్తూ భద్రాచల స్థానిక ఓ ప్రైవేటు విద్యాసంస్థలైన లిటిల్ ఫ్లవర్స్ లో ఒక మూల స్తంభంగా( పిల్లర్), యాజమాన్యానికి ఒక వ్యక్తిగత సహాయకుడిగా, మరియు బోధనేతర సిబ్బంది గా మొత్తంగా 60 సంవత్సరాలు పైబడిగా పని చేస్తూ కొన్ని వేలమంది విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల ఆశీర్వాద బలంతో అనేక మన్ననలను పొంది, యాజమాన్యం పట్ల చిత్తశుద్ధితో విద్యాసంస్థలు పెట్టినప్పటి నుండి ఈరోజు వరకు 50 సంవత్సర సుదీర్ఘ ప్రయాణంలో నీతికి నిజాయితీకి మారుపేరుగా




మచ్చలేని మనిషిగా అందరికీ సహాయం చేసే వ్యక్తిగా చరిత్రలో గుర్తింపు పొందిన ఏకైక వ్యక్తి. యాజమాన్యానికి కీర్తిశేషులు మాగంటి సూర్యం కి విద్యాసంస్థలు లేనప్పటి నుండి వారి వద్ద పనిచేస్తూ ఇప్పటివరకు కూడా వారినే నమ్ముకుని ది 13.12.2024 తనువు చాలించిన కీ.శే. యడారి సీతారాములు (సీతయ్య) ఒకె విద్యాసంస్థలో మూడు తరాలుగా పనిచేస్తూ భద్రాచలంలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు పొందిన వ్యక్తి, ఒకె విద్యాసంస్థలో 50 సంవత్సరాలుగా పనిచేయడం అనేది మామూలు విషయం కాదని ఈ విషయంలో ఆయన చరిత్ర తిరిగి రాయగలిగేవాడు లేడని ఆయన మరణం విద్యాసంస్థల యాజమాన్యానికి, వారి కుటుంబ సభ్యులకు తీరని లోటు అని ఆయనపై ప్రేమతో అభిమానంతో కన్నీటి పర్యంతమై అంటున్న విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, భద్రాచల అభిమానులు, పురప్రముఖులు మరియు మండల ప్రజలు.

# కోకాపేట్ లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న పట్టించుకోరా



నిబంధనలకు విరుద్ధంగా భారీ అక్రమ నిర్మాణం

## అక్రమ నిర్మాణాలు జరుగుతున్న మున్సిపల్ అధికారులకు కనిపించచదా

## 250 గజాల్లోనే సెల్లార్ బహుల అంతస్తులు నిర్మాణం ఎలా

## అక్రమ నిర్మాణాలకు అడ్డాగా కోకాపేట్

## అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు చేపట్టాలి

రాజేంద్రనగర్ జనవరి 15,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట మండలం నార్సింగ్ మున్సిపాలిటీ కోకాపేట గ్రామంలో అక్రమ నిర్మాణాలకు అడ్డాగా కోకాపేట్ మారింది. ఎక్కడ చూసినా భారీగా అక్రమ బహుళ అంతస్తులు నిర్మిస్తున్నారని ఇంత జరుగుతున్న నార్సింగ్ మున్సిపాలిటీ అధికారులకు టిపిఓకు కనిపించడం లేదా అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కోకాపేట ప్రధాన రహదారి ఎక్కడ చూసినా భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఇంత జరుగుతున్న మున్సిపాలిటీ కమిషనర్ అధికారులు మౌనం వహించడం పట్ల పలు అనుమానాలు కలుగుతున్నాయని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అక్రమంగా బహుళ అంతస్తులు నిర్మాణాలు జరుగుతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోరా.. " ఇంత జరుగుతున్న నార్సింగ్ మున్సిపాలిటీ కమిషనర్ అధికారులకు,కనిపించడం లేదా అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. 250 గజాల్లోనే సెల్లార్ బహుల అంతస్తులు నిర్మాణం ఎలా జరుగుతున్నాయి తక్షణమే అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.నిబంధనలకు విరుద్ధంగా భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా బహుళ అంతస్తులు 5,7,8 పది అంతస్తుల వరకు భారీ అక్రమ నిర్మాణాలు జరుగుతున్న నార్సింగ్ మున్సిపల్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే నార్సింగ్ మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# 250 గజాలాల్లో భారీ ఎత్తున సెల్లార్ భావన నిర్మాణం



## కోకాపేట అక్రమాలు జరుగుతున్న పట్టించుకోని మున్సిపల్ అధికారులు

## అక్రమ నిర్మాణాలను పట్టించుకునే తీరిక మున్సిపల్ అధికారులకు లేదా

## యేదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ఎవరూ పట్టించుకోరా...

## ఇకనైనా అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకుంటారా...

రాజేంద్రనగర్, గండిపేట, జనవరి 16, (ప్రజాకలం)

**అక్రమ నిర్మాణాలకు అడ్డుగా కోకాపేట**

రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం నార్సింగ్ మున్సిపల్ కోకాపేట గ్రామంలోని 250 గజాలలో భారీ ఎత్తున ఎలాంటి అనుమతులు లేకుండా బిల్డింగ్ సెల్లార్ నిర్మాణం జరుగుతున్న మున్సిపల్ అధికారులు, టిపిఓ పట్టించుకోకపోవడం అట్ల పలు అనుమానాలు వ్యక్తవ-వుతున్నాయని స్థానిక ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. భారీ ఎత్తున సెల్లార్ తవ్వి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న మున్సిపల్ అధికారులు కమిషనర్ అటువైపు కన్నెత్తి చూడకపోవడం పట్ల స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోకాపేట గ్రామంలో అక్రమాలకు అడ్డగా తయారైందని ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని తక్షణమే మున్సిపల్ కమిషనర్ టిపిఓ స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. 250 గజాలాల్లో భారీ ఎత్తున సెల్లార్ భావన నిర్మాణంతో భవిష్యత్తులో పెను ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఇలాంటి అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు పట్టించుకునే తీరిక లేదా అని ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకుంటారా అని స్థానిక ప్రజల ప్రశ్నిస్తున్నారు.

# తెలంగాణకు పెట్టుబడులే లక్ష్యంగా రేవంత్ టూర్

## సి ఏం దావోస్ పర్యటనలో స్కిల్ యూనివర్శిటీపై చర్చ

## కాంగ్రెస్ సర్కార్ కు వ్యక్తిగత కక్ష్యలు ఉండవు

## ఈ- ఫార్ములా కేసులో పార్టీ జోక్యం ఉండదు

## మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి





మహేశ్వరం, జనవరి 16, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.ఫోర్త్ సిటీలో ఏర్పాటు కానున్న స్కిల్ యూనివర్శిటీ సహా పెట్టుబడుల ఒప్పందాలు కుదుర్చుకునేందుకు ఇవాళ్టి నుంచి ఈనెల 23 వరకు సీఎం రేవంత్ రెడ్డి గారి బృందం సింగపూర్, దావోస్ (స్విట్జర్లాండ్) పర్యటన కొనసాగుతుందని కే ఎల్ ఆర్ అన్నారు. దేశ ప్రయోజనాలు, సమైక్యత, సమానత్వం పెంపొందేలా ఏఐసీసీ కార్యాలయం ఢిల్లీలో నిర్మించామని కిచ్చెన్నగారు హర్షం వ్యక్తం చేశారు.మాజీమంత్రి కేటీఆర్ విషయంలో ఈ- ఫార్ములా కేసు చట్టపరిధిలో విచారణ జరుగుతుందన్నారు. ఇందులో కాంగ్రెస్ జోక్యం చేసుకోబోదని కే ఎల్ ఆర్ స్పష్టం చేశారు. ఇప్పటికే హైకోర్టు, సుప్రీంకోర్టులు మొట్టికాయలు వేసిన విషయాన్ని ఆపార్టీ నేతలు, కార్యకర్తలు గుర్తించాలని సూచించారు.బి ఆర్ ఎస్ 10 ఏళ్ల ఏలుబడిలో అభివృద్ధి కంటే అవినీతే ఎక్కువ జరిగిందని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మండిపడ్డారు. మహేశ్వరం నియోజకవర్గంలో రోడ్లు, అభివృద్ధి, ఫోర్త్ సిటీ నిర్మాణానికి కావాల్సిన నిధులను పార్టీలు, విపక్ష నాయకులపై వివక్షత చూపకుండా సీఎం రేవంత్ రెడ్డి గారు కేటాయిస్తున్నారని కేఎల్ఆర్ స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని కలిసిన ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్

శంషాబాద్, జనవరి 16, (ప్రజా కలం)

శంషాబాద్ మండల పరిధిలో లోని పెద్దగోల్కొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనేగౌని శ్రీకాంత్ గౌడ్ వారి కుటుంబ సభ్యులతో గురువారం రోజు ఉదయం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను మైలార్ దేవ్ పల్లి లోని ఆయన నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానం చేసి పుష్పగుచ్చం అందజేసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ పెద్దగోల్కొండ గ్రామానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్డు కొరకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కోరారు. ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ స్పందిస్తూ తప్పకుండా గ్రామానికి నిధులు కేటాయిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ప్రత్యేక నిధులు కేటాయిస్తాని హామీ ఇచ్చినందుకు ఆనేగౌనీ శ్రీకాంత్ గౌడ్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనేగౌని శ్రీధర్ గౌడ్, డి.బిక్షపతి,శ్రీనివాస్,అరుణ్ గౌడ్,నజీర్ ఖాన్,రాజేందర్,ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 19న కార్మిక కర్షక దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

## రైతు సంఘం జిల్లా కార్యదర్శి మధుసూదన్ రెడ్డి

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జగన్

## సీఐటీయూ జిల్లా కార్యదర్శి చంద్రమోహన్



మహేశ్వరం, జనవరి 16, (ప్రజా కలం)

కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలు వ్యతిరేకి స్తు ఈనెల 19న జరిగే గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని కందుకూరు మండల కేంద్రంలో ఏఐఏడబ్ల్యూయూ,ఏఐకేఎస్ సీఐటీయూ ప్రజా సంఘాల అధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జగన్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ గార్లు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నూతన వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చి కార్పోరేట్ శక్తులకు అప్పచెప్పడం కోసం పూనుకుంటే ఢిల్లీ సరిహద్దుల్లో 12 నెలలపాటు రైతాంగం పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు చేయడం 750 మంది రైతులు చనీపోయిన మొక్కవోని పోరాటంతో ప్రభుత్వం దిగివచ్చి తాత్కాలికంగా వాయిదా వేశారు. కానీ ప్రమాదం పొంచి వుంది. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఎరువుల ధరలు విపరీతంగా పెంచి రైతుల నడ్డివిరు-స్తుంది. ఉపాధి హామీ చట్టం తీసి వేయడం కోసం చట్టంలో అనేక మార్పులు తెచ్చింది ఈ మార్పుల వలన లక్షలాది మంది కూలీలు ఇప్పటికి పనికిపోవడం లేదు. రాబోయే రోజుల్లో కూలీలు పనికి రావడం లేదని మొత్తం చట్టన్నే తీసివేసే ప్రయత్నం చేస్తున్నది బిజెపి. పోరాడి సాధించిన కార్మిక చట్టాలను 4 లేబర్ కొర్డులగా మార్చి కార్మికులకు వున్న హక్కులను హరిస్తుంది బీజేపీ ప్రభుత్వం. పేదలకు ఇచ్చిన వాగ్దానాలను అమలుచేయడంలో పూర్తిగా విఫలం అయ్యింది. పేదలపైనా మోయలేని భారాలు వేసి వారి బ్రతుకులతో చెలగాటం ఆడుతున్నారు. కాబట్టి బీజేపీ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు పైన ఈ నెల 19న జరిగే గ్రామీణ బంద్లో అన్నిరకాల ప్రజలు కార్మికులు రైతులు కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఈ సంధర్భంగా పిలుపు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య, జిల్లా శ్రామిక మహిళా కన్వీనర్ కవిత, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బుట్టి బాలరాజ్, శేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బుడ్డీరపు శీను, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అంకగళ్ల కుమార్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు తావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నూతన అధ్యక్షులను సన్మానించిన మహేశ్వరం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్



మహేశ్వరం, జనవరి 16, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం మీర్ పెట్ కార్పొరేషన్ బిజెపి నూతన అధ్యక్షులుగా మీర్పెట్ 1 పసునూరి బిక్షపతి చారి మీర్ పెట్ 2 తులసి ముఖేష్ ముదిరాజ్ నియమితులైన సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి మరియు రాష్ట్ర నాయకులు అందెల శ్రీరాములు యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి మిఠాయి తినిపించి ధన్యవాదాలు తెలియచేయడం జరిగింది. శ్రీరాములు యాదవ్ నూతన అధ్యక్షులకు శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయ జేసి మీర్పేట్ కార్పొరేషన్ లో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బిజెపి అధికార పిటన్ని దక్కించుకోవాలని ఆ విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ప్రజలకు ఇప్పుడు అందుబాటులో ఉండి ప్రభుత్వ పతకలు అర్హులైన ప్రజలకు అందేలా చూడాలని అందని యెడల మరియు ప్రభుత్వం హామీ ఇచ్చిన పథకాలన్నీ అమలు చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని బిజెపి సీనియర్ నాయకుల సలహాలు తీసుకుంటూ బిజెపి కార్యకర్తలను ఎల్లప్పుడూ ఉత్తేజపరుస్తూ ముందుకు సాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కీసర హరినాథ్ రెడ్డి, కీసర జమున కృష్ణారెడ్డి, ఏ బీమ్ రాజ్, శ్యామ్ సుందర్, తులసి వెంకటేష్, కాశీరం యాదవ్, జగన్ ముదిరాజ్, కార్తీక్ సాగర్, రుద్ర వెంకటేష్, పాలెం నరేందర్ గౌడ్, శ్రీనివాస్ చారి,కృష్ణమా చారి, స్వర్ణ చారి, ప్రభాకర్ చారి,బ్రహ్మ చారి, రమేష్, చందు, గోపాల్, సత్తయ్య, మారుతి, భాస్కర్ చారి, అనిల్, జైపాల్ రెడ్డి, రాము చారి,బిజెపి నాయకులు కార్యకర్తలు బిజెపి అభిమానులు పాల్గొన్నారు.



# కొలికపూడి సంగతేంటీ..

విజయవాడ : తెలుగుదేశం పార్టీ అత్యంత క్రమశిక్షణ కలిగిన పార్టీ. ప్రాంతీయపార్టీ కావడంతో అధినేత ఆగ్రహానికి గురి కాకూడదని ఎవరైనా భావిస్తారు. కానీ ఈ టర్మ్ లో మాత్రం ఎమ్మెల్యేలు మాత్రం నోరు జారిపోతున్నారు. తాడిపత్రిలో షాడో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్న జేసీ ప్రభాకర్ రెడ్డి ప్రతి రోజూ ఏదో ఒక వివాదాస్పద వ్యాఖ్యలు చేసి కూటమి పార్టీలకు తలనొప్పిగా తయారయ్యారు. మూడు పార్టీల్లోనూ ఇబ్బందికరమైన పరిస్థితులను ఎమ్మెల్యేలు సృష్టిస్తున్నారు. కానీ అధినాయకత్వం ఏ చర్యలు తీసుకోలేకపోతుంది. ఆదోని బీజేపీ ఎమ్మెల్యే పార్ధసారధి ఆ పార్టీ లైన్ కు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. జనసేనలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానానాజీ ఏదో ఒక వివాదంలో చిక్కుకుంటున్నారు. ఇక టీడీపీలో కృష్ణాజిల్లాలోని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు కూడా అంతే. ఆయనను కట్టడిచేయడం ఎవరి వల్ల కావడం లేదు. తొలిసారి గెలిచిన కొలికపూడి శ్రీనివాసరావు సొంత పార్టీ నేతలను ఇబ్బంది పెడుతున్నారు. అమరావతి రాజధాని ఉద్యమంలో పాల్గొని చంద్రబాబుకు దగ్గరై కొలికపూడి శ్రీనివాసరావు తిరువూరు టిక్కెట్‌ను సంపాదించారు. చివరకు సీనియర్ నేతలు జవహర్‌ను కూడా పక్కన పెట్టి కొలికపూడికి చంద్రబాబు టిక్కెట్ ఇచ్చారు. కొలికపూడి శ్రీనివాసరావు ఎమ్మెల్యే అయిన వెంటనే తన వైఖరిని పూర్తిగా మార్చారు. సొంతపార్టీ నేతలనే వేధింపులకు గురిచేస్తున్నారన్న ఆరోపణలు వచ్చాయి. తిరువూరు నియోజకవర్గంలో ఒక ఇంటిని కూల్చివేయడానికి తానే కుర్చీ వేసుకుని కూల్చేందుకు చేసిన ప్రయత్నం కూడా విమర్శలకు దారి తీసింది. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొలికపూడి శ్రీనివాసరావును పిలిచి క్లాస్ పీకినట్లు వార్తలు వచ్చాయి. ఇక ఇటీవల కొలికపూడి కమ్మ సామాజికవర్గం నేతలపై చేసిన వ్యాఖ్యలు పెద్దదుమారమే రేపాయి. తిరువూరులో తక్కువ శాతం ఉన్న కమ్మ సామాజికవర్గం నేతల ఆధిపత్యం ఏంటని ఆయన బహిరంగంగానే ప్రశ్నించారు. అన్నిపదవులు, ప్రధానమైనవన్నీ కమ్మవారికే కావాలంటే ఎలా? అని ప్రశ్నించారు. టీడీపీ గెలుపునకు కారణమైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు పదవులు ఎలా వస్తాయని, కమ్మోళ్లను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని కూడా ఆయన గట్టిగా కృష్ణా జిల్లాలో ప్రశ్నించడంతో ఆయన వైఖరిపై తెలుగుదేశంపార్టీ అధినాయకత్వం గుర్రుగా ఉంది. కొలికపూడి వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ విషయాన్ని తిరువూరులోని ముఖ్య నేతలతో పాటు కమ్మ సామాజికవర్గం నేతలు కూడా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. లోకేష్ కూడా ఆయన వైఖరిని తప్పుపట్టినట్లు చెబుతున్నారు. తాజాగా తిరువూరు నియోజకవర్గంలోని గొపాలపురంలో ఒక రహదారికి సంబంధించి ఇరువర్గాల మధ్య జరిగిన గొడవలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తలదూర్చారు. వారిలో ఒక వర్గానికి అండగా నిలబడ్డారు. అయితే ఎమ్మెల్యే కొలికపూడి తమను కొట్టి అవమానపర్చారంటూ భూక్యా చంటి పురుగు మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించారు. వైసీపీ వార్డు సభ్యురాలిగా ఉన్న భూక్యాచంటిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇద్దరు అన్నదమ్ముల మధ్య జరిగిన గొడవలో ఎమ్మెల్యే తలదూర్చి పార్టీకి తలనొప్పిగా మారారంటున్నారు. అయితే భూక్యాచంటికి ప్రమాదం తప్పిందని వైద్యులు చెప్పారు. దీనిపై కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఫిర్యాదు అందింది. ఈ వివాదానికి సంబంధించి కొలికపూడి నుంచి వివరణ తీసుకోవాలని చంద్రబాబు పార్టీనేతలను ఆదేశించారు. మొత్తం మీద ఎమ్మెల్యే కొలికపూడి పార్టీకి తలనొప్పిగా తయారయ్యారు. ఆయనకు ఎన్నిసార్లు చెప్పినా ఆగేట్లు లేదని, ఆయనను వదిలించుకోవడమే మేలన్న అభిప్రాయం పార్టీ అధినాయకత్వంలో మొదలయిందంటున్నారు.

# మోడీ స్కూల్లో టీడీపీ

విశాఖపట్టణం : ఇటీవల విశాఖపట్నంలో జరిగిన సభలో మోదీని ఉద్దేశించి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు నిజమేననిపిస్తుంది. మీ స్కూల్.. నా స్కూల్ ఒకటేనని చంద్రబాబు అన్నది అభివృద్ధి.. విజన్ గురించి. అయితే ప్రత్యర్థిని కట్టడి చేయడానికి దూరం చేయడంలో కూడా ఇద్దరి స్కూలు ఒకటే. మోదీ మంత్రాంగంతోనే నేడు అనేక రాష్ట్రాల్లో కమలం పార్టీ జెండా ఎగురగలిగింది. ఏ ఎన్నిక జరిగినా అది బీజేపీ ఖాతాలో పడటం సర్వసాధారణమయింది. జనాలకు కూడా ఇది పెద్దగా ఆశ్చర్య పోవాల్సిన పనిలేకుండా పోయింది. ఎందుకంటే ముందుగానే బీజేపీ విజయాన్ని అంచనా వేసుకుంటున్నారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అదే సిలబస్ ను పాటిస్తున్నట్లే కనిపిస్తుంది. ప్రత్యర్థులు బలంగా ఉన్న చోట వీక్ చేయడం లక్ష్యం పెట్టుకున్నట్లు కనిపిస్తుంది. పైకి ఎవరికీ ఇది అర్థం కాకపోయినా లోతుగా అధ్యయనం చేసే రాజకీయ విశ్లేషకులకు మాత్రం ఇది సులువుగానే అర్థమవుతుంది. ఎన్నికలు ఎప్పుడు జరిగినా తిరిగి కూటమి అధికారంలోకి రావాలన్నది చంద్రబాబు ఆలోచన. అందుకు మూడు పార్టీలూ కలసి పోటీ చేస్తాయి. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ లో జగన్ బలమైన శత్రువు. జగన్ ను అంత తేలిగ్గా చంద్రబాబు అంచనా వేయరు. ఎందుకంటే 2024 ఎన్నికల్లోనూ జగన్ ఒంటరిగా పోటీ చేసి 40 శాతం ఓట్లు తెచ్చుకున్నారంటే ఆషామాషీ కాదన్న సంగతి నలభై ఐదేళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబుకు తెలియంది కాదు. ఐదు శాతం ఓట్లు పెరిగినా సీట్లు గల్లంతవుతాయి. అందుకే జగన్ కు బలమైన ప్రాంతాల్లో చంద్రబాబు ఫోకస్ పెట్టినట్లు సమాచారం. ఇందుకోసం ప్రత్యేక స్ట్రాటజీలతో చంద్రబాబు వెళుతున్నట్లే కనిపిస్తుంది. ఒకవైపు పాలనను గాడిలో పెడుతూనే మరొక వైపు జగన్ ను మరింత బలహీనం చేసే ప్రయత్నంలో చంద్రబాబు నిరంతరం స్కెచ్ వేస్తుంటారన్నది కాదనలేని వాస్తవం. అందులో భాగంగానే పవన్ కల్యాణ్ ను ప్రయోగించినట్లు సమాచారం. జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు యువతలోనూ, సామాజికవర్గంలోనూ బలమైన పట్టుంది. రాయలసీమలో జగన్ బలం తక్కువేమీ కాదు. అక్కడ రెడ్డి సామాజికవర్గం ఎక్కువ కావడంతో పాటు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అభిమానంతో పాటు టీడీపీ వ్యతిరేక ఓట్ల శాతం ఒకింత ఎక్కువగానే ఉన్నాయి. కానీ గత ఎన్నికల్లో ఎప్పుడూ లేని విధంగా రాయలసీమలోనూ కూటమి అత్యధిక స్థానాల్లో విజయం సాధించడానికి పవన్ కల్యాణ్ కూడా ఒక కారణమని ఆయన నమ్ముతున్నారు. అందుకే జగన్ సొంత జిల్లా అయిన కడపలోనే కేవలం వైసీపీని మూడు సీట్లకే పరిమితం చేయగలిగామన్నా, ఎన్నడూ గెలవని సీట్లను గెలుచుకున్నా, సుదీర్ఘకాలం తర్వాత నియోజకవర్గాలను సొంతం చేసుకున్నా అందులో పవన్ కల్యాణ్ పాత్ర ఎక్కువగా ఉందని చంద్రబాబు విశ్వసిస్తున్నారు. బలిజ సామాజికవర్గం ఓట్లను... అందుకే రాయలసీమపై పవన్ కల్యాణ్ ను చంద్రబాబు ప్రయోగించినట్లే కనపడుతుంది. పవన్ కల్యాణ్ పర్యటించకున్నా ఉభయ గోదావరి జిల్లాల్లో కూటమి బలంగా ఉంటుంది. ఇక కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలలో తెలుగుదేశం పార్టీ పట్టు సడలదు. ఇక రాయలసీమలో దాదాపు యాభై రెండు నియోజకవర్గాల్లో అత్యధిక స్థానాలను సొంతం చేసుకోవాలంటే అంత సులువు కాదు. జగన్ ను దెబ్బకొట్టాలంటే అక్కడ ఉన్న మరో బలమైన సామాజికవర్గం బలిజలను తమవైపునకు తిప్పుకోవాలి. అందుకే పవన్ కల్యాణ్ తరచూ కడప, కర్నూలు జిల్లాల్లో పర్యటిస్తున్నారని చెబుతున్నారు. చంద్రబాబు సూచనల మేరకే పవన్ కల్యాణ్ సీమ జిల్లాల్లో పర్యటనలు చేస్తున్నారని సమాచారం. కడపలో కూడా క్యాంప్ కార్యాలయం ప్రారంభిస్తానని పవన్ కల్యాణ్ చేసిన ప్రకటన వెనక కూడా ఇదే ప్రధాన కారణం అని అంటున్నారు.

# క్యూ ఆర్ కోడ్‌లో రేషన్ కార్డులు

కర్నూలు : ఏపీలో త్వరలోనే నూతన రేషన్ కార్డులు అందుబాటులోకి రానున్నాయి. నవ దంపతులకు కొత్త కార్డులు జారీ చేయనుండగా, పేర్ల మార్పు చేర్పులకు అవకాశం కల్పిస్తూ ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు రాజకీయ పార్టీల రంగులతో ఇచ్చిన రేషన్ కార్డులకు చరమగీతం పాడడంతో పాటు అత్యాధునిక కార్డులను అందించేందుకు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ సన్నాహాలు ప్రారంభించారు.ఆరునెలల పాలనా కాలంలో క్రమంగా అధికార యంత్రాంగాన్ని గాడిన పెడుతూ వస్తున్న కూటమి ప్రభుత్వం.. క్రమంగా ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ వస్తోంది. అందులో భాగంగా పౌర సరఫరాల శాఖలోని అవినీతిపై పెద్ద ఎత్తున దాడులు చేస్తూ.. అక్రమార్కుల ఆట కట్టించింది. ఇక ఇప్పుడు.. నూతన లబ్ధిదారుల ఎంపిక, వారికి జారీ చేయనున్న కార్డుల విషయమై కీలక నిర్ణయం తీసుకుంది. గత కొన్ని నెలలుగా రాష్ట్రంలో రేషన్ కార్డుల జారీ ఆగిపోగా.. అనేక మంది లబ్దిదారులకు కార్డులు జారీ కాలేదు. అలాంటి వారందరికీ ఇప్పుడు.. సరికొత్త కార్డులు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది.కొత్తగా పెళ్లైన దంపతులకు, రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్ల మార్పులు, చేర్పులకూ అవకాశం కల్పించనున్నారు. ఇందు కోసం.. ప్రత్యేకంగా.. ఆన్ లైన్ పోర్టల్ ప్రారంభించనున్నారు. అందుబాటులోని సాంకేతికతను వినియోగించుకుని.. ఇకపై రేషన్ కార్డుల్ని క్రెడిట్ కార్డుల తరహాలో క్యూఆర్ కోడ్ లతో జారీ చేయనున్నారు. ఇందుకోసం ఇప్పటికే.. సన్నాహాలు కూడా పూర్తయ్యాయి. ఈ నెల చివర్లో కానీ, వచ్చే నెల ప్రారంభంలో కానీ.. రాష్ట్ర వ్యాప్తంగా కార్డుల్ని జారీ ప్రక్రియ మొదలు పెట్టనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.కార్డులపై క్యూఆర్ కోడ్ ఉండనుండగా.. అందులో కుటుంబ సభ్యులకు సంబంధించిన వివరాలు ఉండనున్నాయి. రేషన్ పంపిణీ సమయంలో ఆ కోడ్ ను స్కాన్ చేస్తే పూర్తి వివరాలు తెలిసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. ఈ ప్రతిపాదనకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపితే.. వెంటనే కార్డుల జారీ ప్రక్రియను ప్రారంభించనున్నారు. ప్రస్తుతం.. అధికార యంత్రాగం, ప్రభుత్వం వివిధ పనుల్లో బిజీబిజీగా గడుపుతోంది. తీరికలేని హడావిడిలో ఉండడంతోనే.. కార్డుల ఆమోదం, జారీ ప్రక్రియ ఆలస్యం అవుతుందని అధికారులు చెబుతున్నారు.ప్రభుత్వం హయంలో కొత్తగా పెళ్లైన వాళ్లకు వెనువెంటనే రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించారు. కానీ.. కొన్ని నెలలకే ఆ విధానాన్ని పక్కన పెట్టేశారు. ఆరునెలలకు ఓ సారి మాత్రమే కొత్త కార్డులు జారీ చేస్తామని ప్రకటించారు. దాంతో.. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా మంజూరు చేయాల్సిన కొత్త కార్డులు చాలానే మిగిలిపోయాయి. ఈసారి వాటిని జారీ చేయడంతో పాటు వెనువెంటనే నూతన దంపతులకు కార్డులు మంజూరు చేసే అవకాశాన్ని కల్పించనున్నట్లు సమాచారంరాష్ట్రంలోని చాలా రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు తప్పుల తడకగా మారాయి. దాంతో.. అనేక పథకాల లబ్ధిదారులు నష్టపోతున్నారు. పేర్లు తేడాగా ఉంటున్న కారణంగా చాలా పథకాలకు అనుసంధానించేందుకు వీలు కావడం లేదు. పైగా..ఆన్ లైన్ విధానాన్ని సైతం ఆపేయడంతో.. ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి. ఈ సమస్యలన్నింటినీ ఈ సారి నూతన కార్డుల జారీ సమయంలో పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1.48 కోట్ల రేషన్ కార్డులు ఉండగా.. 3.36 లక్షల రేషన్ కార్డు సమస్యలు పెండింగ్ లో ఉన్నట్లు అధికారిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. వీటిలో.. 70 వేలకు పైగా నవదంపతుల నుంచి అందిన దరఖాస్తులుగా చెబుతున్నారు.

కార్డుల్లో విభజన కోసం 46 వేలకు పైగా, కొత్త సభ్యుల చేరికలకు 2 లక్షల 13 వేలు, సభ్యులను తొలగించేందుకు 36 వేలు, అడ్రస్ మార్పుల కోసం 9 వేలకు పైగా దరఖాస్తులు అందగా.. రేషన్ కార్డుల్ని సరెండర్ చేసేందుకు 685 మంది సిద్ధంగా ఉన్నట్లు అధికారిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇలా.. అన్ని రకాలుగా చూస్తే మరో 2 లక్షల రేషన్ కార్డులు ఇవ్వాల్సి వస్తుందని అధికారుల అంచనా. దాంతో.. రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 1.50 కోట్లకు చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# ఈజీ మనీ కోసం పరకామణిలో చోరి

తిరుమల : కలియుగ దైవం శ్రీవేకంటేశ్వరస్వామి కొలువుదీరిన క్షేత్రం తిరుమల. ప్రపంచంలో ఎక్కువ మంది భక్తులు దర్శించుకునే ? త్రం కూడా తిరుమలే. ఇక ఆ ఏడుకొండలవాడు ప్రపంచంలోరె రెండో అత్యంత సంపన్నుడు. నిత్యం కోట్ల రూపాయల ఆదాయం స్వామివారికి వస్తుంది. ఇక ఆయన దర్శనం కోసం లక్షల మంది నిత్యం వస్తుంటారు. కోరిన కోరికలు తీర్చే కొండంత దేవుడిగా కొలిచే తిరుమల వేంకటేశ్వరస్వామికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది. దేశం నలుమూలల నుంచే కాకుండా విదేశీ భక్తులు కూడా తిరుమలకు వస్తుంటారు. అయితే తిరుమల ఆరు నెలలుగా తరచూ వార్తల్లో నిలుస్తోంది. రెండు నెలల క్రితం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి అంశం సంచలనంగా మారింది. తర్వాత వైకుంఠ ఏకాదశి టోకెన్ల జారీ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మరణించారు. ఈ ఘటన మరువక ముందే.. తిరుమల ఆలయం పరకామణిలో చోరీ జరిగింది.తిరుమలలో స్వామివారి కానుకలు నిల్వ ఉంచే పరకామణిలో ఉద్యోగే కన్నం వేశాడు. బంగారం చోరీ చేసిన గంటలోపే విజిలెన్స్ అధికారులు గుర్తించి నిందితుడిని పట్టుకున్నారు. పెంచలయ్య అనే బ్యాంకు కాంట్రాక్టు ఉద్యోగి పరకామణి మండపంలోని 100 గ్రాముల బంగారం బిస్కెట్ దొంగిలించి వ్యర్థాలు బయటకు తీసుకెళ్లే ట్రాలీలో ఉంచాడు. బయటకు వచ్చిన ట్రాలీలను టీటీడీ విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. ట్రాలీ కిందకు వంచినప్పుడు బంగారం బిస్కెట్ బయటపడింది. సీసీ కెమరాలను విజిలెన్స్ అధికారులు పరిశీలించారు. ఈ బంగారం బిస్కెట్‌ను పెంచలయ్య చోరీ చేసిట్లు నిర్ధారించారు.బంగారం బిస్కెట్ చోరీ కేసు కీలక మలుపు తిరిగింది. దొంగతనం చేసి దొరికిపోయిన పెంచలయ్యను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేశారు. ఆయన చెప్పిన విషయాలు విని పోలీసులే విస్తుపోయారు. తిరుపతికి చెందిన వీరిశెట్టి పుంచలయ్య అగ్రిగోస్ కంపెనీ ద్వారా కాంట్రాక్టు ఉద్యోగిగా రెండేళ్లుగా శ్రీవారి పరకామణిలో పనిచేస్తున్నాడు. ఈజీగా డబ్బులు సంపాదించాలని పరకామణిలో గోల్డ్ స్టోరేజ్ గదిలో ఉంచే బంగారు వస్తువులు అపహరించడం మొదలు పెట్టాడు. పెంచలయ్య వ్యవహారంపై అనుమానం రావడంతో టీటీడీ విజిలెన్స్ సిబ్బంది అతనిపై నిఘా పెట్టారు. జనవరి 11న మధ్యాహ్నం గెల్డ్ స్టోరేజీ గదిలో ఉన్న 100 గ్రాముల బిస్కెట్ దొంగిలించి ట్రాలీకి ఉన్న పైపులో దాచాడు.

# పైప్ ద్వారా గ్యాస్

తిరుపతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సుదీర్ఘ కోస్టల్ ఏరియా ఉండడం ఓ వరమన్నారు సీఎం చంద్రబాబు నాయడు. ఆ కారణంగానే.. రాష్ట్రంలో గ్యాస్ ఉత్పత్తి భారీ ఎత్తున ఉందని అన్నారు. రాష్ట్రంలో ఉత్పత్తి పెద్దఎత్తున ఉన్నా, వినియోగంలో ఇంకా వెనుకబడి ఉన్నామని అన్నారు. తిరుచానూరు నుంచి రాష్ట్రంలో ఇంటింటికి సహజవాయువు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఆ తర్వాత గ్యాస్ కంపెనీ ఏర్పాటు చేసిన సదస్సులో మాట్లాడుతూ.. అనేక అంశాల్లో ప్రభుత్వ ఆలోచనల్ని వెల్లడించారు. తొలుత తిరుచానూరుకు చెందిన శరవణ్ అనే లబ్ధిదారుడి ఇంట్లో స్వయంగా టీ పెట్టిన సీఎం చంద్రబాబు.. రాష్ట్రంలో విస్తారమైన సహజ వనరులున్నాయని, వాటిని సమర్ధవంతంగా వినియోగించుకోవాలి అనుకుంటున్నట్లు తెలిపారు. ప్రథమ్ థింక్ గ్యాస్ సీఎన్జీ వాహనాలను ప్రారంభించారు. రాష్ట్రంలో చాలా తక్కువ వినియోగంలో ఉన్న గ్యాస్ వాడకాన్ని రానున్న రోజుల్లో.. వివిధ పథకాలతో భారీగా పెంచేందుకు ప్రణాళిక రచిస్తున్నట్లు తెలియజేశారు. కాలుష్యరహిత సమాజం కోసం అంతర్జాతీయంగా ఎంతో కృషి జరుగుతుందన్న సీఎం చంద్ర బాబు.. తామ ప్రభుత్వం సైతం 2047 నాటికి స్వర్ణాంధ్ర లక్షంగా పని చేస్తున్నట్లు తెలియజేశారు. భవిష్యత్తులో హైడ్రోజన్ ఉత్పత్తులను.. ఏపీ నుంచి ఇతర దేశాలకు ఎగుమతి చేస్తామని వెల్లడించారు. రాష్ట్రంలోని గోదావరి బేసిన్ నుంచే 40 శాతం గ్యాస్ లభిస్తుందని తెలిపారు. ఇంటింటికి గ్యాస్ సరఫరా కోసం గతంలోనే ఆలోచనల చేసినట్లు తెలిపిన సీఎం చంద్రబాబు.. 2014-19 మధ్య కొన్ని ప్రణాళికల్ని రచించినట్లు తెలిపారు. ఇంటింటికి గ్యాస్ కోసం 5 కంపెనీలను సంప్రదించినట్లు వెల్లడించారు. 99 లక్షల కుటుంబాలకు గ్యాస్ సరఫరా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపిన సీఎం.. ప్రతీ ఇంటికి పైప్ లైన్ ద్వారా స్వచ్ఛమైన గ్యాస్ అందిస్తామని హామీ ఇచ్చారు."నాడు దీపం 1 ద్వారా ఇంటింటికి గ్యాస్ కనెక్షన్ ఇచ్చాం. నేడు దీపం 2 ద్వారా ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు ఇస్తున్నాం. మరొక్క అడుగు ముందుకు వేసి, 24 గంటలు గ్యాస్ సరఫరా అయ్యేలా, నేరుగా పైప్ లైన్ ద్వారా నేచురల్ గ్యాస్ సరఫరాను ప్రారంభించాం" అని సీఎం చంద్రబాబు అన్నారు. తిరుచానూరులో ఇంటింటికి నేచురల్ గ్యాస్ సరఫరాను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. వాణిజ్య వాహనాలు, ఆటో రిక్షాలు, సీఎన్జీ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు.ఏపీ త్వరలోనే గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారుతుందని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. భవిష్యత్‌లో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తులు ఎగుమతి చేస్తామని స్పష్టం చేశారు. తిరుచానూరులో ఇంటింటికీ పైప్‌లైన్ ద్వారా గ్యాస్ పంపిణీ పథకం ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. గ్రీన్ ఎనర్జీ వల్ల అనేక ఉపయోగాలున్నాయన్నారు. రాష్ట్రంలో 99 లక్షల కుటుంబాలకు గ్యాస్ సరఫరా చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో సహజ వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. హైవేలు, సముద్రతీరం, పోర్టులు, విమానాశ్రయాలు వంటి మౌలిక సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. ఇంటింటికీ గ్యాస్ సరఫరాకు 5 కంపెనీలను సంప్రదించామన్నారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర కోసం పనిచేస్తున్నామని సీఎం వివరించారు. ఏజీడపీ... 'థింక్ గ్యాస్' పేరిట కింద పైపుల ద్వారా గృహాలు, పరిశ్రమలకు నేరుగా నేచురల్ గ్యాస్ అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ మద్దతుతో తిరుపతితో పాటు రాయలసీమలోని మరో మూడు జిల్లాల్లో ఇంటింటికీ గ్యాస్ సరఫరాకు 25 సంవత్సరాల లైసెన్స్ పొందింది. ఈ సంస్థ గృహ వినియోగదారులు, పారిశ్రామిక యూనిట్లు, వాహన యజమానులకు కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ సరఫరా చేస్తుంది. డీపీఎన్జీ పర్యావరణ అనుకూలమైంది. అలాగే తక్కువ ఖర్చుతో ఎల్పీజీకి ప్రత్యామ్నాయం. ఎల్పీజీ సిలిండర్ల మాదిరిగా కాకుండా, డీపీఎన్జీ పైప్‌లైన్‌ల ద్వారా ప్రతి ఇంటికి నేరుగా గ్యాస్ సరఫరా చేస్తారు. ఎల్పీజీతో పోలిస్తే రవాణా ఖర్చులు తగ్గుతాయి. వినియోగదారులకు సురక్షితమైన, అనుకూలమైన గ్యాస్ సరఫరా చేయొచ్చని నిర్వాహికులు అంటున్నారుతిరుపతి పర్యటన పూర్తిచేసుకున్న సీఎం చంద్రబాబు....తన స్వగ్రామమైన నారావారిపల్లెకు బయలుదేరి వెళ్లారు. మూడు రోజుల పాటు తన కుటుంబ సభ్యులతో కలిసి తన స్వగ్రామంలో సీఎం చంద్రబాబు సంక్రాంతి వేడుకల్లో పాల్గొంటారు. నారావారిపల్లెలో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. సీఎం చంద్రబాబు కుటుంబ సభ్యులు నారా భువనేశ్వరితోపాటు, ఆయన కుమారుడు మంత్రి నారా లోకేశ్, ఆయన భార్య బ్రాహ్మణి, మనవుడు దేవాన్ష్ నందమూరి కుటుంబ సభ్యులు సైతం ఇప్పటికే నారా వారి పల్లెకు చేరుకున్నారు.

# ఏపీలో వాట్సప్ గవర్నెన్స్

విజయవాడ : విజన్ ఉన్నవారికి దూరదృష్టి ఎక్కువ. భావితరాల గురించి ఆలోచన చేస్తారు. సమస్యలకు పరిష్కారం కనుగొంటారు. పనులు త్వరగా జరిగేలా చేస్తారు. వ్యయ ప్రయాసలు లేకుండా చూస్తారు. ఉపాధి కల్పనపై దృష్టి పెడతారు.విజన్ ఉంటే.. ఎంత కష్టమైన పని అయినా సులభం అవుతుంది. భావి సమస్యలను పరిష్కరిస్తుంది. ఆటంకాలను తొలగిస్తుంది. అవసరాలను తీరుస్తుంది. వ్యయ ప్రయాసలు లేకుండా చేస్తుంది. రాజకీయాల్లో మంచి విజన్ ఉన్న నేతగా ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుకు గుర్తింపు ఉంది. టెక్నాలజీని విరివిగా వినియోగించడంలో ఆయన దిట్ట. తెలంగాణ రాజధాని అభివృద్ధికి ఆయన విజనేకారణం. ఇప్పుడు ఏపీ సీఎంగా మరో సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టబోతున్నారు. ఈ క్రమంలో వాట్సాప్ గవర్నెన్స్ తీసుకురాబోతున్నారు.ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రారంభించబోతున్న వాట్సాప్ గవర్నెన్స్‌తో ప్రజలు పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే అవసరం ఉండదు. ఇంట్లో నుంచే సేవలను పొందవచ్చు. డేట్ ఆఫ్ బర్త్, కులం, నివాసం, ఆదాయం వంటి 150 సర్వీస్‌లు ఆన్‌లైన్‌లో పొందవచ్చు. ప్రజల సమస్యలు, ఇబ్బందులు తొలగించేందుకు ఈ సేవలను అందుబాటులోకి తెస్తున్నారు. సమయం వృథా కాకుండా ఉండడమే కాకుండా డబ్బులు ఆదా అవుతాయని అధికారులు పేర్కొంటున్నారుదేశంలో 64 లక్షల పెన్షన్లు ఇచ్చే ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. పెన్షన్ల కోసం ఏటా రూ.33 వేల కోట్లు ప్రజలకు ఇస్తుంది. హెల్దీ, వెల్దీ, హ్యాపీ సొసైటీ అనే లక్ష్యాలతో ప్రభుత్వం నూతన సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టబోతోంది. పేదరికం, ఆర్థిక అసమానతలు రూపుమాపేందుకు చర్యలు తీసుకుంటోంది. చంద్రబాబు నాయుడు సీఎం అయ్యాక పెన్షన్లు రెట్టింపు చేశారు. దీంతో పేదల ఆదాయం పెరిగింది. ఇక రాష్ట్రవ్యాప్తంగా 199 అన్న క్యాంటీన్లద్వారా పేదల ఆకలి తీరుస్తున్నారు. ఇక పైపులైన్ ద్వారా వంటగాయస్ సరఫరాకు చర్యలు చేపడుతున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా సీఎం చంద్రబాబు రాష్ట్రంలోని వివిధ వర్గాలకు పెండింగ్‌లో ఉన్న రూ,6,700 కోట్లు విడుదల చేశారు. ఈ ఏడాది పల్లెలకు పండుగ కళ వచ్చిందని సీఎం తెలిపారు. గడిచిన ఐదేళ్లలో ప్రజలు పండుగలు కూడా ప్రశాంతంగా జరుపుకోలేకపోయారని తెలిపారు. ప్రతీపల్లె, ప్రతీ ఇల్లు సంతోషంగా ఉండాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. అందుకే స్వర్ణాంధ్ర విజన్ ?2047 కు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. ప్రజల తలసరి ఆదాయం, ఆరోగ్యం పెరగాలని ఆకాంక్షించారు. ఇక సూపర్‌సిక్స్ పథకాల అమలుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# వైసీపీ టార్గెట్ పవన్..

విజయవాడ: తిరుపతిలో వైకుంఠ దర్శనం టోకెన్ల కోసం వచ్చి తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు చనిపోయిన ఘటన తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపుతోంది. అయితే ఘటన జరిగిన తర్వాత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, వైసీపీ అధినేత జగన్ తో పాటు పలువురు రాజకీయ నేతలు, మంత్రులు ఘటనా స్థలికి వెళ్లి పరిశీలించడంతో పాటు ఆస్పత్రులకు వెళ్లి బాధితుల్ని పరామర్శించారు. మిగతా వారి సంగతి ఎలా ఉన్నా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వేర్వేరుగా తిరుపతిలో పర్యటించడం చర్చనీయాంశమైంది. ఇక వైసీపీ నేతలు ఈ ఘటనకు సంబంధించి పవన్‌కళ్యాణ్‌ను టార్గెట్ చేస్తుండటం హాట్ టాపిక్‌గా మారింది.తిరుమల చరిత్రలోనే తీవ్ర విషాదం చోటు చేసుకుంది.. రద్దీ సమయాల్లో తొక్కిసలాటలు జరగడం సాధారణమే అయినప్పటికీ.. తొలిసారిగా, ఆ దశ దాటి భక్తుల మరణాలూ సంభవించాయి. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని తిరుమలలో వైకుంఠ ద్వారాలు తెరుచుకోనున్న నేపథ్యంలో.. తిరుపతిలో ఏర్పాటు చేసిన టోకెన్ కౌంటర్లే మృత్యు వేదికలయ్యాయి. సామాన్య భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు.. తిరుపతిలోని తొమ్మిది ప్రాంతాల్లో ఏకంగా 90 టోకెన్ జారీ కౌంటర్లను ఏర్పాటు చేశారు. బుధవారం రాత్రి ఇలా గేట్లు తెరవగానే అలా భక్తులు ఒక్కసారిగా దూసుకురావడంతో? పలుచోట్ల తొక్కిసలాట జరిగింది.. బైరాగిపట్టెడ కేంద్రం వద్ద పరిస్థితి మరింత విషమించింది. రద్దీలో ఇరుక్కుపోయిన భక్తులు ఊపిరాడక అల్లాడిపోయారు. మహిళలు మరింత విలవిలలాడారు. ఈ విషాదంలో ఆరుగురు మరణించగా.. వారిలో ఐదుగురు మహిళలే. తొక్కిసలాటలో పెద్దసంఖ్యలో భక్తులు గాయపడ్డారు. వారికి తిరుపతిలోని స్విమ్స్, రుయా ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తున్నారు. వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల జారీ సందర్భంగా తొక్కిసలాటల్లో గాయపడటం వంటి ఘటనలు జరిగినప్పటికీ.. మరణాలు సంభవించడం ఇదే మొదటిసారి అంటున్నారుఈ ఘటనపై ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించి నష్ట నివారణ చర్యలు చేపట్టారు. తొక్కిసలాట ఘటనకు సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. డీఎస్పీ రమణ కుమార్ బాధ్యత లేకుండా పని చేశారని .. నిర్లక్ష్యంగా వ్యవహరించిన రమణ కుమార్, గోశాల డైరెక్టర్ హరనాథ్ రెడ్డిని సస్పెండ్ చేశారు. ఎస్పీ సుబ్బరాయుడు, జేఈవో గౌతమి, సీఎస్ వో శ్రీధర్ ను తక్షణమే బదిలీ చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగేఘటనపై న్యాయ విచారణ జరిపిస్తాం.టీటీడీ ద్వారా మరణించిన కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. మరణించిన కుటుంబ సభ్యుల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగమిస్తామని.. తీవ్ర గాయాలైన తిమ్మక్క, ఈశ్వరమ్మలకు రూ.5 లక్షల చొప్పున, గాయపడిన ప్రతి ఒక్కరికి రూ.2 లక్షల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. బాధలో ఉన్నప్పటికి స్వామి వారి దర్శనం చేసుకోవాలనుకున్న భక్తులు 35 మందికి శుక్రవారం వైకుంఠ ద్వార దర్శనం కల్పించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నష్ట పరిహారం, బాధ్యులపై చర్యలతో పాటు .. ప్రభుత్వం మీద పడిన నిందను తుడిచే ప్రయత్నం చేసినట్లు కనిపించారు. అదే సమయంలో డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ప్రభుత్వం ఈ ఘటనపై ఎంత ఆవేదన చెందుతుందో అన్నట్లు భావోద్వేగంతో మాట్లాడారు. జరిగిన విషాదంపై వేదనతో పాటు.. అధికారుల నిర్లక్ష్యం.. అలక్ష్యంతో పాటు.. ప్రణాళిక లోపాల్ని ఎత్తి చూపారుఅదే సమయంలో డిప్యూటీ సీఎం రాష్ట్ర ప్రభుత్వం తరఫున భక్తులందరికీ క్షమాపణలు చెప్పారు. తప్పు జరిగింది.. బాధ్యత తీసుకుంటామన్నారు. క్షతగాత్రులు, రాష్ట్ర ప్రజలు, వేంకటేశ్వరస్వామి భక్తులు, హైందవ ధర్మాన్ని నమ్మిన ప్రతి ఒక్కరినీ క్షమించమని రాష్ట్ర ప్రభుత్వం అడుగుతోందన్నారుఈ ఘటన జరగకుండా ఉండాల్సిందని, . పోలీసులు ఉండి కూడా ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. వీఐపీలపై కాదు.. సామాన్యులపైనా తితిదే దృష్టిపెట్టాలి. మృతుల కుటుంబాల వద్దకు టీటీడీ సభ్యులు వెళ్లి క్షమాపణలు చెప్పాలని ఆదేశించారు.

# తల్లిని కోల్పోయిన పిల్లలకు బియ్యం అందించిన ప్రభుత్వ డాక్టర్

గజ్వేల్:16 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ మండలం బంగ్లా వెంకటాపూర్ గ్రామంలో దర్శనం నాగమణి, కిడ్నీ వ్యాధితో బాధపడుతూ కుటుంబాన్ని పోషించలేక గత వారం రోజులు కింద మృతి చెందిన విషయం తెలిసిందే. తండ్రి నరసింహులు మతిస్థిమితం కోల్పోయి ఉన్నారు. వారికి ముగ్గురు పిల్లలు కుటుంబాన్ని పోషించలేక నాగమణి గత 11 రోజుల క్రింద చనిపోయింది. ఆ కుటుంబాన్ని ఆదుకునే వాళ్ళు ఎవరూ



లేక కుటుంబం రోడ్డు మీద పడిందని విన్న సిద్దిపేట జిల్లా లోని మెడికల్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆనంద్, తన కుమార్తె శ్రీజానంద్ పేరు మీద వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు గురువారం రోజున ఒక క్వింటల్ బియ్యము ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ద్వారా సహాయం అందించారు. డాక్టర్ కుమార్తె ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం చదువుతున్నా ప్రస్తుతం డెంగ్యూ ఫీవర్ అనారోగ్యంతో యశోద హాస్పిటల్ హైదరాబాద్ నందు చికిత్స పొందుతున్నారు తొందరగా కోలుకోవాలని భగవంతుని కోరుకుంటూ సహాయం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆసుపత్రి సిబ్బంది దేవసాని వాసుదేవ్, అంగన్వాడీ టీచర్ బాకీ సంధ్య ఆశా వర్కర్ కమల, దేవసాని హనుమాన్ దాస్, సీనియర్ జర్నలిస్టులు పులి బాలచందర్, బాకి నర్సింహులు, పాల్గొని కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు

# నేటి యువత అన్ని రంగాలలో రాణించాలి

### గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేసిన మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి

**మహేశ్వరం,జనవరి 16, (ప్రజా కలం)**

నేటి యువత అన్ని రంగాలలో రాణించాలని మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి అన్నారు.కందుకూరు మండల కేంద్రంలో గత పది రోజుల నుంచి నిర్వహించిన కేపీఎల్ సీజన్ 6 క్రికెట్ టోర్నమెంట్ ఆటలో ఫైనల్ మ్యాచ్ ను నిర్వహించారు.ఈ గేమ్ లో గెలుపొందిన క్రికెట్ జట్టుకు మొదటి బహుమతి మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి 25వేల రూపాయలు మెమెంటోను అందజేశారు. అదేవిధంగా రన్నర్ ఆఫ్ గా నిలిచిన జట్టుకి రెండో బహుమతి సరికొండ పాండు రెండవ బహుమతిని 15 వేల రూపాయలు టీంకు మెమొంటోను అందజేయడం జరిగింది. మరియు ఈ కార్యక్రమంలో ప్రతి జట్టుకు



స్పాన్సర్ చేసిన ప్రతి ఒక్కరికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. యువకులు అందరూ ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్లో పాల్గొంటున్న యువకులకు గ్రామం నుండి పెద్దలు సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది. ఈ ఆటల ద్వారా దేహదారుద్యానికి ఎంతో తోడ్పడుతుందని మాజీ జెడ్పిటిసి అన్నారు. ఈ టోర్నమెంట్ను నిర్వహించిన ఆర్గనైజర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఒక టోర్నమెంట్లో యువకులు క్రికెట్ టోర్నమెంట్ ఆడడానికి సరసాని వీరారెడ్డి బ్యాట్లు బాల్స్ ను స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రశాంత్ కుమార్ పాముల కృష్ణ, గాదే కుమార్, జగదీష్, సూపర్ కృష్ణారెడ్డి, సరికొండ జగన్, అజీజ్, శ్రీనివాస్, ఉదయ్, రాజశేఖర్, ఆర్ శేఖర్, ప్రశాంత్, సల్మాన్ మరియు గ్రామ యువకులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రీమియర్ లీగ్ సీజన్ 4 క్రికెట్ పోటీలు

మెదక్ జనవరి 16(ప్రజాకలం ప్రతినిధి)కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో రంగంపేట ప్రీమియర్ లీగ్ సీజన్ 4 క్రికెట్ పోటీలు ఘనంగా జరిగింది. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఆర్ పి ఎల్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో గత నాలుగు రోజుల నుంచి కొనసాగాయి ప్రీమియర్ లీగ్ సీజన్ 4 లో జూనియర్స్ 8 జట్లు సీనియర్ టీం 4 జట్లుగా ఏర్పడి ఈ క్రికెట్ పోటీలో పాల్గొన్నాయి. విజేతలకు బహుమతులు అందజేయడానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర నాయకులు సోమన్నగారి రవీందర్ రెడ్డి హాజరై ట్రోఫీలను అందజేశారు. విజేతలకు కీర్తిశేషులు మద్దెల దశరథం జ్ఞాపకార్థం వారి కుమారులు నవీన్, ప్రవీణ్ ట్రోఫీలను అందజేయగా, విన్నర్ టీం కు 20000 రూపాయలు రన్నర్లకు 10వేల రూపాయల నగదు బహుమతిని నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అందజేశారు .మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆర్పిఎల్ మేనేజ్మెంట్కు 10వేల రూపాయల నగదును అందజేశారు .అంతకుముందు ఇరుజట్లకు డిసిఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ కుమార్ టాస్ వేసి ఫైనల్ మ్యాచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాధవి రాజా గౌడ్ ,మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్, యూత్ అధ్యక్షులు అలీ చందు ,గ్రామ కమిటీ అధ్యక్షులు గోండ కృష్ణ, గోవర్ధన్, పిఎసిఎస్ డైరెక్టర్ గోపిగారి దుర్గేష్ గౌడ్, నాయకులు వంజరి మల్లేశం, తాజా మాజీ ఉపసర్పంచ్ మచ్చ శ్రీనివాస్,పాడేపు నాగరాజు, పైతర శ్రీనివాస్ రెడ్డి ,కొముల రవీందర్ గౌడ్,తుక్కాపూర్ శ్రీశైలం ,బండి మల్లేశం ,జనార్ధన్, మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కుల గణన లెక్కలు తేల్చి, 42% బీసీ వాటా ప్రకటించాకే ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయాలి.

## -డా. అవ్వారు వేణుకుమార్

**మునుగోడు జనవరి 16 (ప్రజాకలం ప్రతినిధి):** మునుగోడు నియోజకవర్గం, మర్రిగూడెం మండల కేంద్రంలో బీసీల 42 శాతం రాజకీయ వాటా కోసం బీసీ నాయకుల మధ్య కరపత్రాన్ని ఆవిష్కరించారు. కులగనన లెక్కలు తేల్చి, 42 శాతం బీసీ వాటాను తేల్చాకే ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయాలని, లేకుంటే రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామని డా. అవ్వారు వేణు కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రానున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బీసీలకు తమ వాటా దక్కటం లేదని ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ 42% వాటాను దక్కించుకోవడం బీసీల హక్కు అని అన్నారు. ఆయా పంచాయతీలలో వార్డు మెంబర్లుగా, సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, జడ్పిటిసిలుగా జనరల్ స్థానాలలో బీసీలు నిలబడి మునుగోడు నియోజకవర్గంలో అత్యధిక శాతం బీసీలు గెలిచే విధంగా త్వరలో సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలు



రాజ్యాధికారాన్ని పొందడమే మా ముందున్న లక్ష్యంగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన లెక్కలు బహిర్గతం చేయకుండా ఎన్నికలకు పోతే రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, ఆమరణ నిరాహార దీక్షలు, సైకిల్ యాత్రలు, పాదయాత్రలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు కోట్ల వాసుదేవ్, సదస్సు కోఆర్డినేటర్, ఓబిసి పొలిటికల్ జేఏసీ కో - కన్వీనర్ ఎస్బిఎన్ చారి, స్థానిక బిసి నాయకులు ఆకుల రఘుమయ్య, మాధగోని శ్రీనివాస్ గౌడ్, కొంపెల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన వారిని గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తాం

## కలెక్టర్ ఎం హనుమంతరావు...

**యాదాద్రి భువనగిరి జనవరి 16 (ప్రజాకలం ప్రతినిధి):**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేదలకు అందేలా క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. గురువారం ఆత్మకూర్ మండలంలోని రాయిపల్లి, కాప్రాయి పల్లి గ్రామం, వెూతక్కూర్ మండలంలోని మసిపట్ల గ్రామపంచాయతీ పరిధిలో శివ నగర్ హేమ్లెట్ గ్రామం, గుండాల గ్రామంలో నిర్వహిస్తున్న నాలుగు సంక్షేమ పథకాల (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు(రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్లు) సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ హనుమంత రావు సందర్శించి, క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సర్వే తీరుని పరిశీలిస్తూ ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులతో మాట్లడారు. మీకు ఎన్ని ఎకరాల భూమి ఉందని, ఆ భూమిలో వ్యవసాయం చేస్తున్నారా, వ్యవసాయ యోగ్యమైన భూమి వుందా లేక రాళ్లు రప్పలు ఉన్నాయా అని తదితర వివరాలను సేకరించారు. అలాగే ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల పథకాలకు ప్రజలు దరఖాస్తు చేసుకోగా, ఆ దరఖాస్తులను ప్రభుత్వం తెలిపిన మార్గదర్శకాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే చేసి లబ్ధిదారులను గుర్తిస్తున్నారని పేర్కొన్నారు. మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యం ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కాకపోతే విడతల వారీగా లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందన్నారు. అర్హులెవరూ కూడా ఎటువంటి ఆందోళన చెందవద్దన్నారు.

అదే విధంగా ఈ సర్వే ప్రక్రియ ఈ నెల 20న కొనసాగుతుందని, కుటుంబాల సమగ్ర వివరాలను తెలుసుకొని, ఆయా పత్రాలను పరిశీలించి, ఫార్మ్ లో నమోదు చేయాలని, ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, అయోమయానికి గురికాకుండా తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా పారదర్శకంగా, అత్యంత జాగ్రత్తగా నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండల తహసీల్దార్ లు ప్రత్యేక అధికారి, ఆయా మండలాల, గ్రామాల ఎంపిడిఓలు, ఎంపీఓలు, ఆర్ఐలు, పంచాయతీ కార్యదర్శులు, సర్వేయర్ లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బ్రిలియంట్ మెగా టాలెంట్ టెస్ట్

ప్రజాకలం ప్రతినిధి బూర్గంపహాడ్ జనవరి 16:

బూర్గంపాడు మండలంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు 19-01-2025 (ఆదివారం) మెగా టాలెంట్ టెస్ట్ ఇంగ్లీష్ %ఱ% తెలుగు మీడియం ప్రభుత్వ మరియు ప్రైవేటు స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించబడును అని ప్రిన్సిపల్ డాక్టర్ బి.ఎన్.ఆర్ ఒక ప్రకటనలో తెలిపారు, విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను మండల స్థాయిలో నిరూపించుకోగలరని కోరారు, పరీక్ష విధానం : 90 బిట్లు, 90 మార్కులు, 90 నిమిషాలు, పరీక్ష సమయం : 19-01-2025 (ఆదివారం) మధ్యాహ్నం 02:00 గంటలకు, సిలబస్ : మాథమాటిక్స్ 30, %ూ 20, చీూ% 20, సోషల్ 20 బిట్స్ ఉంటుందని పేర్కొన్నారు, బహుమతులు ఫస్ట్ ప్రైజ్, సెకండ్ ప్రైజ్, థర్డ్ ప్రైస్ మరియు కన్సోలేషన్ బహుమతులు ఇవ్వబడును అని తెలిపారు, 20 మంది కంటే ఎక్కువ



విద్యార్థులను పంపించిన పాఠశాలకు బెస్ట్ స్కూల్ అవార్డు, ఎక్కువమంది విద్యార్థులను ప్రోత్సహించి పరీక్షకు పంపించిన ఉపాధ్యాయులకు గురుబ్రహ్మ అవార్డు ఇవ్వడం జరుగుతుందని అన్నారు, రిపబ్లిక్ డే రోజున బ్రిలియంట్ జూనియర్ కాలేజ్ ఆవరణలో అంగరంగ వైభవంగా జరిగే కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయబడునని పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఒకరోజు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు, పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ప్యాడ్ మరియు పెన్ తెచ్చుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు బ్రిలియంట్ జూనియర్ కాలేజ్ - సారపాక 9705137128, 9866283566 ను సంప్రదించగలరు.

# బీజేపీ కోసం 30 ఏళ్ళు పనిచేసిన అల్లం నరేందర్ నివాళ్ళు అర్పించిన పలువురు నేతలు

కాంటోన్మెంట్ : జనవరి 16 ప్రజకలం ప్రతినిధి

కంటోన్మెంట్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేసిన నాయకుడు అల్లం నరేందర్ అని పలువురు నేతలు కొనియాడారు. గత 30 ఏళ్ళు బీజేపీ కోసం మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగి ప్రజల మధ్య నిలిచారాని స్పష్టం చేశారు.అల్లం నరేందర్ దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొని అయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు.కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన మింట్ కాంపౌండ్ లో బి ఎమ్ ఎస్ ఉపాధ్యక్షుడిగా పని చేశారని గుర్తు చేశారు.ఈ సందర్భంగా నరేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, రాయల్ కుమార్,నాయుడు ప్రకాష్, కార్పొరేటర్ కొంతం దీపకా నరేష్, భానుక మల్లికార్జున్,డాక్టర్ టి. ఎన్ వంశీ తిలక్,బి.ఎన్ శ్రీనివాస్,బండి శ్రీనివాస్, బాబురావు,లక్ష్మణ్,సునీత, శంకర్,రాకేష్,శ్రీనివాస చారి, దయానంద్,లీడర్ బాబు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ముందు చూపు నిర్ణయంతో తప్పిన ముప్పు.

## - నాడు నోచుకున్నారు. - నేడు మెచ్చుకున్నారు

## - రోడ్డు విస్తరణలో ఇళ్ల కూల్చి వేతలు లేవు.

**నాగిరెడ్డిపేట్ జనవరి16 ప్రజాకలం**

ముందు చూపుతో ముందుకు సాగితే ఎలాంటి ముప్పులు మన దరిచేరవు. భవిష్యత్తు అంతా బంగారు మయంగా మారుతుంది. అదే కోవాలో నాగిరెడ్డిపేట గ్రామం నిలిచింది. ముందు చూపు నిర్ణయం కారణంగా నాగిరెడ్డిపేటలో ఇళ్ల కూల్చివేతలు లేకుండా రోడ్డు విస్తరణ పనులు సజావుగా సాగుతున్నాయి. అందు కారణం సుమారు 40 ఏళ్ల క్రితం నాటి నాగిరెడ్డి పేట సర్పంచ్ చూపించిన ముందుచూపు కారణంగానే ఎలాంటి ముప్పు వాటిల్లడం లేదు. నాడు నాటి సర్పంచి కిషన్ రెడ్డి ని ప్రజలు నొచ్చుకుంటే అదే ప్రజలు నేడు మెచ్చుకుంటున్నారు. తద్వారా అతను అందరికీ ఆదర్శంగా నిలిచాడు. అప్పట్లో ఎంతోమం ది ఆనాటి సర్పంచును తిట్టుకున్నప్పటికి కానీ నేడు ఆ మహానుభావుడిని చాలామంది గుర్తు చేసుకోవటం జరుగుతుంది. అతని ముందు చూపు కారణంగానే ఇండ్లకు ఎలాంటి నష్టం జరగడం లేదని వారు అనుకోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా నాగిరెడ్డిపేట మండల కేంద్రం గోపాల్ పెట్ లో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. నాటి సర్పంచ్ ముందు చూపు ప్రభావం వల్ల రొడ్డు పనుల కారణంగా ఇండ్లకు ఎలాంటి నష్టం జరగడం లేదు. ఒకనాడు బోధన్ హైదరాబాద్ రోడ్డు చిన్న రోడ్డుగా ఉండేది. ఈ రోడ్డు నుండి అనునిత్యం వందలాది వాహనాలు మెదక్ హైదరాబాద్ ప్రయాణించేవి. అలాంటి సమయంలో నాగిరెడ్డిపేట్ గ్రామ పంచాయతీకి విట్టల్ రెడ్డి గారి కిషన్ రెడ్డి సర్పంచిగా ఉన్నారు.ఆయన పీరియడ్ లో ఈ రోడ్డు కు ఇరువైపులా నూతనంగా ఇళ్ళ నిర్మాణాలను చేపట్టుటకు గ్రామ పంచాయతీకి ధరఖాస్తులు చేసుకున్నారు. కాగా నాటి సర్పంచ్ కిషన్ రెడ్డి స్వతహాగా అడ్వకేట్ కావడం వల్ల భవిష్యత్తు రోజుల్లో ఇళ్లు నిర్మించుకునే వారికి ఎలాంటి ఇబ్బందులు రావద్దని ముందుచూపుతో ఆలోచించాడు.ప్రధాన రోడ్డుకు 50 అడుగులు దూరంలోనే ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చాడు.ఎంతో మంది ఎన్నో రకాల విమర్శించిన ద్వేషించిన ఎవరి మాట లెక్క చేయలేదు. తాను విధించిన నిబంధనల మేరకే ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు జారీ చేశారు. ఎంతో మంది చేత నిష్టూరాలు ఛీత్కారాలు భరించి ముందుచూపును దృష్టిలో పెట్టుకొని కఠిన నిర్ణయం తీసుకున్నారు. ఆనాడు సర్పంచిని ఛీత్కరించిన వారే నేడు సర్పంచి కిషన్ రెడ్డి ని గుర్తు చేసుకుంటున్నారు. ఆనాడు కఠిన నిర్ణయం తీసుకోవడం వల్లనే నేడు తమ ఇళ్లకు ఎలాంటి ఇబ్బందులు కలగడం లేదని జ్ఞాపకం చేసుకుంటు న్నారు.నాగిరెడ్డిపేట్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గ వి కిషన్ రెడ్డి 1981 నుండి 1992 వరకు కొనసాగారు.అప్పట్లో ఈ గ్రామ పంచాయతీ పరిధిలో గోపాల్ పెట్, బంజారా గ్రామాలున్నాయి. కొత్త గ్రామపంచాయతీ ల ఏర్పాటులో భాగంగ బంజారా,గోపాల్ పెట్ పంచాయతీలు కొత్తగా ఏర్పాటు అయ్యాయి. అయితే రాష్ట్రంలో మాండలిక వ్యవస్థ ఏర్పాటు కాగానే నాగిరెడ్డిపేట్ ను మండలం గ



ఏర్పాటు చేశారు.ఇక్కడే ప్రధాన రోడ్డు సమీపంలో నే మండల కార్యాలయాలు, బస్టాండ్,పోలీస్ స్టేషన్ తదితర కార్యాలయాలు ఏర్పాటు అయ్యాయి.దీంతో నాగిరెడ్డి పేట్ దిన దినాభివృద్ధి చెందినది.దీంతో రోడ్డు పక్కన ఎక్కువ సంఖ్యలో ఇళ్ల నిర్మాణాలు చేయుటకు చాలా మంది ముందుకు వచ్చారు.అయితే ఈ రోడ్డు భవిష్యత్తులో కీలకంగా మారనుందని ఆలోచించిన సర్పంచి కిషన్ రెడ్డి గ్రామస్థులతో చర్చించి రోడ్డు మధ్య నుండి రెండు వైపులా 50 ఫీట్ల ఆవల ఇల్లు నిర్మించుకునేందుకు గ్రామస్థుల ను ఒప్పించారు. ఆ మేరకు రోడ్డు మధ్య నుండి 50 ఫీట్ల ఆవల ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారు. ఆయన సూచించిన బాటనే నేటి తరం సర్పంచులు కొనసాగిస్తున్నారు. అంటే రోడ్డు పూర్తిగా వంద ఫీట్ల వెడల్పు ఉందన్నమాట. ప్రస్తుతం రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో రోడ్డుకు రెండు వైపుల డ్రైనేజి, సర్వీస్ రోడ్ల నిర్మానాలు వంద ఫీట్ల లోపు చేపడుతున్నారు.అయిన నాడు కిషన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం వల్ల గోపాల్ పెట్ లో ఏ ఒక్కరి ఇల్లు కూడ ధ్వసం కాలేదు కూల్చి వేతకు గురి కాలేదు.చిన్న చిన్న మెట్లు,అరుగులు మాత్రమే కొన్ని చోట్ల పోయాయి. ఇది ఒక చారిత్రక నిర్ణయం గా చెప్ప వచ్చు. ఆయన చూపించిన మార్గంలో అందరూ కూడా నడిస్తే అంత సవ్యంగా ఉ ంటుంది.



## కుమ్మరి శాలివాహన సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన రాయపోల్ ఎస్ఐ రఘుపతి

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 16.

కుమ్మరి శాలివాహన సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ రాయపోల్ ఎస్ఐ విక్కుర్తి రఘుపతి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని కుమ్మరి శాలివాహన సంఘం మండల అధ్యక్షులు బొందుగుల షాదుల్లా అన్నారు. గురువారం రాయపోల్ పోలీస్ స్టేషన్ లో శాలివాహన సంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో కులవృత్తులు అడుగంటి పోతున్నాయని విదేశీ సంస్కృతి వలన నగరీకరణ పేరుతో నగరీకరణ ప్రాచీన కాలం నుంచి మనుగడలో ఉన్న కులవృత్తులు కానరాకుండా పోతున్నాయని కుల వృత్తి మీద ఆధారపడిన వారికి జీవనోపాధి లభించక పట్టణాలకు వలసలు వెళ్తున్నారని మళ్లీ పూర్వ వైభవం తీసుకు వచ్చి కులవృత్తులకు ప్రభుత్వం అండగా నిలవాలని, హక్కులు, ఉపాధి కోసం కుమ్మరి శాలివాహన సంఘం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోహౌరాయపోల్ మండల కుమ్మరి శాలివాహన సంఘం జిల్లా నాయకులు తిమ్మక్ పల్లి కుమ్మరి యాదగిరి, మండల యూత్ అధ్యక్షులు హనుమంత్ రాజు, ప్రధాన కార్యదర్శి రామారం స్వామి, కోశాధికారి ఆనాజీపూర్ కుమార్, యూత్ ఉపాధ్యక్షులు ఆనాజీపూర్ నాగరాజు, గౌరవ అధ్యక్షులు కుమ్మరి లింగం, మండల్ కార్యవర్గ సభ్యులు రాయపోల్ కనకరాజు, రామారం నర్సింలు, నాగరాజు, కనకయ్య, దుర్గయ్య, కుమ్మరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా, బహుజన కళాకారుడు ప్రభాకర్ మృతి ఎంతో బాధాకరం

### ప్రజా వాగ్గేయకారుడు మాష్టార్జీ

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 16.

ప్రజా, బహుజన కళాకారుడు గంగధారి ప్రభాకర్ మృతి తీరని లోటని ప్రముఖ ప్రజా వాగ్గేయకారుడు మాషార్జీ అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో ప్రజా, బహుజన కళకారదు గంగాధరి ప్రభాకర్ సంతాప



సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా సంతాప సభకు విచ్చేసిన అతిధులు ప్రభాకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాష్టార్జీ మాట్లాడుతూ గంగాధరి ప్రభాకర్ తమ వెంట అనేక కళ ప్రదర్శనలు ప్రదర్శించాడని నేను చదువుకొనుబొత అనే నాటికలో నృత్య గానం చేశాడన్నారు. దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ దోపిడి, పీడన, అన్యాయం అసమాతలకు వ్యతిరేకంగా ప్రభాకర్ ప్రజా చైతన్యం కొనసాగించాడన్నారు. ప్రభాకర్ తమ్ముడు మహేందర్హౌసమాజ మార్పుకు జరుగుతున్న పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నాడన్నారు. ప్రభాకరన్ కుటుంబానికి అండగా నిలువాలన్నారు. ఈ సంతాప సభలో బొల్లం రాజేష్ ప్రభాకర్ పై పాడిన పాటలతో బంధు మిత్రులు కంటతడి పెట్టారు. ఈ కార్యక్రమంలో బీసీఏ కులాల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల త్యాల నర్సింలు, మన్ కీ బాత్ నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల శ్రీనివాస్, డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, మిరుదొడ్డి జర్నలిస్ట్ కె.మహేష్, ప్రభాకర్ తమ్ముడు మహేందర్, బహుజన నాయకులు జంగం రాజేశ్వరరావు, కళాకారుడు తుడుం స్వామి, స్వామి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జన్మదిన సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించిన

### వివేకానందా సేవా సమితి ఫౌండర్ జి అశోక్ న్యాయవాది

### ముగ్గుల పోటీలో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

మహేశ్వరం, జనవరి 16, (ప్రజా కలం)

స్వామి వివేకానంద జన్మదిన సందర్భంగా రావిరాల గ్రామం ప్రభుత్వ పాఠశాలలో ముగ్గుల పోటీ నిర్వహించారు.వివేకానంద సేవా సమితి ఫౌండర్ జి. అశోక్ న్యాయవాది ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162 జన్మ దినోత్సవం సంక్రాంతి సంబరాలలో భాగంగా తుక్కు గూడా పురపాలికలోని రావిరాల పాఠశాల ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి విచ్చేసి స్వామి వివేకా నందుని హిందూ ధర్మానికి చేసిన గొప్ప తనాన్ని కొనియాడుతు సంక్రాంతి పండుగ విశేషాన్ని తెలిపారు.ఈ కార్య క్రమంలో చింతల వెంకటరెడ్డి ,ముచ్చ శ్రీనువాస్ రెడ్డి , బోధ యాదగిరి రెడ్డి , జె. కృష్ణా రెడ్డి, జె. పవన్ ,విశ్వం ఆంజనేయులు, వెంకటేష్ , శ్రీమతి వాణి గారు , దినేష్, శివసాయి చరణ్, శ్రీను శివ సంజయ్, వివేకా నందా సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గృహిణిల విభాగం మొదటి బహుమతి బాషమోని సుశ్మ రెండవ బహుమతి సప్పిడి సుజాత, మూడవ బహుమతి పిట్టల జ్యోతి గెలుపొందారు. స్కూల్ విభాగంలో మొదటి బహుమతి బాషమోని లికిత, రెండవ బహుమతి బాషమోని చరిత, మూడవ బహుమతి దుర్గం స్రవంతి, కళాశాల విభాగం ప్రధమ బహుమతి సరాపు సిందుజా రెండవ బహుమతి సప్పిడి భవ్యశ్రీ మూడవ బహుమతి దుర్గం మమత బహుమతులు ప్రధానం చేశారు.





# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

### ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం, జనవరి16(ప్రజా కలం ):

బుధవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల కేంద్రంలో మంచాల సూపర్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన మర్రి నిరంజన్ రెడ్డి ని ఆర్గనైజర్స్ ఘన స్వాగతం పలికారు.సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన జెట్లకు బహుమతుల ప్రధానోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీపీసీసీ సభ్యులు,ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ..క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరధారుఢ్యానికి దోహదపడతాయి అన్నారు. క్రీడాకారులు ఈ అవకాశాలను వినియోగించుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఉత్తమ క్రీడాకారులకు తన తోడ్పాటు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు, ఈ సందర్భంగా నిర్వహించిన భరతనాట్యం,చిన్నారుల ఆటపాటలు,డాన్స్ ప్రోగ్రాం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.భరతనాట్యం చేసిన చిన్నారిని ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు.మొదటి బహుమతి 20000/-, ద్వితీయ బహుమతి 11000/-, షీల్డ్, టోర్నమెంట్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన శ్రీకాంత్ కు మ్యాన్ ఆఫ్ సిరీస్ అవార్డు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ శ్రీకాంత్, నాని, రాములు, ప్రశాంత్,అజయ్, మాజీ వార్డు సభ్యులు రాజేష్, వెంకటరమణ, నాయకులు అశ్వాల బాలరాజ్, పోచయ్య, సురేష్, శ్రీకాంత్ మరియు క్రీడాకారులు, చిన్నారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కుంభమేళాకు తరలి వెళ్లిన ఎల్లారెడ్డి వాసులు

ఎల్లారెడ్డి జనవరి 16 ప్రజా కలం ప్రతినిధి : ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళలో నాలుగవ రోజైన గురువారం త్రివేణి సంగమం వద్ద ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ కార్యకర్తలు పాల్గొని పుణ్యస్నానం ఆచరించారు. ఈ సందర్భంగా వారు ప్రజాకలం ప్రతినిధితో అక్కడి నుండి ఫోన్లో మాట్లాడుతూ కుంభమేళాలో పాల్గొని పుణ్య స్నానం ఆచరించడంతో తమ జన్మ ధన్యమైనట్లు భావిస్తున్నామ న్నారు. అలాగే అక్కడ గోశాలలో గోవులకు సేవలు చేసినట్లు వారు వెల్లడించారు. అక్కడికి వెళ్లిన వారిలో ఎల్లారెడ్డి విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ కార్యకర్తలు తులసీదాస్, వినోద్ కుమార్, మోహన్, బన్నీ, శశి ఉన్నారు.

## రైతు భరోసా సర్వేను పరిశీలించిన తహసిల్దార్ మహేందర్

ఎల్లారెడ్డి జనవరి 16 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని ఆయా





గ్రామాల్లో నిర్వహిస్తున్న రైతు భరోసా సర్వేను గురువారం స్థానిక తహసిల్దార్ మహేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అన్నసాగర్, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో రైతు భరోసా సర్వే నిర్వహిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులతో, రైతులతో మాట్లాడారు. సర్వేలో ఎలాంటి పొరపాట్లు దొరల కుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ రాజ గౌడ్, రవీందర్, సీనియర్ అసిస్టెంట్ వాణి, రైతులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి...

### - కుడుముల సత్యనారాయణ కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభంలో డీఎస్పీ శ్రీనివాసులు

### - హోరా హోరిగా సాగిన కబడ్డీ పోటీలు - క్రీడాకారులకు అన్నదానం ఏర్పాటు





ఎల్లారెడ్డి
జనవరి 16 ప్రజా కలం ప్రతినిధి :

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు అన్నారు. గురువారం ఎల్లారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పక్కన ఉన్న కే ఎస్ ఎన్ టౌన్షిప్ లో స్థానిక మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ సేవ భావం కలిగిన వ్యక్తి అని ఆయన కొనియాడారు. గ్రామీణ ప్రాంతమైన ఎల్లారెడ్డి పట్టణంలో తన సొంత ఖర్చులతో భారీ స్థాయిలో కబడ్డీ పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని ఆయన సూచించారు. అంతకుముందు స్థానిక ఆర్డిఓ మన్నె ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరం అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువకుల్లో గల క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతో ఉపయోగపడతాయి అన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ తన సొంత ఖర్చులతో కబడ్డీ పోటీలు నిర్వహిస్తుండడం శుభపరిణామం అన్నారు. ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొని నిర్వాహకులకు సహకరించాలని ఆయన సూచించారు. అలాగే స్థానిక ఏఎంసీ చైర్ పర్సన్ రజిత వెంకట్రాంరెడ్డి, నియోజకవర్గం లోని ఆయా మండలాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కుడుముల సత్యనారాయణ సేవా భావాన్ని కొనియాడారు. భారీ స్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహించడం ఎంతో ఖర్చుతో కూడుకున్నదని, అయినా ఖర్చును లెక్కచేయకుండా కుడుముల సత్యనారాయణ భారీ స్థాయిలో కబడ్డీ పోటీలను ఏర్పాటు చేయడవే కాకుండా కబడ్డీ పోటీలకు హాజరైన క్రీడాకారులకు, సిబ్బందికి ఉచిత భోజన సదుపాయం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. అనంతరం జరిగిన కబడ్డీ పోటీలు హోరా హోరిగా కొనసాగాయి. ఒక జట్టుకు మించి మరో జట్టు క్రీడనైపుణ్యంతో తలపడ్డాయి. మొత్తంగా 56 జట్లు కబడ్డీ పోటీలకు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం రోజు ఫైనల్ పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ తో పాటు ఏఎంసీ చైర్పర్సన్ రజిత వెంకట్రాంరెడ్డి, మాజీ జెడ్పిటిసి సామెల్, కామారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బట్టు విట్టల్ ముదిరాజ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు తూర్పు రాజులు, సి డి సి చైర్మన్ ఇర్షాద్, నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీధర్ గౌడ్, సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవరెడ్డి, సుఖేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆయా గ్రామాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ను కలిసిన గజ్వేల్ నియోజకవర్గ మండలాల అధ్యక్షులు

### స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### ఎంపీ రఘునందన్ రావు ..



గజ్వేల్: 16 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ నియోజకవర్గ పట్టణ, మండలాల బిజెపి నూతన అధ్యక్షులను ఇటీవలే రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నూతన అధ్యక్షులు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ను హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం ను అందజేశారు. అనంతరం నూతన అధ్యక్షులను మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు శాలువాతో సత్కరించారు.

ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ముందుకు సాగాలని నూతన అధ్యక్షులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, గజ్వేల్ మండల బిజెపి అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్, కూకునూర్ పల్లి మండల బిజెపి అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి, కోండపాక మండల బిజెపి అధ్యక్షులు నీల సత్యం ముదిరాజ్, తూప్రాన్ పట్టణ బిజెపి అధ్యక్షులు జానకిరామ్ గౌడ్, మనోహరాబాద్ మండల బిజెపి అధ్యక్షులు బక్క వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ కు ప్రారంభోత్సవం చేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

శంషాబాద్, జనవరి 16, (ప్రజా కలం)

శంషాబాద్ మున్సిపాలిటీ లోని రాళ్లగూడ, ఇంద్రరెడ్డి నగర్ కాలనీలో రూ.70 లక్షల టియూఎఫ్ఐడిసి నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ కు ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన శంషాబాద్ మున్సిపాలిటీ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు దాదాపు 200 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులను చేపట్టి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచడం జరిగిందని రానున్న రోజుల్లో కూడా పార్టీలకతీతంగా మున్సిపల్ అభివృద్ధికి అందరం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, సీనియర్ నాయకులు గణేష్ గుప్తా, దూడల వెంకటేష్ కౌన్సిలర్లు, కమిషనర్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## జైపాల్ రెడ్డి సేవలు రాష్ట్రానికి దేశానికి ఎంతగానో ఉపయోగపడ్డాయి: భూపతిరెడ్డి.

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా ఆ మహానేత చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. కేంద్ర మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కీర్తిశేషులు జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా వారు స్మారక కేంద్రం, స్మృతి స్థల్ వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు వేం.నరేందర్ రెడ్డి మరియు ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డితో కలిసి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి నివాళులర్పించారు. తెలంగాణ పల్లె నుంచి ఢిల్లీ దాకా సాగిన జైపాల్ రెడ్డి రాజకీయ ప్రస్థానంలో నైతిక విలువలకు కట్టుబడ్డారని గుర్తుచేశారు. జైపాల్ రెడ్డి సేవలు రాష్ట్రానికి దేశానికి ఎంతగానో ఉపయోగపడ్డాయని వివరించారు. నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# చేనేత కార్మికులకు పైచాన్ కార్డులు పంపిణీ

### పైచాన్ కార్డులను అందిస్తున్న టైఅండ్ డై అధ్యక్షుడు భారత లవ కుమార్, వీవర్ సర్వీస్ సెంటర్ అధికారులు

భూదాన్ పోచంపల్లి, జనవరి 16,(ప్రజా కలం ప్రతినిధి)

ప్రతి చేనేత కార్మికుడు వీవర్ సర్వీస్ సెంటర్ అందించే పైచాన్ కార్డుని పొంది ఉండాలని టై అండ్ డై అధ్యక్షుడు భారత లవ కుమార్ అన్నారు.పురపాలక కేంద్రంలోని టై అండ్ డై ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు వీవర్ సర్వీస్ సెంటర్ అందించే పైచాన్ కార్డుల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివర్ సర్వీస్ సెంటర్ అధికారుల తో కలిసి చేనేత కార్మికులకు కార్డులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీవర్ సర్వీస్ సెంటర్ కార్మికుల సౌలభ్యం కోసం ఏర్పాటుచేసిన ఈ కార్డుల ద్వారా కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలలో కార్మికుడు అర్హుడై ఉంటారని ఆయన అన్నారు.



ఈ కార్డులను భవనంలో రెండు రోజులపాటు అందిస్తున్నారని అవకాశాన్ని కార్మికుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీవర్ సర్వీస్ సెంటర్ ప్రతినిధులు పుల్లయ్య, బిశ్వంత్, టై అండ్ డై గౌరవ అధ్యక్షులు కర్నాటి బాలరాజు, చేనేత కార్మిక చీరల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు రాపూర్ శ్రీనివాస్, సిల్క్ విఆర్ఎల్ సంఘ అధ్యక్షులు సురపల్లి రవి, కార్మిక సంఘం ఉపాధ్యక్షులు భారత భూషణ్, టై అండ్ డై ఉపాధ్యక్షులు ఈపూరి ముత్యాలు, సహాయ కార్యదర్శి గంజి బాలరాజు, వనం దశరథ, సీత సుధాకర్, తదితరులు ఉన్నారు.

# సర్వేను పారదర్శకంగా చేపట్టాలి

### - వ్యవసాయ యోగ్యమైన భూమికే రైతు భరోసా
### - జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్.

వలిగొండ జనవరి 16 ప్రజా కలం: రైతు భరోసా సర్వేను పారదర్శకంగా చేపట్టాలని,వ్యవసాయ యోగ్యమైన రైతులకు పంట పెట్టుబడి సహాయం కింద రైతు భరోసాను ప్రభుత్వం



అందజేస్తుందని,జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు.గురువారం మండలంలోని కంచనపల్లి గ్రామ పరిధిలో వ్యవసాయ యోగ్యం కాని భూములను రెవిన్యూ అధికారులతో కలిసి పరిశీలించి ఆయన మాట్లాడుతూ వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికి రైతు భరోసా అందుతుందని, అందుకోసం వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి రెవిన్యూ అధికారులకు నివేదికను పంపించాలని,వెంచర్లకు, పరిశ్రమలకు,రోడ్ల నిర్మాణ భూములకు రైతు భరోసా వర్తించదని,ఇందిరమ్మ ఇండ్ల సర్వే రేషన్ కార్డుల ఎంపికను తప్పులు లేకుంగా పారదర్శకంగా నిర్వహించాలని,భూములు లేని రైతులకు ప్రభుత్వం 12 వేల ఆర్థిక సహాయం అందజేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జగన్నాథం,ఎంపీడీవో జితేందర్రెడ్డి,తహసీల్దార్ పి. శ్రీనివాస్ రెడ్డి,వ్యవసాయశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## న్యారి న్యాయ సమ్మేళం కిట్స్ అందజేత.

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ గాంధీభవన్లో తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు ఆధ్వర్యంలో గురువారం న్యారి న్యాయ సమ్మేళన్ కిట్స్ అందజేశారు. మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మైనర్ బలోపేతం కావడం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొనే విధంగా మీరందరూ వారికి సరైన సూచనలు సలహాలు ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి పాల్గొన్నారు. వారితో పాటు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నిర్మాల రెడ్డి, మేడ్చల్ మహిళా కాంగ్రెస్ కార్యదర్శి జాజాల రమ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ కోదండరాం కు జిల్లా సమస్యలపై వినతి పత్రం అంద చేసిన యాదాద్రి జిల్లా తెలంగాణ జన సమితి కార్యవర్గం

భూదాన్ పోచంపల్లి
జనవరి 16,( ప్రజా కలం ప్రతినిధి)

హైదరాబాద్ రాజధానికి దగ్గరగా ఉండి .అభివృద్ధికి నోచుకోలేని జిల్లాగా.ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని. ముఖ్యంగా చౌటుప్పల మండలం.కాలుష్యంతో కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడిందని .అదేవిధంగా రామన్నపేట మండలం అంబుజా ఫ్యాక్టరీతో .ప్రజలతో చెలగాడుతున్న ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని.ఫ్యాక్టరీని రద్దు చేయాలని. అదే విధంగా జిల్లాలో. చేనేత. రైతుల. కార్మిక. కర్షకుల.సమస్యలపై యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దేశపాక శ్రీనివాస్ నేతృత్వంలో జిల్లా




కమిటీ ప్రొఫెసర్ కోదండరామ్ కు అనేక విషయాలపై కులం కుశంగా చర్చించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని. పార్టీ ప్రజల కోసం ఎల్లవేళలా కృషి చేయాలని. దేశపాక శ్రీనివాస్ కు కోదండరాం సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ నకరకంటి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని శ్రీనివాస్ రెడ్డి ,సహాయ కార్యదర్శి మందాల బాలకృష్ణ రెడ్డి, భూదాన్ పోచంపల్లి మండల అధ్యక్షులు జమ్మి గిరిబాబు, చౌటుప్పల్ మండలం నాయకులు సంగిశెట్టి జనార్ధన్, రామన్నపేట మండలం అధ్యక్షుడు గడ్డం యాదగిరి ,తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ గృహకల్ప కాలనీలో రోడ్లు, చెత్త, దోమల, నివారణ త్రాగునీరు, సమస్యలను వెంటనే తీర్చాలి: రామచంద్రనాయక్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

రాజీవ గృహకల్ప కాలనీలో రోడ్లు, చెత్త, దోమల, నివారణ త్రాగునీరు, సమస్యలను వెంటనే తీర్చాలని కాంగ్రెస్ నాయకులు రామ్ చరణ్ నాయక్ అధికారులను డిమాండ్ చేశారు. అయా సమస్యలపై ఆయన బృందం మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ 31, 32లో గత మూడు, నాలుగు, సంవత్సరాలుగా డ్రైనేజీ పైపులు వేయడం కోసం రోడ్డు తవ్వి పైపులైన్లు పూడ్చి, సిసి రోడ్లు వేయడం మానేశారు. సిసి రోడ్ల కోసం కేటాయించిన ప్రజాధనం ఏమైనట్టు రోడ్డు ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. 32వ డివిజన్ డ్రైనేజీ కోసం 20 ఫీట్ల లోతు 40 ఫీట్ల వెడల్పు 50 ఫీట్ల పొడవు రోడ్డు తొవ్వి దాదాపు నాలుగు నెలలు అయిన ఇంతవరకు అటువైపు కాంట్రాక్టర్, అధికారులు గానీ ప్రజలను ఓటేసి గెలిపించిన పాలకులు కనీసం కన్నెత్తి చూడలే



దన్నారు.దాదాపు 12వేల మంది జనాభా నివాసం ఉంటున్న కాలనీలో ఉన్న రోడ్డు ప్రజానీకానికి రావడానికి కనీసం నడవడానికి దారి లేదు ఎమర్జెన్సీ అత్యవసర పరిస్థితుల్లో 108, ఫైర్ ఆక్సిడెంట్ అయితే అందరూ కాలి బూడిద అవ్వాల్సిందేనన్నారు.

అంబేద్కర్ స్టాచ్యూ నుండి తురకచెరువు 55 బ్లాక్ వరకు డ్రైనేజీ పైపులను కోసం తవ్వుతున్నారు. 55 బ్లాక్ నుండి సాయిబాబా గుడి ముందరి భాగంలో రోడ్డు 49 బ్లాక్ వరకు డ్రైనేజీ రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇంతవరకు సిసి రోడ్డు వేయకపోవడం వల్ల కనీసం నడవడానికి దారి లేకుండా ఉందని చెప్పారు. చెత్త నిండి దోమల్లో మందు కొట్టడానికి ఆస్కారం లేకుండా పోయింది, త్రాగునీరు అయితే చాలీచాలని త్రాగునీరు గత ఐదారు సంవత్స రాలుగా ఇదే కష్టాలు అనుభవిస్తున్నారు. ఒకసారి అధికారులు ప్రజల కోసం ఆలోచన చేయాలని కోరారు. ఇప్పటికైనా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ నీలగోపాల్ రెడ్డి, కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, 31వ డివిజన్ కార్పొరేటర్ అయితే ఎవరో ప్రజలకు తెలియదు అంటే ఒకసారి ఆలోచన చేయాలని సూచించారు. ఇరిగేషన్ అధికారులు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వీటిపైన వెంటనే చర్య తీసుకొని సద్దరు కాంట్రాక్టర్ను రద్దుచేసి ఇతర కాంట్రాక్టర్ ను పిలిపించి వెంటనే పనులు మొదలుపెట్టి పూర్తి చేయాలని కాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో కాలనీ ప్రజలు ఏకమై మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, ఛాంబర్ ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రాపాక రమేష్, మార్తమ్మ, వెంకటరమణ, అంకిరెడ్డి ఎల్లారెడ్డి, గణేష్, మధు, మల్లేష్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ కమిటీలు హిందూ ధర్మ పరిరక్షణకు, సమాజ సేవకు ఉపయోగపడాలి - బండి రమేష్

కూకట్ పల్లి, జనవరి 16, ప్రజా కలం ప్రతినిధి:

కూకట్ పల్లి లోని దేవాదయ ధర్మాదాయ శాఖ లోని ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి దేవస్థానం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆలయంలో గురువారం భక్తుల మధ్య అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కుకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్



బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై కమిటీ చైర్మన్ గొట్టిముక్కల నాగేశ్వర్ రావు ను కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆలయ కమిటీలు హిందూ ధర్మ పరిరక్షణకు, సమాజ సేవకు ఉపయోగపడాలని పేర్కొన్నారు. ఆలయ కమిటీల్లో, అభివృద్ధిలో ఎలాంటి రాజకీయాలకు తావు ఇవ్వవద్దని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ అభివృద్ధి కోసం రోజుకు 18 గంటలు పనిచేస్తున్నారన్నారు. విదేశీ పెట్టుబడుల కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, సత్యం శ్రీరంగం, పుష్పారెడ్డి, తూము వేణు, నాగిరెడ్డి, సాదు ప్రతాప్ రెడ్డి, సతీష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, నియోజకవర్గం మహిళా నాయకురాళ్లు, పాల్గొన్నారు.




## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ సీఐ లిక్కీ కృష్ణంరాజు

ఇబ్రహీంపట్నం,జనవరి 16, (ప్రజాకలం ):

యువత గంజాయి, డ్రగ్స్ తదితర చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ సీఐ లిక్కీ కృష్ణంరాజు సూచించారు. యాచారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో నిర్వహించిన క్రీడాపోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. క్రీడల్లో గెలుపొందిన విజేతలకు ఆయన బహుమతులను అందజేశారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ... యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తేజంరెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, గ్రామస్థులు, పోలిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే మానసిక ప్రశాంతత

### -క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి
### -గ్రామ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

ఇబ్రహీంపట్నం,జనవరి16(ప్రజాకలం )

ఉరుకులు, పరుగుల ప్రస్తుత సమాజంలో క్రీడలతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని సీనియర్ క్రీడాకారులు జెనిగే శ్రీశైలం,బండి సర్దార్ అన్నారు.యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి క్రికెట్ క్రీడోత్సవాలు గురువారం తో విజయవంతంగా ముగిశాయి. హోరాహోరీగా సాగిన టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ లో బెంగాల్ టైగర్స్ జట్టు , రైజింగ్ స్టార్స్ జట్లు పాల్గొనగా బెంగాల్ టైగర్స్ జట్టు రైజింగ్ స్టార్స్ జట్టుపై సునాసాయంగా విజయం సాధించింది. విజేతలకు నగదుతో పాటుగా ట్రోఫీ అందించారు. టోర్నమెంట్ ప్రథమ బహుమతి జెనిగే శ్రీశైలం రూ. 15 వేలు , ద్వితీయ బహుమతి గ్రామ పోలీస్ ఆర్గనైజర్ టీమ్ రూ. 10 వేలు , తృతీయ బహుమతి బండి సర్దార్ రూ. 5 వేలు అందించారు. తృతీయ బహుమతి ఛాంపియన్స్ జట్టుకు వరించింది. ఈ సందర్భంగా జెనిగే శ్రీశైలం, బండి సర్దార్ మాట్లాడుతూ నిత్య వివిధ పని ఒత్తిడికి గురవుతున్న తరుణంలో కొంత సమయం క్రీడల్లో



పాల్గొనడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని, ఆరోగ్యపరంగా ఎంతో దృఢంగా ఉంటామని అన్నారు. ఇలాంటి క్రీడా పోటీలలోనే ప్రతి ఒక్కరి ప్రతిభ కనబడుతుందని తెలిపారు. క్రీడలలో గెలుపోటములు సహజమని, ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో పోటీలలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జే.రమేష్ , కే. కృష్ణ , శ్రీనివాస్ , వెంకటేష్ , శ్రావణ్, మహేందర్ , జే. యాదగిరి గోరటి సత్యనారాయణ , నాగరాజు , గౌర శ్రీనివాస్ ,మొర్రి పాండు తదితరులు పాల్గొన్నారు...



## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల చేతుల మీదుగా బహుమతుల ప్రధానోత్సవం

ఇబ్రహీంపట్నం,జనవరి16(ప్రజా కలం ):

జాపాల గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కీర్తిశేషులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేతల సంజీవ స్మారక క్రికెట్ టోర్నమెంట్లో విజేత జట్టు చేగువేరా టీం కి ప్రథమ బహుమతిని నగదు, షీల్డ్ ను అందజేస్తున్న జాపాల గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సోప్పరి దశరథ ముదిరాజ్,

ప్రధాన కార్యదర్శి ఓరుగంటి మహేష్ గౌడ్.ఈ కార్యక్రమంలో జాపాల, అస్మత్పూర్, చాంద్ ఖాన్ గూడా క్రీడాకారులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల కొంగు బంగారం శ్రీశ్రీశ్రీ చిత్తారమ్మదేవి

-గ్రేటర్ హైద్రాబాద్ లోనే రెండో అతిపెద్ద జాతర
-తొమ్మిది రోజుల పాటు నిర్వహణ ఉంటుంది
-19 నుండి అమ్మవారి స్వర్ణోత్సవాలు(50 వ సంవత్సరం)





కుత్బుల్లాపూర్ జనవరి 16 (ప్రజాకలం ప్రతినిధి):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి గాజులరామారం చిత్తారమ్మదేవి భక్తులు కొలిచే కొంగు బంగారంగా వెలిగింది. భక్తులు కోరిన కోరికలు తీర్చే చల్లని తల్లీగా ప్రత్యేకంగా పూజలందుకుంటుంది. అమ్మ ఆశీస్సులుంటే అనుకున్న పనులు జరుగుతాయని ఇక్కడి ప్రజల గట్టి నమ్మకం. ప్రతి సంవత్సరం జనవరిలో అమ్మవారి జాతర జరగనుంది. ఇందు కోసం ఆలయ నిర్వహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

**యువజనులు చేయి.. చేయి కలిపి**

గతంలో ఈ ప్రాంతమంతా చెట్లు, పొదలు, రాళ్లతో కూడిన ఆకారంతో ఉండేది. అటవీ ప్రాంతం నుండి గ్రామస్తులు వచ్చి చదునుచేసి వనభోజనాలు చేసేవారు. గ్రామంలో యువకులు హనుమాన్ యువజన సంఘంగా ఏర్పాడి ఆలయ అభివృద్ధికి కృషి చేశారు. దాతలు తోచినంత విరాళాలతో చిత్తరమ్మ ఆలయ పున:నిర్మాణం చేపట్టి ఆలయాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి చేశారు. నాడు ఆవిర్భవించిన హనుమాన్ యువ సంఘమే నేటి వరకు ఆలయ కమిటీగా కొనసా గడం అభినందనీయం. కమిటీ చెర్మన్‌గా నాటి నుండి నేటి వరకు కూన అంతయ్యగౌడ్ ప్రధాన కార్యదర్శిగా రాచకొండ బాలరాజు, పి.శంకర్ రెడ్డి, కూన శ్రీనివాస్‌గౌడ్, డి. ఇంద్రసేనారెడ్డి, ఎ.ఇంద్రసేనగుప్తా, డి కృష్ణారెడ్డి, యం.పెంటారెడ్డి, జి.నర్సింహ్మా, ఆర్.నరసింహ, ఆర్. సత్తయ్యల సారథ్యంలో నేడు లక్షలాది భక్తులకు చిత్తారమ్మదేవి ఇలవే ల్పుగా అవతరించిందనడంలో అతిశయోక్తి లేదు.

**అమ్మవారి జాతరలు ప్రారంభం..**

నాటి యువజనులు గుడిని అభివృద్ధి పరచడంతో పాటు ప్రతి ఏటా ఉత్సవాలు చేయడం ప్రారంభమైంది. మొదట 1977 జనవరి మాసంలో చిన్నగుడిలో ఉత్సవాలు ప్రారంభించిన్నట్లు నిర్వహకులు తెలిపారు. అప్పటి నుండి కార్యరూపం దాల్చిన ఉత్సవాలు ప్రతి సంవత్సరం దినదినంగా అభివృద్ధి చెందుతూ వచ్చింది. ప్రారంభం దశలో ఒక రోజు పండగ చేసే వారు, పెరుగుతున్న భక్తులు, ప్రజాదరణతో ప్రస్తుతం తొమ్మిది రోజుల పాటు స్వర్ణోత్సవాల నిర్వహణ సాగుతుంది. జనవరి మూడో ఆదివారం అమ్మవారి జాతర చేయడం అనవాయితీగా వస్తుంది. గుడి స్థలాన్ని స్థానిక ఊరు పెద్ద దానం చేయడం విశేం.

**గ్రేటర్ హైద్రాబాద్ లోనే రెండో అతిపెద్ద జాతర**

జాతరకు హైద్రాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలే కాక తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి అశేశ భక్తజనం జాతరకు పోటెత్తుతారు. జాతర జరిగిన తొమ్మిది రోజుల్లో దాదాపు లక్షలకు పైగా భక్తులు రావడం జరుగుతుందని ఆలయ కమిటీ వారు తెలపారు. జాతరకు షాపూర్నగర్లోని గాజులరామారం చౌరస్తా నుండి గుడి వరకు రోడ్లు, కటౌట్లు, అందంగా తీర్చి దిద్దుతారు. సుమారు మూడు కిలో మీటర్లు మేరకు భక్తజనంతో రహదారి అంత పోటెత్తుతుంది. జీడిమెట్ల జగద్గిరిగుట్ట, దుండిగల్ పోలీసులు భద్రతా ఏర్పాట్లు, జి.హెచ్.ఎం.సి వారు పరిశుభ్రతగా, తాగునీరు, వసతి ఏర్పాటు, జిల్లా వైద్యాధికారులు వైద్యసేవలు, విద్యుత్తు ఇంజనీరింగ్ అధికారులు సేవలు అందిస్తారు.

**ప్రత్యేక కార్యక్రమాలు..**

జాతర రోజుకొక్క కార్యక్రమం ఆలయ కమిటీ అధ్యర్యంలో నిర్వహిస్తారు. జాతర మూడు రోజు నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుతాయి. ప్రధాన జాతరరోజు వడి బియ్యం. భోనాలు, ఫలహారం బండ్లు గాజులరామారం నుండి పెద్ద ఎత్తున రథం ఊరేగింపు జరుగుతుంది. అదే రోజు సాయంత్రం, సాస్కృతి కార్యక్రమాలు, బుర్రకథ, భాగవతం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. మరుసటి రోజు గావు, రంగం భవిష్య వాణి, అమ్మవారి చీరల వేలం పాట నిర్వహిస్తారు. చివరి రోజు భక్తులు ఇచ్చిన ఒడి బియ్యంతో అన్నదానం చేయడంతో జాతర ముగుస్తుంది.




# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పత్రికలది కీలక పాత్ర

- ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా "ప్రజాకలం" పత్రిక నిలవాలి
- ఎస్ఐ యుగేందర్ గౌడ్, తాహాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి



వలిగొండ జనవరి 16 ప్రజాకలం:
ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పత్రికలది కీలక పాత్ర అని స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్ అన్నారు,గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ప్రజాకలం తెలుగు దినపత్రిక 2025 క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. అలాగే ప్రభుత్వానికి,ప్రజలకు,మధ్య వారధిగా ప్రజాకలం దినపత్రిక నిలవాలని. మండల ప్రత్యేక అధికారి జగన్నాధ రావు,తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి లు అన్నారు. గురువారం ప్రజాకలం తెలుగు దినపత్రిక 2025 క్యాలెండర్ ను తహసిల్దార్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పత్రికలదే కీలక పాత్ర అని,ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ప్రజాకలం పత్రిక నిలవాలని,సామాజిక అంశాలు,ప్రభుత్వ దృష్టి వైపు తీసుకెళ్తుందని,సాంకేతికతను ఉపయోగించుకొని ఎప్పటికప్పుడు వార్తలు పాఠకులకు అందిస్తూన్నదని అన్నారు. విశ్లేషణమైన కథనాలు,మానవీయ కోణంలో రాసే వార్తలతో ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. ప్రజాకలం పత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో ప్రజాకలం రిపోర్టర్ కదిరేణి సురేష్, న్యూస్ ఇండియా రిపోర్టర్ వడ్డేమాన్ సురేష్,బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి,తదితరులు పాల్గొన్నారు..





# అల్వాల్ లో అడ్డు అదుపులేని షెడ్ల నిర్మాణం,సెల్లార్ల తవ్వకాలు



అల్వాల్ జనవరి17:ప్రజాకలం ప్రతినిధి
అల్వాల్ ఎలాంటి అనుమతులు లేకుండానే షెడ్ల నిర్మాణాలు, సెల్లార్లు తవ్వకం చేపడుతున్నారు. వీటపై ఉన్నతాధికారులు స్పందించి ఈ అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు. అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని ఓల్డ్ అల్వాల్ భవాని నగర్, ఇంటి నెంబర్ 1-5-560 పక్కనే ఉన్న ప్లాట్ లో చేపట్టిన నిర్మాణాలకు జిహెచ్ఎంసి అధికారులు నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా సెల్లార్ తవ్వకం చేపట్టారు. దీనిపై స్థానిక ప్రజలు అల్వాల్ జిహెచ్ఎంసి అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. అసలు అధికారులు ఉన్నారా...? లేరా? అని ప్రసానిస్తున్నారు. ఇలాంటి అక్రమ నిర్మాణాలు వారికి కనిపించడం లేదా? అదేవిధంగా ఐస్ ఫ్యాక్టరీ రోడ్ లో సర్వేనెంబర్ 171,శ్రీ సాయి సూర్య ఎంక్లేవ్, ఏకలవ్య నగర్,మచ్చ బొల్లారం బిర్లా శక్తి సిమెంట్ గోడౌన్ పక్కన ఎలాంటి అనుమతులు లేకుండా భారీ అక్రమ షెడ్ల నిర్మాణాలు చేపట్టారు. ఇటీవలనే జిహెచ్ఎంసి అధికారులు అక్రమంగా నిర్మించిన ఈ షెడ్లను కూల్చి వేశారు. మళ్ళీ తిరిగి అక్రమ షెడ్ నిర్మాణం చేపడుతున్నారు దీనిపై అధికారులు ఎందుకు స్పందించడం లేదో తెలియడం లేదు. మరో వైపు షెడ్ల నిర్మాణ దారులు మాకు ఎలాంటి అనుమతులు అక్కర్లేదు, మమ్మల్ని ఎవరూ ఆపేది అని ఎదురు దాడికి దిగారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు తెలియకుండానే జరుగుతున్నాయా అనేక అనుమానాలకు తావిస్తున్నవి, దీనిపై సంబంధిత అధికారులు స్పందించి,ఇక్కడ నిర్మాణదారుల పై ఎంక్వయిరీ చేసి చర్యలు తీసుకోవాలి,ఆల్వాల్ డివిజన్ లో ఇస్తానుసారంగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఇప్పటికే ఆరోపించారు. పేద మధ్యతరగతి ప్రజలు చిన్నపాటి నిర్మాణం చేసుకుంటే వారిపై ప్రతాపం చూపే అధికారులు,పెద్ద నిర్మాణ దారులు పైన కూడా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిచో స్థానిక ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు..



# దక్షిణ మధ్య రైల్వేలో ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎన్. రమేష్, ఐఆర్‌టిఎస్



హైదరాబాద్, జనవరి 16 (ప్రజాకలం ప్రతినిధి):
ట్రాక్ కిలోమీటర్లు, రైళ్ల కార్యకలాపాల నిర్వహణ మరియు ఆదాయా పరంగా భారతదేశంలోని అతిపెద్ద రైల్వే జోన్లలో ఒకటైన దక్షిణ మధ్య రైల్వేకు ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్(పి.సి.సి.ఎం)గా ఎన్. రమేష్ గారు సికింద్రాబాద్‌లోని రైలు నిలయంలో జనవరి 15, 2025న పదవి బాధ్యతలు స్వీకరించారు. వీరు ఇండియన్ రైల్వేస్ ట్రాఫిక్ సర్వీస్ 1992 బ్యాచ్‌కి చెందినవారు. వీరు బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ మరియు లా (బి.ఎస్సీ,బి.ఏ.,ఎల్.ఎల్.బి) లలో పట్టభద్రులు. ప్రస్తుత నియామకానికి ముందు వారు నైరుతి రైల్వేలో చీఫ్ క్లెయిమ్స్ ఆఫీసర్‌గా విధులను నిర్వర్తించారు. 30 సంవత్సరాల తన రైల్వే కెరీర్ లో, భారతీయ రైల్వేలలో బెంగళూరు డివిజన్‌లో సీనియర్ డివిజనల్ సేఫ్టీ ఆఫీసర్ మరియు సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్‌బీ న్యూఢిల్లీలోని గౌరవ రైల్వే మంత్రికి డైరెక్టర్/పబ్లిక్ గ్రీవెన్స్ & ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్/కో-ఆర్డినేషన్‌బీ నైరుతి రైల్వేలో చీఫ్ ట్రాన్స్‌పోర్టేషన్ మేనేజర్, చీఫ్ కమర్షియల్ మేనేజర్ మరియు చీఫ్ క్లెయిమ్స్ ఆఫీసర్ వంటి అనేక కీలక పదవులను నిర్వహించారు. ఆయన భారత ప్రభుత్వ జాయింట్ సెక్రటరీగా ఎంపానెల్ చేయబడ్డారు. 2014-2019 సంవత్సరంలో గౌరవ రైల్వే మంత్రి వద్ద ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్/సమన్వయ అధికారిగా పనిచేస్తున్నప్పుడు వ్యయ భాగస్వామ్య ప్రాతిపదికన రైల్వే ప్రాజెక్టులను చేపట్టడానికి భారత రైల్వేలతో ఒక ఏం.ఓ.యు (అవగాహన ఒప్పందం)పై సంతకం చేయడానికి ఆయన అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను సమన్వయం చేయడంలో కీలక పాత్ర పోషించారు.

# 6 నెలలు గడుస్తున్నా దక్కని న్యాయం..!

- ఐఎంఏ సమక్షంలో నిర్లక్ష్యం జరిగిందని ఒప్పుకున్న బంధన్ హాస్పటల్..!
- ఎక్స్పర్ట్ కమిటీ రిపోర్ట్ కోసం వేచి చూస్తున్న బాధితుడు కృష్ణ
- అధికారులు వేగంగా న్యాయం చేయకపోతే జర్నలిస్టులందరం ఏకమై న్యాయ పోరాటం చేపడతాం
- వరంగల్ జిల్లా టీఎస్ జేయూ

వరంగల్ జనవరి 16 (ప్రజాకలం ప్రతినిధి):
బంధన్ హాస్పిటల్ బాధితుడు జర్నలిస్టు కృష్ణకు జరిగిన అన్యాయంపై త్వరితగతిన విచారణ చేపట్టి న్యాయం చేయాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జేయూ) అఫిలియేటెడ్ టూ నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్- ఇండియా(ఎన్ యూజే-ఐ) నాయకులు అన్నారు. గురువారం రోటరీ క్లబ్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన సమావేశంలో టీఎస్ జేయూ యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఎలాంటి ఒత్తిడి లేకుండా పూర్తి స్థాయిలో జర్నలిస్టు కృష్ణకు జరిగిన అన్యాయంపై అధికారులు విచారణ చేపట్టి బాధితుడికి న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికే బాధితుడు హన్మకొండ డీఎంహెచ్ఓ, తెలంగాణ స్టేట్ ఐఎంఏ, వరంగల్ ఐఎంఏ, తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ లలో ఫిర్యాదు చేసిన విషయం అందరికి తెలిసిందే.

అయితే సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ వృత్తిలో ఉన్న బాధితుడు కృష్ణకే న్యాయం కోసం ఇన్ని నెలలుగా పోరాటం చేస్తుంటే స్పందించని అధికారు లు, ఇక సాధారణ ప్రజల పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందోనని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు న్యాయబద్ధంగా వేగవంతంగా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



టీఎస్ జేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్-ఇండియా(ఎన్ యూజే-ఐ) నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాం చందర్,టీఎస్ జేయూ వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కందికొండ మోహన్, అవునూరి కుమారస్వామితో పాటు యూనియన్ కార్యవర్గ సభ్యులు బత్తుల సత్యం, రావుల నరేష్, లింగబత్తిని కృష్ణ, కందికొండ గంగరాజు, నాగపూరి నాగరాజు, ఎడ్ల శ్రీనాథ్, శ్రీహరి, అడుప అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు

## హెల్ మెంట్ ల పంపిణి చేసిన ట్రాఫిక్ పోలీసులు..

కంటోన్మెంట్ జనవరి 16 ప్రజా కలం ప్రతినిధి
కంటోన్మెంట్ నియోజకవర్గంలో ట్రాఫిక్ పోలీసులు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాల్సిన అవసరం




ఉందని ట్రాఫిక్ ఏసిపి శంకర్ రాజు స్పష్టం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని పలుకుడల వద్ద హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించే వాహనాలు నడుపుతున్న చోధకులకు గులాబీ పువ్వులు శుభాకాంక్షలు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తలకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్టు ధరించాలని, డ్రైవింగ్ చేసే సమయంలో సెల్ ఫోన్ వినియోగం చేయరాదని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడంతో ప్రమాదాలు కొని తెచ్చుకున్న వారవుతారని వివరించారు. ట్రాఫిక్ నిబంధనల మేరకు రోడ్డుపై ఏర్పాటు చేసిన సిగ్నల్స్ పాటించి ముందుకు సాగితే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలువురికి హెల్మెట్లను పంపిణీ చేశారు.

# ఔట్సోర్సింగ్ ఉద్యోగిని కుటుంబానికి ఆర్థిక సాయం చేసినమల్కాజిగిరి పోలీసులు

మల్కాజిగిరి,జనవరి16,(ప్రజా కలం ప్రతినిధి)
మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని గతవారం ఆంజనేయులు అనే వ్యక్తి తను నడుపుతున్నటువంటి పానీపూరి బండి ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగలడం వల్ల మరణించారు. ఆంజనేయులు భార్య యాదమ్మ మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ లో ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తుంది. కుటుంబానికి అండగా మల్కాజిగిరి పోలీసులు ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తదితరులు గురువారం 1 లక్ష 6వేల రూపాయ అందజేశారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com